RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




హైదరాబాద్ 08 ఏప్రిల్ 2026 బుధవారం పేజీలు:12 వెల రూ.2.00 సంపుటి:21 సంచిక:260

## మీ డాష్ కామెంట్‌కు నేను రాష్ కామెంట్ చేయబోను: పినరయి విజయన్ కు రేవంత్ రెడ్డి కౌంటర్



తెలంగాణ, కేరళ రాష్ట్రాల మధ్య అభివృద్ధిపై మొదలైన మాటల యుద్ధం మరింత ముదిరింది. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ చేసిన వ్యాఖ్యలకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఘాటైన పదజాలంతో, స్పష్టమైన గణాంకాలతో బదులిస్తూ ఒక బహిరంగ లేఖ రాశారు. తాను గౌరవప్రదంగా విమర్శలు చేసినప్పటికీ, విజయన్ మాత్రం అమర్యాదకరమైన భాషను ఉపయోగించారని రేవంత్ ఆక్షేపించారు. "మీ డాష్ కామెంట్‌కు నేను రాష్ కామెంట్ చేయబోను" అంటూ చురక అంటించిన ఆయన, మీరు మా రాష్ట్రానికి వచ్చినప్పుడు అతిథికి ఇవ్వాల్సిన పూర్తి గౌరవం ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు, ఇదే నా చివరి స్పందన అంటూ రేవంత్ రెడ్డి తన లేఖను ఎక్స్ లో పంచుకున్నారు.

పాత లెక్కలు కాదు... కొత్తవి చూడండి

తెలంగాణ ప్రస్తుత పనితీరుపై తీర్పు ఇవ్వడానికి పినరయి విజయన్ 2023-24 నాటి నీతి ఆయోగ్ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సూచీని ఉటంకించడంపై రేవంత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ సూచీ పదేళ్ల బీఆర్ఎస్-బీజేపీ పాలన చివరి రోజులను ప్రతిబింబిస్తుందని, 28 నెలల క్రితం 2023 డిసెంబరులో ఆ పాలన ముగిసిందని గుర్తుచేశారు. తమ ప్రభుత్వ పనితీరును కొత్త గణాంకాలతో అంచనా వేయాలని ఆయన సవాలు విసిరారు.

"2024-25 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ జీఎస్‌డీపీ రూ. 16.12 లక్షల కోట్లకు చేరింది. జాతీయ సగటు 9.9 శాతం ఉండగా, తెలంగాణ వృద్ధి రేటు 10.1 శాతంగా నమోదైంది. ఆర్బీఐ స్టాటిస్టిక్స్ 2024-25 నివేదిక ప్రకారం, రాష్ట్ర తలసరి ఆదాయం రూ. 3.87 లక్షలకు పెరిగింది. ఈ విషయంలో కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, చివరకు కేరళను కూడా అధిగమించి దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది" అని రేవంత్ రెడ్డి తన లేఖలో స్పష్టంగా వివరించారు.

కేరళ సాధించిన విజయాలు కొన్ని దశాబ్దాల కృషి ఫలితమని అంగీకరిస్తూనే, ప్రత్యేకంగా విజయన్ హయాంలో ఏం జరిగిందో అక్కడి ప్రజలకు వివరించాలని హితవు పలికారు.

పేదరిక నిర్మూలన, అవినీతిపై సూటి ప్రశ్నలు

2025 చివరి నాటికి కేరళ తీవ్ర పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించిన తొలి రాష్ట్రంగా అవతరిస్తుందని విజయన్ చేసిన ప్రకటనను రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. "ఇప్పుడు ఏప్రిల్ 2026 నడుస్తోంది. ఇంకా 64,006 కుటుంబాలకు మైక్రో-ప్లాన్‌లు అందుతున్నాయని మీరే లేఖలో చెబుతున్నారు. మరి తీవ్ర పేదరికం నిజంగా నిర్మూలించబడిందా? నవంబర్ 1, 2025 నాటి మీ ప్రకటనను ఏదైనా స్వతంత్ర సంస్థ ధృవీకరించిందా?" అని నిలదీశారు.

నీతి ఆయోగ్ అవినీతి ర్యాంకింగ్స్‌ను తాను గౌరవిస్తానని, కానీ కేరళ నిజంగానే అవినీతి రహిత రాష్ట్రమైతే ముఖ్యమంత్రి కార్యాలయంతో సంబంధాలున్నాయని ఆరోపణలు ఎదుర్కొంటున్న గోల్డ్ స్మగ్లింగ్ కేసు ఎందుకు పరిష్కారం కాలేదని ప్రశ్నించారు. అలాగే, శబరిమల అయ్యప్ప ఆలయం నుంచి మాయమైనట్లు ఆరోపణలున్న 4.5కిలోలబంగారం లెక్క తేలలేదని గుర్తుచేశారు.


మాది 'తెలంగాణ రైజింగ్' విజన్

తమ ప్రభుత్వ దార్శనికతను వివరిస్తూ.. 'తెలంగాణ రైజింగ్' తమ లక్ష్యమని రేవంత్ పేర్కొన్నారు. దశాబ్దంలో రాష్ట్రాన్ని ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే ధ్యేయమన్నారు. హైదరాబాద్ సమీపంలో 'ఫ్యూచర్ సిటీ', జహీరాబాద్‌లో 'నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్' ఈ లక్ష్య సాధనకు మూలస్తంభాలుగా నిలుస్తాయని తెలిపారు. కేరళలో రాబోయే కొత్త ప్రభుత్వం 'నవ కేరళం' విజన్‌ను అమలు చేస్తుందని తాను విశ్వసిస్తున్నానని, త్వరలోనే అక్కడి ప్రజలు సరైన నిర్ణయం తీసుకుంటారంటూ విజయన్‌కు చురకలు అంటించారు.

## అభిమానులు ఓటర్లు కాలేరా ?

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల సమరంలో నామినేషన్ల ఘట్టం ముగుస్తోంది. అందరి కళ్లు వెతుకుతున్న ఒకే ఒక్క పేరు విజయ్. భారీ అంచనాలతో, లక్షలాది మంది అభిమానుల కోలాహలంతో తమిళగ వెట్రి కళగం పార్టీని స్థాపించిన విజయ్, ఇప్పుడు ఎన్నికల క్షేత్రంలో ఎక్కడున్నారు.. ఆయన మునుపటి ఊపు ఏమైంది అన్న ప్రశ్నలు తమిళ మీడియాలో మిన్నంటుతున్నాయి. కుల అంచనాల ప్రకారం, విజయ్ పార్టీ ప్రస్తుతానికి ఒక బలమైన థర్డ్ ఫోర్స్ గా ఎదిగే సూచనలు కనిపించడం లేదు. అధికారం కోసం పోటీ పడుతున్న ద్రావిడ దిగ్గజాలు డీఎంకే, ఏడీఎంకే కూటముల మధ్య విజయ్ ఓట్లను చీల్చగలరా? అన్నది ఇప్పుడు పెద్ద సందేహంగా మారింది. తాజా సర్వేలు విజయ్ పార్టీ పది లోపు అసెంబ్లీ స్థానాలకే పరిమితమయ్యే అవకాశం ఉందని తేల్చి చెబుతున్నాయి.

## బీజేపీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మార్పు మొదలవుతుంది: అమిత్ షా




పశ్చిమ బెంగాల్‌లో ఒక్కసారి బీజేపీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మార్పు మొదలవుతుందని కేంద్రమంత్రి అమిత్ షా అన్నారు. అసోంలోని బరాక్ లోయలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ, పశ్చిమ బెంగాల్‌లో అభివృద్ధి జరగాలన్నా, అక్రమ చొరబాటుదారులను తరిమికొట్టాలన్నా అది బీజేపీకే సాధ్యమని అన్నారు. అసోంలోని బరాక్ ప్రాంతంలో బెంగాలీలు ఎక్కువగా ఉంటారు. దీనితో ఆయన ఇక్కడ చొరబాటుల అంశాన్ని ప్రస్తావించారు.

పౌరసత్వ చట్టసవరణ ప్రకారం గూఢచర్యం చేసే వ్యక్తులకు దేశంలో స్థానం లేదని అన్నారు. కానీ ఈ చట్టాన్ని కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెడ్ కార్పెట్ వేసి మరీ అక్రమ చొరబాటుదారులకు ప్రవేశం కల్పిస్తోందని విమర్శించారు. అక్రమ చొరబాటుదారులకు ఆశ్రయమిచ్చేందుకు భారత్ ఏమీ ధర్మసత్రం కాదని వ్యాఖ్యానించారు. బెంగాల్‌లో బీజేపీకి అధికారం ఇస్తే మార్పు చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు.

బెంగాల్‌లో ఇప్పటికే తిష్టవేసిన చొరబాటుదారులను వారి దేశానికి తరిమికొడతామని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులకు అసలు ప్రజల కష్టాలు తెలుసుకోవాలనే ఉద్దేశం ఉండదని విమర్శించారు. రాహుల్ గాంధీ నిరసనకారులను కూడా ప్రశంసిస్తారని ఎద్దేవా చేశారు. అస్సామీ, బెంగాలీలను సంప్రదాయ భాషలుగా ప్రకటించేందుకు మోదీ ఆలోచన చేస్తున్నారని తెలిపారు.


## పరిగి భూ సేకరణం... నేతల అరెస్ట్ లు..

హైదరాబాద్, ఏప్రిల్ 7 పరిగి భూసేకరణ బాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ నేతల అరెస్టులు, గృహనిర్బంధాలపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలను ఆయన 'పిరికిపంద చర్యలు'గా అభివర్ణించారు. పరిగి నియోజకవర్గంలో తమ భూములను కాపాడుకోవడానికి పోరాడుతున్న రైతులకు మద్దతు తెలపడం నేరమా? అని కేటీఆర్ ప్రశ్నించారు. మాజీ మంత్రులు హరీశ్ రావు, సబితా ఇంద్రా రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మహేశ్ రెడ్డి, నరేందర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ వంటి నేతలను అక్రమంగా నిర్బంధించడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆయన అన్నారు.రైతుల ఆవేదనను వినాల్సింది పోయి, వారికి మద్దతుగా వస్తున్న విపక్ష నేతలపై ఆంక్షలు విధించడం ద్వారా ప్రభుత్వం తన బలహీనతను బయటపెట్టుకుంటోందని కేటీఆర్ విమర్శించారు. "అరెస్టులు, జైళ్లు, అక్రమ కేసులు బీఆర్ఎస్ నాయకులకు కొత్తేమీ కాదు. తెలంగాణ ఉద్యమ కాలం నుండి ఇలాంటి ఎన్నో ఆంక్షలను ఎదుర్కొన్నాం. ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలబడతాం" అని స్పష్టం చేశారు.పరిగిలో ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో రైతుల అనుమతి లేకుండా సాగిస్తున్న బలవంతపు భూసేకరణను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. రైతుల ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ ఎంతటి పోరాటానికైనా సిద్ధమని, బాధితులకు అండగా ఉంటామని చెప్పారు. అక్రమంగా నిర్బంధించిన నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

హరీశ్ రావు అరెస్ట్...

వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం ప్రభుత్వం చేపట్టిన భూసేకరణను మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్రంగా వ్యతిరేకించారు. బాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న ఆయనను పోలీసులు గృహనిర్బంధం చేయడంతో రాజకీయ వాతావరణం వేడెక్కింది. తనను హౌస్ అరెస్ట్ చేయడంపై హరీశ్ మండిపడ్డారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదల భూములపై దండయాత్ర చేస్తోందని హరీశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వికారాబాద్, భువనగిరి వంటి ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చెందిన అసైన్డ్ భూములను ఇండస్ట్రియల్ పార్కుల పేరుతో లాక్కునేందుకు ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇస్తోందని ఆయన విమర్శించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఎస్సీ, ఎస్టీ భూములకు పట్టా భూములతో సమానంగా పరిహారం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్, ఇప్పుడు కోటి రూపాయల విలువైన భూమిని రూ. 10-20 లక్షలకే గుంజుకుంటోందని ధ్వజమెత్తారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మహిళలను అరెస్ట్ చేయడం, టెంట్లను పీకేయడం 'ప్రజాపాలన' అనిపించుకోదని, ఇది పేదల పొట్ట కొట్టే 'భక్షక పాలన' అని దుయ్యబట్టారు. ఇండస్ట్రియల్ పార్క్ కోసం భూసేకరణ నోటిఫికేషన్ను ఉపసంహరించుకుని, 22ఎ నిషేధిత జాబితాను రివ్యూ చేసే వరకు రైతుల తరఫున బీఆర్ఎస్ పోరాటం ఆపదని స్పష్టం చేశారు. వికారాబాద్ జిల్లాకు సీఎం, స్పీకర్ ప్రాతినిధ్యం వహిస్తున్నా, అది జిల్లాకు శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు తనను అడ్డుకోలేరని, బాధితులను పరామర్శించేందుకు కచ్చితంగా పరిగి వెళ్లి తీరుతానని హరీశ్ రావు హెచ్చరించారు.

## కోల్‌కతాను లక్ష్యంగా చేసుకుంటే పాకిస్థాన్ ఎన్ని ముక్కలవుతుందో దేవుడికే తెలియాలి: రాజ్‌నాథ్ సింగ్



కోల్‌కతాను, పశ్చిమ బెంగాల్‌ను లక్ష్యంగా చేసుకుంటే పాకిస్థాన్ ఎన్ని ముక్కలవుతుందో ఆ దేవుడికే తెలియాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో పొరుగు దేశాలు భారత్‌పై దుస్సాహసానికి పాల్పడవద్దని కొన్ని రోజుల క్రితం ఆయన హెచ్చరించారు. దీనితో భారత్ ఏమైనా దాడులకు పాల్పడితే కోల్‌కతాను లక్ష్యంగా చేసుకుంటామని పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ హెచ్చరించారు.

ఆయన వ్యాఖ్యలపై రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఈ మేరకు ఆయన బెంగాల్‌లో ఒక మీడియా ఛానల్‌తో మాట్లాడుతూ, పాకిస్థాన్ రక్షణ మంత్రి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయకుండా ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. 55 ఏళ్ల క్రితం ఏం జరిగిందో ఆ దేశం గుర్తుంచుకోవాలని హితవు పలికారు. 1971లో జరిగిన యుద్ధంలో పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్ విడిపోయిన విషయం గుర్తుంచుకోవాలని అన్నారు. నాడు బంగ్లాదేశ్‌కు భారత సైన్యం అండగా నిలిచిందని గుర్తు చేశారు. ఆ సమయంలో పాకిస్థాన్ ఎన్నో పర్యావసనాలు ఎదుర్కొందని అన్నారు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు పెంచే ప్రకటనలు చేయడం సరికాదని అన్నారు. బెంగాల్ లేదా కోల్‌కతాపై కన్నేస్తే పాకిస్థాన్ ఇంకెన్ని ముక్కలవుతుందోనని హెచ్చరించారు.

## నిమ్స్ లో లైనాక్ సేవలు ప్రారంభం



హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో మంగళవారం నాడు ఆరోగ్య శాఖా మంత్రి దామోదర రాజనర్సింహ లైనాక్ సేవలను ప్రారంభించారు.

మంత్రి మాట్లాడుతూ నిమ్స్ అత్యాధునిక లైనాక్ సేవలను ఈరోజు ప్రారంభించుకున్నాం, దీంతో క్యాన్సర్ రోగులకు ఖచ్చితమైన రేడియేషన్ చికిత్స అందుబాటులోకి వచ్చింది. ఈ సేవల ప్రారంభంతో తెలంగాణలో క్యాన్సర్ చికిత్స మరింత బలోపేతం అవుతోంది. ఈ ఆధునిక సాంకేతికతతో ట్యూమర్పై మాత్రమే ప్రభావం చూపించి, ఆరోగ్య కణజాలాన్ని కాపాడే చికిత్స అందించగలుగుతున్నామని అన్నారు.

ట్రూ బీమ్ సిస్టమ్తో తక్కువ సమయంలోనే మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం కల్పించాం. క్యాన్సర్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఆధునిక వైద్య సదుపాయాలను మరింత విస్తరిస్తున్నాం. రాష్ట్రంలో ప్రతి సంవత్సరం 55 వేల నుంచి 60 వేల కొత్త క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయి, ఇది ఆందోళన కలిగించే విషయం. కాన్సర్ను ప్రారంభ దశలో గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని ప్రజల్లో అవగాహన పెంచుతున్నామని అన్నారు.

గ్రామీణ ప్రాంతాలకు కూడా క్యాన్సర్ చికిత్స అందుబాటులోకి తీసుకువచ్చే దిశగా చర్యలు చేపట్టాం. అన్ని జిల్లా కేంద్రాల్లో డే కేర్ క్యాన్సర్ కేంద్రాలను ఏర్పాటు చేసి సేవలను విస్తరిస్తున్నాం. ములుగు, ఆదిలాబాద్ వంటి మారుమూల ప్రాంతాల్లో కూడా కీమోథెరపీ సేవలు అందుబాటులోకి తీసుకువచ్చాం. 46 లక్షల స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం ద్వారా ముందస్తు వ్యాధి నిర్ధారణకు ప్రాధాన్యత ఇస్తున్నాం. ఈరోజు నుంచి నిమ్స్లో మహిళల కేన్సర్ స్క్రీనింగ్ క్యాంపును ప్రారంభించుకున్నాం. మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని హెచ్పివి టీకా కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నాం. 14 నుంచి 15 ఏళ్ల బాలికలకు ఉచితంగా ఊఖఎ టీకా అందిస్తూ గర్భాశయ క్యాన్సర్ నివారణకు కృషి చేస్తున్నాం. ఈరోజు కేన్సర్ను నోటిఫైబుల్ వ్యాధిగా ప్రకటిస్తున్నాం. తద్వారా ప్రతి కేన్సర్ కేసును నమోదు చేసే విధానం తీసుకువస్తున్నాం. క్యాన్సర్ రిజిస్ట్రీ ద్వారా ఖచ్చితమైన డేటాతో మెరుగైన ప్రణాళికలు రూపొందించగలుగుతాం. పేదలకు కూడా అధునాతన చికిత్స అందించే లక్ష్యంతో ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేస్తున్నాం. పాలియేటివ్ కేర్ సేవలను అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులోకి తీసుకువచ్చాం. క్యాన్సర్పై పోరాటం కేవలం ప్రభుత్వ బాధ్యత కాదు, ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని అన్నారు.

## అమరావతికి రాజముద్ర

అమరావతికి రాజముద్ర పడింది. పార్లమెంట్ ఉభయసభలు ఆమోదించాయి. అలాగే రాష్ట్రపతి కూడా సంతకం చేశారు. వెంటనే గెజిట్ విడుదల అయింది. అంటే ఇక సీఆర్డీఏ ప్రాంతాన్ని అమరావతి రాజధానిగా గుర్తిస్తారు. ఈ పరిణామం వెనుక ఉన్న అసలు మాస్టర్ ప్లాన్ లోతైన ఆర్థిక , చట్టపరమైన వ్యూహాలు ఉన్నాయి.అమరావతికి పార్లమెంట్ ఆమోదం లభించడం వెనుక ప్రధాన కారణం కేంద్ర సాయం , నిధుల విడుదల. విభజన చట్టం ప్రకారం రాజధాని నిర్మాణానికి కేంద్రం సహాయం చేయాలి. అయితే, గతంలో అమరావతిని కేవలం రాష్ట్ర ప్రభుత్వం నోటిఫై చేసింది కానీ, కేంద్ర గెజిట్లో అది పూర్తిస్థాయిలో లేదు. ఇప్పుడు పార్లమెంట్ ద్వారా ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) చట్టం, 2026 అమలులోకి రావడంతో, అమరావతికి కేంద్ర గ్రాంట్లు నేరుగా పొందే హక్కు లభించింది. వరల్డ్ బ్యాంక్, ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంక్ ( వంటి సంస్థల నుండి వస్తున్న సుమారు రూ.26,000 కోట్లని ధులకు ఈ గెజిట్ నోటిఫికేషన్ ఒక బలమైన గ్యారెంటీగా పనిచేస్తుంది.చట్టబద్ధత రావడం వల్ల ప్రైవేట్ ఇన్వెస్టర్లలో ఉన్న సందిగ్ధత పూర్తిగా తొలగిపోయింది. 2019-2024 మధ్య జరిగిన పరిణామాల వల్ల అమరావతి బ్రాండ్ దెబ్బతిన్నది. కానీ ఇప్పుడు పార్లమెంట్ ఆమోదంతో, అక్కడ పెట్టిన ప్రతి పైసాకు చట్టపరమైన రక్షణ లభించింది. ఇప్పటికే సుమారు రూ. 56,000 కోట్ల విలువైన పనులు వేగంగా జరుగుతున్నాయి. సింగపూర్ సంస్థలతో కుదుర్చుకున్న పాత ఒప్పందాలు మళ్లీ పట్టాలెక్కే అవకాశం ఉంది.

ప్రజాబలం

08 ఏప్రిల్ 2026 బుధవారం

# పేరు వస్తే కేజ్రీవాల్ చూడలేరా

ఆమ్ ఆద్మీ పార్టీ లో ఎంతో కాలంగా కీలక వ్యూహకర్తగా, అరవింద్ కేజ్రీవాల్‌కు అత్యంత సన్నిహితుడిగా ఉన్న రాజ్యసభ ఎంపీ రాఘవ్ చద్దా వ్యవహారం ఇప్పుడు జాతీయ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. పార్టీ నాయకత్వానికి, చద్దాకు మధ్య గత కొన్నాళ్లుగా ముదురుతున్న విభేదాలు ఇప్పుడు బహిర్గతమయ్యాయి. ఆయనను రాజ్యసభలో పార్టీ ఉపనేత పదవి నుంచి తొలగించడమే కాకుండా, సభలో ఆయనకు మాట్లాడే అవకాశం ఇవ్వవద్దని పార్టీ ఏకంగా రాజ్యసభ సెక్రటేరియట్‌కు లేఖ రాయడం సంచలనం రేపుతోంది. ఇది ఆయనను ఉద్దేశపూర్వకంగానే పార్టీ దూరం పెడుతోందన్న వాదనలకు బలం చేకూరుస్తోంది.ఇలా ఆయనను పదవి నుంచి దింపేయడానికి, పార్టీ తరపున మాట్లాడకుండా చేయడానికి ఆయన ఆప్ గురించి వ్యతిరేకంగా మాట్లాడలేదు. బీజేపీని పొగడలేదు. చాలా సామాన్యుల అంశాలపై మాట్లాడారు. వాటికి మంచి రియాక్షన్ వచ్చింది. ఆయనకు కేజ్రీవాల్ కన్నా ఎక్కువ పేరు వస్తుందని అనుకున్నారేమో కానీ.. దూరం పెట్టేశారు. రాఘవ్ చద్దా కేవలం సాఫ్ట్ పీఆర్ కే పరిమితం అవుతున్నారని, ప్రధాని మోదీకి వ్యతిరేకంగా మాట్లాడటం లేదని ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్ర ఆరోపణలు చేస్తోంది. ముఖ్యంగా పంజాబ్‌కు సంబంధించిన కీలక సమస్యలను ఆయన సభలో ప్రస్తావించడం లేదని సీఎం భగవంత్ మాన్ వంటి నేతలు విమర్శించారు. దీనిపై చద్దా స్పందిస్తూ.. తాను సభకు వెళ్లేది గందరగోళం సృష్టించడానికి కాదని, ప్రజా సమస్యలపై ప్రభావవంతంగా మాట్లాడటానికని గట్టిగా బదులిచ్చారు.. ముఖ్యంగా వివిధ కంపెనీలు నెల రీఛార్జి పేరుతో 28రోజుల కాలపరిమితి నే నెలగా పేర్కొన్నారని రాజ్యసభలో ఎండగట్టారు.వందల కోట్ల రూపాయల రీచార్జ్ కుంభకోణం బయట పెట్టడమే కాక,చట్టసభల ప్రజాప్రతినిధులు నెలకుకేవలం300 రూపాయల రీచార్జ్ నెలకు అపరిమిత వాడకంకుసరిపోతుండగావాళ్ళకు పది వేల రూపాయలు ఫోన్ చార్జీల క్రింద చెల్లించడం ఎందుకు?ఇది ప్రజల సొమ్ము దుర్వినియోగం కాదా? అని ప్రశ్నించారు.ఇట్లాంటి సంచలనాత్మక విషయాలను ఆయన రాజ్యసభలో ప్రస్తావించడం ద్వారా దేశంలోని యువతలో విపరీతమైన క్రేజ్ వచ్చింది.మధ్యతరగతివర్గంతమకు ఓప్రాతినిధ్యం లభించింది అనిసంబరపడ్డారు.దీనితో చిర్రెత్తు కొచ్చిన కేజ్రీవాల్ ఆయన్ను రాజ్యసభ ఉపనాయకుడుగా తొలగించడంతో పాటు,ఆయనకు ప్రాదాన్యత ఇవ్వొద్దు అని రాయడం రాజ్యసభ చరిత్రలోనే సంచలనం కలిగించింది.రేపు ఆయనను పార్టీ నుండి గెంటి వేయడం కూడా జరుగవచ్చును?ఏదిఎలా ఉన్నా మరోసారి అరవింద్ కేజ్రీవాల్ తన లోపలి మనిషి ని బయట పెట్టుకొని, ప్రశ్నించే స్వభావాన్ని చంపి వేశాడని దేశ యువత భావిస్తుంది.ఇలా ప్రశ్నించే స్వభావాలు గొంతు నులపడం ఒక్క రాఘవచెద్దాతో మొదలు కాలేదు.డిల్లీ ఎన్నికల ముందు మరో రాజ్యసభ సభ్యురాలు స్వాతి మలైవాల్ ని పార్టీ నుండి సాగనంపారు.అంతకుముందు ఆమ్ఆద్మీ పార్టీ పెట్టిన తొలినాళ్ళలో యోగేంద్ర యాదవ్,కిరణ్ బేడీ లాంటి ప్రశ్నించే మేదావులను పొమ్మనకుండానే పొగ పెట్టారు. ప్రత్యర్థులపై ప్రశ్నలు వర్షం కురిపించే కేజ్రీవాల్ విచిత్రంగా తమపార్టీ నేతలు ప్రశ్నలు,ఎదుగుదలను సహించలేక పోవడం అనేది ఆయనకు ఆకస్మికంగా వచ్చిన మార్పు కాదు.ఆయనలో దీర్ఘకాలికంగా ఉన్న జబ్బునే? అవినీతి వ్యతిరేక ఉద్యమం ద్వారా వచ్చిన క్రేజ్ ను వాడుకొని అధికారం లోకి వచ్చిన కేజ్రీవాల్ ఆమ్ఆద్మీపార్టీ ని ఓప్రజాస్వామ్య పార్టీగా మలచడం లో విఫలం అయ్యాడు. ఆమ్ఆద్మీపార్టీ కి ఒక రాజకీయ విధానంకానీ , నిర్మాణం కానీ లేదు.వ్యక్తిపూజను అధికారిక ఎజెండాగా చేసిన పార్టీలలో జాబితాలో ఆమ్ఆద్మీపార్టీ ఏనాడో చేరిపోయింది.అంతేకాదు ఆపార్టీకి ఏకైక ఏజెండా కేజ్రీవాల్ తప్ప ఒక నిర్దిష్ట రాజకీయ విధానం కానీ, సిద్దాంతం కానీ లేదు,కనీస ప్రజాస్వామ్య నిర్మాణం గానీ లేదు.ఆమ్ఆద్మీపార్టీలో సంస్థాగత సమావేశాలు, ఎన్నికలకు ఆవగింజంత చోటు గానీ,కార్యకర్తలు అభిప్రాయాలను గౌరవించడంఅనే అనవాయితీ లేదు. ఒక ఆర్థిక, రాజకీయ ఎజెండా స్పష్టత కూడా ఇంతవరకు లేదు.జాతీయ పార్టీగా గుర్తింపు పొందిన తర్వాత కూడా ఆమ్ఆద్మీపార్టీ విధానాల్లో మార్పులేదు. ఆప్ జెండా విషయంలో అదే గందరగోళం నెలకొంది. మొదట తెల్లజెండా, తర్వాతపసుపు పచ్చజెండా, తర్వాత పచ్చజెండా క్రింద బులుగు రంగు.ఇక రాజకీయ పరమైన విధానాల్లో కూడా అంతే.ఒకవైపు భగత్ సింగ్, అంబేద్కర్ బొమ్మలు కుడి,ఎడమలో పెట్టు కుంటారు.మరోవైపు వంద రూపాయల నోటు మీద సరస్వతి, లక్ష్మీదేవి, వినాయకుడు బొమ్మలు ముద్రించాలని బిజెపిని డిమాండ్ చేస్తాడు.ప్రాంతీయ పార్టీలకు మద్దతు కూడగట్టి ప్రధాని కావాలనే ఆలోచనతోనే చంద్రబాబు నాయుడు, కేసీఆర్,శివసేన, మమతా బెనర్జీ, తదితరులతో జట్టు కట్టే ప్రయత్నం చేశారు. మరిన్ని కనుగొనండి ఆన్‌లైన్ వార్తలు రాష్ట్ర వార్తలు తక్షణ అప్‌డేట్‌లు చివరకు ఇండియా కూటమిలో చేరి పోటీ చేసినా కనీసం తాము అధికారం లో ఉన్న డిల్లీ లో ఒక్క స్థానం గెలవకపోగా పంజాబ్ లోకూడా చావుతప్పి కన్నులొట్టపోయి మూడు స్థానాల్లో మాత్రమే విజయం సాధించాడు.అటుతర్వాత ఆయన సొంత రాష్ట్రం హర్యానా లో జరిగిన ఎన్నికల్లో ఇండియా కూటమిలో ఉండి స్వతంత్రం గా పోటీ చేయడంవలన కాంగ్రెస్ ఓటమికి నాంది పలికాడు. కేజ్రీవాల్ స్వయం కృత రాజకీయ అపరాదాలే తప్ప ఆమ్ఆద్మీపార్టీ ఓటమి కాదు.ఒకవైపు బిజెపి కాంగ్రెస్ బిటీం అని,మరోవైపు కాంగ్రెస్, బిజెపి బీటీం అని ప్రచారం చేస్తుంటే,కాదు నాది స్వతంత్ర టీం అని చెప్పుకోలేని రాజకీయ సందిగ్ధ,అసంబద్ధ స్థితిలో ప్రస్తుతం కేజ్రీవాల్ ఉన్నారు.వచ్చిన అధికారం, అవకాశాలు జాతీయ స్థాయిలో నిలుపుకునే నిర్మాణం గానీ, ప్రజాస్వామ్య విధానం కానీ ఆయనలో కనిపించదు.అనుభవం నుండి నేర్చుకున్నది లేదు.

# ప్రజారోగ్యమే లక్ష్యంగా పనిచేసి ఆరోగ్య ఆదిలాబాదుగా తీర్చిదిద్దాలి కలెక్టర్ రాజర్షి షా




**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**ఆదిలాబాద్ ప్రజారోగ్యమే లక్ష్యంగా పనిచేసి ఆరోగ్య ఆదిలాబాదుగా తీర్చిదిద్దాలనీ జిల్లా కలెక్టర్ రాజర్షిషా వైద్య శాఖ అధికారులకు సూచించారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం స్థానిక రిమ్స్ ఆసుపత్రి ఆడిటోరియంలో నిర్వహించిన ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకల కార్యక్రమానికి ఆదిలాబాదు పార్లమెంటు సభ్యులు గోడం నగేష్, ఆదిలాబాదు నియోజకవర్గ శాసన సభ్యులు పాయల శంకర్ తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజారోగ్యమే లక్ష్యంగా పనిచేసి ఆరోగ్య ఆదిలాబాదుగా తీర్చిదిద్దాలని, నిన్నటి నుండి ప్రారంభమైన ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా సేఫ్ మదర్ హుడ్, ఎయిడ్స్ నివారణ, ఆయుష్ వంటి అంశాలపై వారం రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. రిమ్స్ ఆసుపత్రి జిల్లాకే కాకుండా పొరుగు రాష్ట్రాల ప్రజలకు కూడా మెరుగైన వైద్య సేవలు అందిస్తోందని కొనియాడారు. ముఖ్యంగా సర్జికల్ ఆంకాలజీ విభాగంలో జరుగుతున్న శస్త్రచికిత్సలు, శిశు మరణాల రేటును తగ్గించేందుకు చేపట్టిన 'సంకల్ప' ప్రోగ్రామ్ ద్వారా రిమ్స్ కు జాతీయ స్థాయి గుర్తింపు, టీబీ నివారణలో జిల్లా యంత్రాంగం సాధించిన పురోగతికి గాను అవార్డులు రావడం అభినందనీయమన్నారు. పాఠశాల స్థాయి నుండే పిల్లలు గుట్కా, పాన్ మసాలా, మద్యం, గంజాయి వంటి అలవాట్లకు లోనవుతుండటం ఆందోళనకరమని, ఇటువంటి వారిని గుర్తించి రిమ్స్ లేదా స్వచ్ఛంద సంస్థలు నడిపే డి-అడిక్షన్ సెంటర్లలో చేర్పించాలని ఆశా కార్యకర్తలకు సూచించారు. అలాగే గర్భిణీ స్త్రీలలో రక్తహీనత (అనిమియా) సమస్య తీవ్రంగా ఉందని, అంగన్వాడీ కేంద్రాల్లో ఇచ్చే పౌష్టికాహారం, ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలను సక్రమంగా వాడేలా చూడాలన్నారు. ఆర్.ఎం.పిల వద్దకు వెళ్లి అనవసరమైన యాంటీబయాటిక్స్, ఇంజక్షన్లు తీసుకోవడం వల్ల కిడ్నీలు దెబ్బతినే ప్రమాదం ఉందని, ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. వేసవి కాలం దృష్ట్యా ప్రజలు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని, తగినంత నీరు తాగడం, 6 నుండి 7 గంటల నిద్ర, సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ యోగా, వ్యాయామం వంటివి అలవర్చుకోవాలని సూచించారు.ఆదిలాబాదు పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ, మానవ జీవితం చాలా స్వల్పమైనదని, డబ్ల్యూహెచ్ఓ నివేదికల ప్రకారం సగటు జీవితకాలం 60 నుండి 70 ఏళ్లకు తగ్గిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఏటా ఏప్రిల్ 7వ తేదీన ప్రపంచ ఆరోగ్య సంస్థ ఒక ప్రత్యేక థీమ్‌తో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందని, ఇది కేవలం సంబరాల కోసం కాకుండా మన ఆరోగ్యంపై మనకు అవగాహన కలిగించే 'అలారం' వంటిదని పేర్కొన్నారు. నేటి సమాజంలో 30-40 ఏళ్లకే అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారని, ప్రజల్లో ఆరోగ్య స్పృహ పెరిగితే ప్రభుత్వం వైద్యం కోసం చేసే భారీ ఖర్చు తగ్గుతుందని అభిప్రాయపడ్డారు.ముఖ్యంగా క్షేత్రస్థాయిలో పనిచేసే ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది పాత్ర కీలకమని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు వైద్యులను ఎంతగానో నమ్ముతారని, వారికి సరైన అవగాహన కల్పించాలని సూచించారు.

గ్రామాలలోని ఆర్ఎంపీలు ప్రథమ చికిత్సకు పరిమితం కాకుండా హై డోస్ మందులు, పెయిన్ కిల్లర్లు ఇవ్వడం వల్ల ప్రాణాపాయం సంభవిస్తోందని హెచ్చరించారు. గతంలో బజార్ హత్నూర్, గాదిగూడ వంటి మండలాల్లో కిడ్నీ సమస్యలతో పలువురు మృతి చెందడానికి విదేశాల నుండి వచ్చిన అనర్హులైన వ్యక్తులు చేసే వైద్యమే కారణమని గుర్తు చేశారు. యువత గంజాయి, గుట్కా, సిగరెట్లు వంటి వ్యసనాలకు బానిసలవుతున్నారని, దీనిపై కఠిన నియంత్రణ అవసరమని పేర్కొన్నారు.

శారీరక, మానసిక దృఢత్వం కోసం ప్రతి ఒక్కరూ నడక, యోగా ధ్యానం వంటి అలవాట్లను జీవనశైలిలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం, ప్రజలు భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తూ అందరికీ ప్రపంచ ఆరోగ్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో మనిషి ఏ రంగంలో ఉన్నా విపరీతమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఒత్తిడి నుండి బయటపడాలన్నా, ఆరోగ్యంగా ఉండాలన్నా మనం తీసుకునే ఆహారం, క్రమం తప్పని వ్యాయామం, నడక వంటి అంశాలను సమన్వయం చేసుకోవడం తప్పనిసరి అని పేర్కొన్నారు. భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప వరం యోగా అని, 2014-15లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ యోగా ప్రాముఖ్యతను ప్రపంచ వేదికలపై చాటిచెప్పినప్పుడు మొదట్లో కొందరు విమర్శించారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అయితే, ఐక్యరాజ్యసమితిలో యోగాను గుర్తించిన తర్వాత, శాస్త్రీయంగా దీనివల్ల మందుల వాడకం దాదాపు 44 శాతం తగ్గిందని అనేక పరిశోధనలు నిరూపిస్తున్నాయని వివరించారు. యోగాను అలవరచుకోవడం ద్వారా సుమారు 50 నుండి 60 శాతం వరకు రోగాల బారిన పడకుండా ఉండవచ్చని, ప్రతి ఒక్కరూ యోగాను తమ జీవనశైలిలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష మాట్లాడుతూ, మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని, తప్పనిసరిగా సమయానికి ఆహారం, నిద్ర తీసుకోవాలని సూచించారు. బయట ఫుడ్ తీసుకోకుండా ఆరోగ్య పట్ల జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ సందర్భంగా టిబి నియంత్రణపై ప్రతిజ్ఞ చేసి, ఆయుష్ దినోత్సవానికి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. తదుపరి ఉత్తమ వైద్య సేవలు అందించిన పలువురు వైద్యులకు, సిబ్బందికి, నిక్షయ మిత్రాలకు కలెక్టర్, ఎంపీ ప్రశంస పత్రాలను అందజేశారు.అనంతరం నూతన టిబి ఎక్స్ రే యంత్రాన్ని కలెక్టర్, ఎంపీ ఆవిష్కరించి, టిబి వ్యాధిగ్రస్థులకు నిక్షయా పోషన్ కిట్ లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, లీగల్ అడ్వైజర్ దాసరి గంగారం, వైద్య శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

## – జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

## గోదావరి పుష్కరాల పిపిటి సమావేశంలో టెక్నికల్ కమిటీ పరిశీలన




జగిత్యాల: ఏప్రిల్ 7 )జిల్లాలో నిర్వహించనున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై పురోగతిని సమీక్షించేందుకు జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన పిపిటి సమావేశంలో టెక్నికల్ కమిటీ సమగ్ర పరిశీలన నిర్వహించింది. ఈ పరిశీలనకు ఇంజినీర్-ఇన్-చీఫ్ జనరల్ ఓ.వి. రమేష్ బాబు, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా గోదావరి పుష్కరాల సందర్భంగా చేపట్టాల్సిన మౌలిక వసతుల అభివృద్ధి, భద్రతా చర్యలు, రవాణా సౌకర్యాలు, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య ఏర్పాట్లు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.అలాగే, ఘాట్‌ల అభివృద్ధి పనులు, రహదారి మరమ్మత్తులు, విద్యుత్ సరఫరా, తాత్కాలిక సౌకర్యాల ఏర్పాటు వంటి అంశాలను వేగవంతం చేయాలని టెక్నికల్ కమిటీ సూచించింది. అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, ఈ.ఈ.పి.ఆర్. లక్ష్మణ్ రావు, ఈ.ఈ. ఆర్ అండ్ బి శ్రీనివాస్, ధర్మపురి టెంపుల్ ఈవో శ్రీనివాస్, నీటి పారుదల శాఖ అధికారుల, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యువకుడ్ని సన్మానించిన సీపీ



హైదరాబాద్, ఏప్రిల్ 7 హైదరాబాద్ నగరంలోని గోల్కొండ సమీపంలో ఆపదలో ఉన్న ఓ ఎనిమిదేళ్ల బాలికను సమయస్ఫూర్తితో రక్షించాడు మహ్మద్ ఫిరోజ్ అనే యువకుడు. ఈ నెల 1వ తేదీన అబిడ్స్ ప్రాంతంలోని పాఠశాల ముగిసిన తర్వాత, ఇంటికి వెళ్తున్న బాలికను మెహదీపట్నం హిల్స్ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ సలీం మాయమాటల నమ్మించి తన ఆటోలోకి ఎక్కించుకుని గోల్కొండ పరిసరాల్లోని ఓ నిర్మాణుష్య ప్రాంతానికి తీసుకెళ్లాడు.చుట్టూ ఎవరూ లేకపోవడంతో ఆటోలో ఉన్న బాలికపై అసభ్యకరంగా ప్రవర్తించాడు. అదే సమయంలో మసీదు నుండి బయటకు వస్తున్న ఫిరోజ్.. ఆటోలో చిన్నారి ఏడుస్తుండటాన్ని గమనించాడు. అనుమానం వచ్చి వెంటనే ఆటోను అడ్డుకున్నాడు. భయంతో వణికిపోతున్న చిన్నారిని ప్రశ్నించగా, డ్రైవర్ తనతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని ఏడుస్తూ చెప్పింది. నిందితుడిని ఫిరోజ్ నిలదీయడంతో, ప్రమాదాన్ని ఊహించిన ఆటో డ్రైవర్ బాలికను అక్కడే వదిలేసి పరారైయ్యాడు.ఏడుస్తున్న బాలికకు ధైర్యం చెప్పిన ఫిరోజ్ వెంటనే అప్రమత్తమై, బాలిక దగ్గరున్న ఐడీ కార్డు లో ఉన్న ఫోన్ నెంబర్ ఆధారంగా ఆమె తండ్రికి సమాచారం అందించాడు. తమ కుమార్తె కనిపించకపోవడంతో అప్పటికే ఆందోళనతో స్కూల్ వద్ద బాలిక తల్లిదండ్రులు ఏడుస్తూ వెతకడం ప్రారంభించారు. విధులు ముగించుకుని వెళ్తున్న అబిడ్స్ పీఎస్ బ్లూ కోట్స్ కానిస్టేబుళ్లు సాయికృష్ణ, కేదార్ సింగ్ లు ఈ విషయాన్ని గమనించారు. ఫిరోజ్ ఫోన్ చేసిన విషయాన్ని వారు తెలుసుకుని తక్షణమే గోల్కొండకు చేరుకుని బాలికను సురక్షితంగా తీసుకువచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ కేసులో నిందితుడు ఆటోడ్రైవర్ సలీంను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిన పోలీసులు, ఆటోను సీజ్ చేశారు.ఆపదలో ఉన్న బాలికను రక్షించిన తీరు ,కేసు వివరాలు తెలుసుకున్న హైదరాబాద్ సీపీ సజ్జనార్ మమ్మద్ ఫిరోజ్ ను సీపీ కార్యాలయానికి పిలిపించి సత్కరించి, నగదు రివార్డ్ ను అందించారు.ఈ సంరద్భంగా సీపీ సజ్జనార్ మాట్లడుతూ సాటి మనిషి కష్టాల్లో ఉన్నప్పుడు స్పందించే గుణం సమాజానికి ఆదర్శమన్నారు.నేరం జరుగుతున్నప్పుడు మౌనంగా ఉండకుండా, బాధ్యతాయుతమైన పౌరుడిగా ఫిరోజ్ స్పందించిన తీరును కొనియాడారు.సమాజంలో ప్రతి ఒక్కరూ ఇలాంటి సమయస్ఫూర్తిని, సాహసాన్ని అలవరచుకోవాలన్నారు. నేర రహిత సమాజం దిశగా పౌరులు చూపే ఇలాంటి చొరవ వెలకట్టలేనిదన్నారు సజ్జనార్.అలాగే, సమర్థవంతంగా పనిచేసి బాలికను క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించిన బ్లూ కోట్స్ కానిస్టేబుళ్లు సాయికృష్ణ, కేదార్ సింగ్ లను ప్రత్యేకంగా అభినందించారు.

## పదో తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



కరీంనగర్ కరీంనగర్లో మంగళవారం పలు 10వ తరగతి పరీక్ష కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మంగళవారం తనిఖీ చేశారు. తిరుమల్ నగర్ లోని తెలంగాణ మైనారిటీ బాలికల స్కూలు 2 , కోతి రాంపూర్ లోని సవరన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్ష కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు పరీక్ష రాసే విధానాన్ని పరిశీలించారు. పరీక్షల నిర్వహణ విద్యార్థుల హాజరు అంశాలపైవిధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తున్నామని సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని అడిషనల్ కలెక్టర్ సూచించారు.

# బద్వేల్ లో గందరగోళంగా మారిన రామకృష్ణ కళ్యాణ్ మండపం

### గత రెండు దశాబ్దాలు పైగా వివాదంలో కళ్యాణ మండపం

బద్వేల్ పట్టణం రాధాకృష్ణ నగర్ లో రాధాకృష్ణ కళ్యాణ మండపం ను అక్రమంగా ఆక్రమించి డబ్బులను ఆస్వాదిస్తున్న బొల్లు భాస్కర్ కుటుంబం. శివాలయం రూట్లో ఉన్నటువంటి రాధాకృష్ణ కళ్యాణమండపం సంరక్షణ కోసం కుంకుల రాంబాబు కి జిపిఏ ఇచ్చినందున అతనే కళ్యాణ మండపంను పెళ్లిళ్లకు ఫంక్షలకు పర్మిషన్ లు ఇస్తూ రాధాకృష్ణ కట్టినటువంటి ఇళ్లను బాడుగలకు ఇచ్చి ఉండంగా అద్దెదారులు ఖాళీ చేసినందున ఖాళీ అయిన ఇంటిని వాళ్ళ అల్లుడు అయినా నాగార్జునకు కాళీ చేసిన ఇళ్లకు తాళం వేసి రమ్మని చెప్పగా కాళీ అయిన ఇళ్లకు తాళాలు వేస్తున్నప్పుడు బొల్లు భాస్కర్ తమ్ముడు దిలీప్ కుమార్ అనే వ్యక్తి కొడవలితో అతన్ని చంపబోవుగా నాగార్జున స్నేహితుడు వరుణ్ కుమార్ రెడ్డి చేయి అడ్డుపెట్టగా అతనికి రక్త గాయాలైనవి లేదంటే దిలీప్ నాగార్జునను నరికి హత్య చేసిండేవాడు. ఈ ఆస్తికి సంబంధించి బొల్లు భాస్కర్ వద్ద ఉన్న వీలునామా స్టాంప్ పేపరు ఫేక్ అని ఎవరి వద్ద నుంచి అయితే కొనుగోలు చేశానని చెప్తున్నాడు అతను ఆ అగ్రిమెంట్లు బొల్లు భాస్కర్ కు అమ్మలేదని రాధాకృష్ణ ఎవరో నాకు తెలియదని రాధాకృష్ణ ఆస్తిని కాచేయడానికి దొంగ వీలునామా తయారు చేశారని స్టాంప్ వెండర్ కోర్టులో జడ్జి ముందర వాంగ్మూలం ఇచ్చినట్టు తెలియపరచబడినది. మంగళవారం బద్వేల్ లో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో రాధాకృష్ణ స్వయాన చెల్లెలు కృష్ణకుమారి మాకు బొల్లు భాస్కర్ కి ఎటువంటి సంబంధం లేదు ఎటువంటి రక్తసంబంధం లేదు. అటు ఇటు ఏడు తరాలుగా మాకు వాళ్లకు ఎటువంటి సంబంధం లేదు. రాధాకృష్ణ కళ్యాణమండపం పెట్టినప్పుడు కేవలం వాచ్మెన్ గా బుల్లు భాస్కర్ కుటుంబం పనిచేసే వాళ్లు. రాధాకృష్ణ చనిపోయినప్పుడు ఆ విషయాన్ని బందు వర్గాన్ని కూడా తెలియజేయకుండా అతని ధ్యాన మందిరంలో ఉన్నటువంటి విలువైన అగ్రిమెంట్లను, బంగారును, వెండి విగ్రహాలను, రిజిస్టర్



కాగితాలను, బాండ్లను ప్రతి వస్తువును ధ్యాన మందిరాన్ని పగలగొట్టి అందులో ఉన్న వీటన్నిటిని తీసివేసి బంధువర్గం వచ్చేసరికి ఖాళీ చేశారు. ఈ విషయాన్ని అన్నదమ్ములు అక్క చెల్లెలు బద్వేల్కొచ్చి పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయడం కూడా జరిగినది. రాధాకృష్ణ చనిపోయినప్పుడు వీళ్ళు నామదారులు కావున అంతక్రియలో కూడా ఈ బొల్లు భాస్కర్ కుటుంబం మోడీ వాళ్లు కనుక రాధాకృష్ణ అంత్యక్రియలలో ఎటువంటి కార్యక్రమానికి వీళ్ళు హాజరు కాలేదుఎటువంటి కార్యక్రమానికి వీళ్ళు హాజరు కాలేదు. కానీ ఇప్పుడు మాకు రక్తసంబంధం అని చెప్పుకుంటున్నారు. కేవలం ఈ ఆస్తిని వారు కాజేయటానికి మాత్రమే ఆయన పేరును వాడుకుంటున్నారు. రాధాకృష్ణకి స్వయాన బంధువు అయినటువంటి హరిప్రసాద్ ఈ యొక్క ఆస్తి విషయంలో పాల్గొన్నందుకు ఇప్పుడున్న కూటమి ప్రభుత్వానికి వీళ్లు చెడ్డ పేరు తెచ్చే విధంగా దుష్ప్రచారం చేస్తున్నారు. ఈ కూటమి ప్రభుత్వానికి సంబంధం లేదు ఇది కేవలం హరిప్రసాద్ వ్యక్తిగత కుటుంబ విషయము మాత్రమే. కోర్టు లు అన్న , న్యాయవాదులన్న అందరికీ మాకు చాలా గౌరవము. అతను బార్ అసోసియేషన్ లో ఎలిజిబుల్ కాకపోయినా ఈ బొల్లు భాస్కర్ కు కొంతమంది లాయర్లు ఎందుకు వత్తాసు పలుకుతున్నారు మాకు అర్థం కావడం లేదు. మాకు పోలీసులు అన్న వ్యవస్థలన్న, చట్టాలన్న చాలా గౌరవము.కానీ నిన్న జరిగిన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ బార్ అసోసియేషన్ లో ఉన్నటువంటి కొంతమంది లాయర్లందరూ అందులో కొంతమంది పెద్దలు దీనిని వేరే విధంగా చిత్రీకరించి వారికి అనుకూలంగా మలుచుకోవాలని ఈరోజు కోర్టు విధులను బహిష్కరించారు. ఈ బాయకట్టు వలన కక్షిదారులకు ఇబ్బంది కలుగజేశారు. ఇదే బుల్లు భాస్కర్ ను గతంలో కర్నూలు నివాసి శ్రీనివాసులు బద్వేల్ కు వచ్చి భాస్కర్ ను తలకు గాయం చేసినప్పుడు ఆనాడు ఇదే లాయర్లు ఎందుకు స్పందించలేదు. మరి ఈరోజు భాస్కర్ కి ఏమీ జరగకపోయినా ఖాళీ చేసిన ఇళ్లకు తాళాలు వేసేటందుకు వెళితే వారిని చంపాలని ప్రయత్నం చేయడమే గాక ఇంట్లో ఉండే సామాన్లు వాళ్లే పగలగొట్టుకొని దౌర్జన్యం చేశారని తప్పుడు కేసులు బనాయించడం ఎంతవరకు సమంజసమో అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నాము. వీటిని గమనించి బద్వేల్ ప్రజలందరికీ వాస్తవాలను తెలియజేయడమే మా ప్రయత్నం . ఇటువంటి దుష్టశక్తులను ప్రతి ఒక్కరు గమనించాలని వారు కోరారు పత్రికా విలేకరుల సమావేశంలో సీనియర్ న్యాయవాది పివిఎన్ ప్రసాద్ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు

## మీడియా సంస్థలపై వైసీపీ దాడులు అనైతిక చర్య

### గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు



పిడుగురాళ్ల, అమరావతిపై జగన్ వైఖరిని ప్రశ్నించినందుకు వైసిపి మాజీ మంత్రులు, రౌడీమూకలతో కలిసి ఏబీఎన్ సంస్థలపైకి దాడికి వెళ్లడం ఆ పార్టీ సంస్కృతికి నిదర్శనం హరి గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, సొంత మీడియాను అడ్డుపెట్టుకుని వైసీపీ అనైతిక చర్యలకు పాల్పడుతోంది అన్నారు. ప్రశ్నించినందుకు ఆంధ్రజ్యోతిపై దూషణలు చేయడం దారుణం. మీడియా సంస్థలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం మంచి పద్ధతి కాదు అని హితవు పలికారు. ఐదేళ్ల పాలనలో ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ తో పాటు అనేక మీడియా సంస్థలపై వైసీపీ వేధింపులకు పాల్పడింది అన్నారు. కేసులు, దాడులు, ఒత్తిళ్లకు భయపడకుండా దశాబ్దాలుగా రాధాకృష్ణ మీడియా సంస్థలను విజయవంతంగా నడుపుతున్నారు అని అన్నారు. దాడులు, నిరసనలు, బెదిరింపులకు కాలం చెల్లిందని వైసీపీ తెలుసుకోవాలి అన్నారు. సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడుతున్న వార్తా సంస్థలు, పాత్రికేయులు ప్రజలకు నిజాలను తెలియజేయడం, సమాచారాన్ని అందించడం మరియు ప్రభుత్వ పనులను సమీక్షించడం లాంటి అనేక వార్తలను ప్రజలకు, ప్రభుత్వానికి అనుసంధానంగా ఉన్న మీడియా సంస్థలపై దాడికి పాల్పడం అమానుషం అన్నారు. రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించటంపై పులివెందుల ఎమ్మెల్యే జగన్ మావిగన్ అనే కొత్త పేరును తెరపై తీసుకువచ్చి రాష్ట్ర ప్రజల దృష్టితో పిచ్చోడిలా ఉన్నాడని, అనే మాటలు అనిపించుకున్న నేపథ్యంతో పాటు, రాష్ట్రమంతటా అమరావతి సంబరాలు చేసుకుంటున్న ఈ తరుణంలో ప్రజల దృష్టిని పక్కదారి పట్టించేందుకు ఏబీఎన్ సంస్థలపై దాడి చేయటం అనైతిక చర్య అని అన్నారు. ఐదేళ్లు వైసిపి నేతలు సొంత పత్రికను అడ్డుపెట్టుకొని ప్రతిపక్ష నేతలపై నిందారోపణలు చేయడం వారికి అవినీతి అంటగట్టే ప్రయత్నం చేసి అబాసు పాలయ్యారు అని అన్నారు. మీడియా సంస్థలపై దాడులను తీవ్రంగా ఖండిస్తూ, ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు కోరారు.

# విద్య, వైద్యం, మౌలిక వసతులపై సమగ్ర తనిఖీలు

## అశ్వరావుపేటలో జిల్లా కలెక్టర్ అంకిత్ పర్యటన



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం విస్తృతంగా పర్యటించి పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రి, ప్రతిపాదిత యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల స్థలాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్య, వైద్యం, మౌలిక వసతులపై సమగ్రంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.మొదటగా తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్, విద్యార్థులకు వడ్డించడానికి సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాలను పరిశీలించి వాటి నాణ్యతను సమీక్షించారు. డైనింగ్ హాల్, స్టోర్ రూమ్ నిర్వహణను పరిశీలించి, నిల్వ ఉంచిన బెల్లం నాణ్యతపై సందేహం వ్యక్తం చేస్తూ సరఫరా వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే చింతపండు, కూరగాయల నాణ్యతను కూడా పరిశీలించి ఎల్లప్పుడూ తాజా, నాణ్యమైన ఆహారం మాత్రమే విద్యార్థులకు అందించాలని ఆదేశించారు.విద్యార్థులకు వడ్డించే ఆహారాన్ని ముందుగా పూర్తిగా పరిశీలించిన తర్వాతే అందించాలని, ఇందుకు 8,9,10 వ తరగతి విద్యార్థులను కూడా ఆహార పరిశీలనలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. మెనూ ప్రకారం పోషకాహారం అందించడంతో పాటు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని స్పష్టం చేశారు. తరగతి గదిలో 6 వ, 7వ తరగతి విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, చికెన్ ఎన్ని సార్లు పెడుతున్నారు,ఆహార నాణ్యత, ఇతర సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు.మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం ఆహారం అందుతున్నదా అనే విషయంపై సిబ్బందిని ప్రశ్నించారు. గ్యాస్ సరఫరా, వంటశాల నిర్వహణ, పరిశుభ్రతపై వివరాలు తెలుసుకొని విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సరిపడా నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు. జిల్లాలో మెనూ పాటించని పరిస్థితులు తమ దృష్టికి వచ్చిందని అలాంటివి పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.అనంతరం అశ్వరావుపేట ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్, ఔట్ పేషెంట్ విభాగం, వార్డులు, రక్త పరీక్ష కేంద్రం, మందుల నిల్వ గదులను పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, కొరత ఉంటే వెంటనే ఇండెంట్ చేయాలని సూచించారు.ఆరోగ్యశ్రీ సేవల విభాగాన్ని పరిశీలించి అర్హులైన ప్రతి రోగికి సమయానికి వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్కానింగ్, ఎక్స్-రే విభాగాలను పరిశీలించిన సందర్భంగా సేవల్లో ఆలస్యం జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, దానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రేడియాలజీ టెక్నీషియన్ల కొరత ఉన్నట్లు తెలుసుకొని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం ఇన్ పేషెంట్ వార్డుల్లో రోగులకు అందించే ఆహారాన్ని పరిశీలించి,ఆహారం తయారు చేసే ప్రదేశాన్ని తనిఖీ చేశారు. ప్రభుత్వం ప్రతి రోగికి ఆహారం కోసం ఎంత నిధులు చెల్లిస్తున్నారని కాంట్రాక్టర్ను అడగగా 80 రూపాయలు చెల్లిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం చెల్లించే నిధులకు అనుగుణంగా నాణ్యమైన ఆహారం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. రోగులకు అందించాల్సిన పోషకాహారంలో అరటిపండ్లు, గుడ్లు కనిపించకపోవడాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి వచ్చే పేదవారికి ఆరోగ్యకరమైన పోషక విలువలతో కూడిన ఆహారం అందించడం కోసమే ప్రభుత్వం ఈ భోజనాన్ని అందిస్తుందని దానికి అనుగుణంగా ప్రతి రోగికి నాణ్యమైన పరిశుభ్రమైన ఆహారం అందించడం అధికారుల బాధ్యత అన్నారు. వైద్యశాఖ అధికారులు రోగులకు అందించే ఆహారం పై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్, స్థలం విస్తీర్ణం, భౌగోళిక పరిస్థితులు, చేరువ మార్గాలు, మౌలిక వసతుల లభ్యత వంటి అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల నిర్మాణానికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించి పనులను త్వరితగతిన ప్రారంభించాలని ఆదేశించారు.ఈ తనిఖీలలో కలెక్టర్ వెంట తహసీల్దార్ కిషోర్, ఎంపీడీవో అప్పారావు, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ఆర్ఎంఓ మౌనిక, ప్రధానోపాధ్యాయురాలు సంగీత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు వసతులు సద్వినియోగం చేసుకోవాలి

### టైమ్ టేబుల్ ప్రకారం చదవాలి

### లెక్టర్ గరిమ అగ్రవాల్

### వేములవాడలోని మహాత్మాజ్యోతి బాపూలే బాలికల రెసిడెన్షియల్ విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ



రాజన్న సిరిసిల్ల జి ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు వేములవాడ పట్టణంలోని మహాత్మాజ్యోతి బాపూలే బాలికల రెసిడెన్షియల్ విద్యాలయంలో కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యాలయం ఆవరణ, తరగతి గదులు, కిచెన్ లో ఆహార పదార్థాలను పరిశీలించారు. మెనూ చార్ట్ పరిశీలించి.. ఏ ఏ వంటకాలు సిద్ధం చేస్తున్నారో తనిఖీ చేశారు. ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, తమ కుటుంబంలో పిల్లలకు ఆహార పదార్థాలు ఎలా సిద్ధం చేస్తారో అలాగే ఇక్కడ విద్యార్థుల కోసం వండాలని ఆదేశించారు. అనంతరం 9వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. అన్ని పరీక్షలకు సంబంధించిన టైమ్ టేబుల్ సిద్ధం చేసుకోవాలని, ఏ రోజు ఏ సబ్జెక్ట్ చదవాలో ముందే రాసుకోవాలని, దానికి అనుగుణంగా అన్ని సబ్జెక్టులు చదవడం, రాయడం పూర్తి చేయాలని తెలిపారు. రైటింగ్ కూడా సాధన చేయాలని, వార్షిక పరీక్షల సమయానికి అనుగుణంగా ఇప్పుడు అదే సమయంలో అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాసేలా సాధన చేయాలని పేర్కొన్నారు. ఇప్పటి మార్కులు మీరు తర్వాత చదివే ఉన్నత తరగతులకు ఎంతో కీలకమని స్పష్టం చేశారు. విద్యార్థులం దరూ రానున్న పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఏ నేపథ్యం నుంచి వచ్చినా.. ఇప్పుడు ఇష్టపడి సాధన చేయడం.. అన్ని సబ్జెక్టుల్లో రాణించడంతో వారి భవిష్యత్తు ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థి వివిధ ఉద్యోగాలు, వృత్తుల్లో స్థిరపడాలని, ఉన్నత స్థానాల్లో నిలవాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు.



## పాకిస్తాన్లో లాక్డౌన్.!

ఇస్లమాబాద్ యుద్ధం కారణంగా దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభం, ఇంధన కొరతతో సతమతమవుతున్న నేపథ్యంలో పాకిస్థాన్ ప్రభుత్వం 'స్మార్ట్ లాక్డౌన్' విధించింది. ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా, ఈ రోజు నుంచి షాపింగ్ మాల్స్ను రాత్రి 8 గంటలకల్లా, బేకరీలు, రెస్టారెంట్లు, ధాబాలు, ఫంక్షన్ హాళ్లను రాత్రి 10 గంటలకల్లా మూసివేయాలని పేర్కొంది. ఇది పంజాబ్, ఖైబర్ పఖ్తూన్ఖ్వా, బలూచిస్తాన్, ఇస్లామాబాద్, గిల్గిత్–బాల్టిస్తాన్ మరియు పీవోకే ప్రాంతాలకు వర్తిస్తుందని పేర్కొంది.

# గెజిట్ నోటిఫికేషన్ రిలీజ్

విజయవాడ, ఏప్రిల్ 7, ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం లభించింది. రాష్ట్రపతి ఆమోదం నేపథ్యంలో కేంద్ర న్యాయ శాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సబ్ సెక్షన్ -2లో రాజధానిగా అమరావతిని పేర్కొంటూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. 2024 జూన్ 2 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని తెలిపింది.ఏపీ రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం లభించింది. పార్లమెంట్ ఆమోదం అనంతరం అమరావతి బిల్లు రాష్ట్రపతి భవన్‌కు చేరుకుంది. ఈ బిల్లును పరిశీలించిన అనంతరం.. న్యాయ నిపుణులతో సంప్రదింపుల తర్వాత రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. రాష్ట్రపతి ఆమోదం అనంతరం కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సబ్ సెక్షన్ 2లో రాజధానిగా అమరావతిని పేర్కొంటూ కేంద్ర న్యాయ శాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీని ప్రకారం జూన్ 2, 2024 నుంచి ఏపీ రాజధానిగా అమరావతిని పేర్కొన్నారు.ఏపీ పునర్విభజన చట్ట సవరణ 2026 బిల్లును కేంద్రం ఇటీవల పార్లమెంట్‌లో ప్రవేశపెట్టగా.. ఉభయసభలు ఆమోదం తెలిపాయి. సుమారు ఐదు గంటలు లోక్‌సభ, రాజ్యసభల్లో అమరావతి బిల్లుపై చర్చ జరిగింది. అనంతరం ఎలాంటి సవరణలు ప్రతిపాదించకుండానే అమరావతికి బిల్లుకు లోక్ సభ, రాజ్యసభలు ఆమోదం తెలిపాయి. దీంతో లోక్‌సభ సచివాలయం అమరావతి బిల్లును రాష్ట్రపతి వద్దకు పంపించగా.. రాష్ట్రపతి సోమవారం రోజున అమరావతి బిల్లుకు ఆమోద ముద్ర వేశారు. దీంతో అమరావతి బిల్లు చట్టరూపం దాల్చింది.

# లోకం మాధవి తీరు అంతంతే

విజయనగరం, ఏప్రిల్ 7, నెలిమర్ల జనసేన ఎమ్మెల్యే లోకం మాధవి పై టీడీపీ నేతలు గుర్రుగా ఉన్నారు. గత ఎన్నికల్లో పొత్తులో భాగంగా నెలిమర్ల స్థానాన్ని టీడీపీ దక్కించుకుంది. లోకం మాధవి జనసేనలో నే కాదు.. ఏపీలోని మహిళ ఎమ్మెల్యేల్లో అత్యంత ధనవంతుల్లో ఒకరు. ఆమె ఆస్తులు వందల కోట్లు ఉంటాయి. గత ఎన్నికల్లో జనసేన నుంచి పోటీ చేసిన లోకం మాధవి గెలుపొందారు. అయితే జనసేన ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత స్థానిక టీడీపీ నాయకత్వంతో ఆమెకు కుదరడం లేదు. అనేక విషయాల్లో లోకం మాధవికి, టీడీపీ స్థానిక నేతలకు మధ్య పొసగడం లేదు.లోకం మాధవి తమను పట్టించుకోవడం లేదని టీడీపీ నేతలు ఇప్పటికే పలు సార్లు తమ నాయకత్వానికి ఫిర్యాదు చేశారు. కాంట్రాక్టు పనులు, నామినేటెడ్ పోస్టుల విషయంలో టీడీపీ నేతలను పట్టించుకోవడం లేదన్నది వారి ప్రధాన ఆరోపణ. అలాగే సంక్షేమ పథకాలు, పనుల ప్రారంభోత్సవాల్లోనూ తమకు ఆహ్వానం ఇవ్వడం లేదని వారు చెబుతున్నారు. తమకు ప్రాధాన్యం ఇవ్వకుండా లోకం మాధవి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, తాము గత ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల వద్ద నిలబడి గెలిపించిన సంగతిని మర్చిపోతే ఎలా అని ?డీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు.ఎమ్మెల్యే భర్త వ్యవహార శైలి కూడా తమకు ఇబ్బందికరంగా మారిందని లోకం మాధవి చెప్పారు. లోకం మాధవి మాత్రం తనకు టీడీపీ నేతలు సహకరించడం లేదని, తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో వారు పెత్తనం చేసేందుకు ప్రయత్నిస్తునారని, అధికారులతో మాట్లాడుకుంటూ తనకు సమాచారం ఇవ్వకుండా పనులు చక్కబెట్టుకుంటున్నారని లోకం మాధవి ఆరోపి?తున్నారు. లోకం మాధవి హాజరయ్యే సమావేశాలకు నెలిమర్ల టీడీపీ నేతలు హాజరు కావడం లేదు. దీంతో నెలిమర్ల కూటమి పరా?టీల మధ్య విభేదాలు మరింత ముదిరినట్లయింది. ఇరు పార్టీల నాయకత్వం దీనిపై జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

# ఆగమ్యగోచరంగా ఆర్థిక భవిష్యత్తు

విజయవాడ, ఏప్రిల్ 7, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కాగ్ వెల్లడించిన గణాంకాలు కేవలం అంకెలు రాష్ట్ర ఆర్థిక భవిష్యత్తుకు హెచ్చరికలు అని ఆర్థిక వేత్తలు చెబుతున్నారు. ప్రభుత్వం ఆదాయ వ్యయాల మధ్య సమతుల్యత పాటించడంలో విఫలమవడమే కాకుండా, దీర్ఘకాలిక ప్రయోజనాలను పక్కన పెట్టి కేవలం తాత్కాలిక అవసరాల కోసమే ప్రాధాన్యత ఇస్తోందని. తెచ్చిన అప్పుల్లో సింహభాగం అనుత్పాదక వ్యయానికే ఖర్చు చేస్తూ, సంపద సృష్టిని పూర్తిగా గాలికొదిలేయడం రాష్ట్ర ఆర్థిక పునాదులను బలహీనపరుస్తోందని అంటున్నారు. ఏ రాష్ట్రానికైనా ఆర్థిక స్థిరత్వం రావాలంటే తెచ్చిన అప్పులను ఆస్తుల కల్పన కోసం వినియోగించాలి. రోడ్లు, సాగునీటి ప్రాజెక్టులు, పారిశ్రామిక మౌలిక సదుపాయాలు మెరుగుపడితేనే భవిష్యత్తులో కొత్త ఆదాయ వనరులు పుట్టుకొస్తాయి. కానీ ఏపీ ప్రభుత్వం తెచ్చిన అప్పుల్లో కేవలం 24 శాతం మాత్రమే ఇలాంటి అభివృద్ధి పనులకు వెచ్చిస్తోంది. మిగిలిన 75 శాతం పైగా నిధులు కేవలం పాత అప్పుల వడ్డీలు, జీతాలు, పెన్షన్లు, ఉచిత పథకాలకే సరిపోతున్నాయి. దీనివల్ల రాష్ట్రం అప్పు తెచ్చి పాత అప్పు కట్టే ప్రమాదకరమైన డెట్ ట్రాప్ లో చిక్కుకుంటోందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక క్రమశిక్షణ లోపించడం వల్ల రెవెన్యూ లోటు గణనీయంగా పెరిగింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్య బాధ్యత , బడ్జెట్ నిర్వహణ చట్టం నిర్దేశించిన 2.7 శాతం లక్ష్యాన్ని దాటి రెవెన్యూ లోటు 3.75 శాతానికి చేరుకుంది. ప్రభుత్వం తన సొంత అవసరాల కోసం ఆదాయాన్ని సమకూర్చుకోలేక నిరంతరం రుణాల వైపు మొగ్గు చూపుతోంది.

గత రెండేళ్లలోనే సుమారు 3.20 లక్షల కోట్ల రూపాయల కొత్త అప్పులు చేయడం ద్వారా రాష్ట్రం గత ఐదేళ్ల అప్పుల రికార్డులను సమం చేసింది. ఇది ఖజానాపై మోయలేని భారాన్ని పెంచుతోంది. రాష్ట్ర ప్రభుత్వం తన రోజువారీ ఖర్చుల కోసం భారత రిజర్వ్ బ్యాంక్ వద్ద ఉన్న ఓవర్‌డ్రాఫ్ట్ మరియు వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సులపైనే పూర్తిగా ఆధారపడుతోంది. 2024-25 సంవత్సరంలో కేవలం ఎనిమిది రోజులు తప్ప, మిగిలిన అన్ని రోజులు ప్రభుత్వం అడ్వాన్సుల ద్వారానే నిధులను సేకరించింది. ఏడాది కాలంలో సుమారు 1.72 లక్షల కోట్ల రూపాయలను ఈ రూపంలో తీసుకోవడం ఆర్థిక సంక్షోభ తీవ్రతకు నిదర్శనంగా నిలుస్తోంది. ఇలా తీసుకున్న నిధులకు అదనంగా వందల కోట్ల రూపాయల వడ్డీ చెల్లించాల్సి రావడం వల్ల రాష్ట్రం అప్పుల చక్రబంధంలో చిక్కుకుంటోంది.సంపద సృష్టి విషయంలో ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం రాబోయే తరాలపై మోయలేని భారాన్ని మోపుతోందని అంటున్నారు. సొంత పన్ను ఆదాయం పెంచుకునే దిశగా పారిశ్రామికీకరణ , వాణిజ్య అభివృద్ధిపై దృష్టి సారించకుండా, కేవలం అప్పుల మీద అప్పులు చేసుకుంటూ పోవడం ఆత్మాహుతి సదృశమే అవుతుంది. ద్రవ్యలోటు కేంద్రం విధించిన 4 శాతం పరిమితిని దాటి 5.1 శాతానికి చేరడం అంటే, రాష్ట్రం తన ఆర్థిక స్వయంప్రతిపత్తిని కోల్పోవడానికి సిద్ధపడటమేనని చెబుతున్నారు.

ప్రభుత్వం కేవలం సంక్షేమ మంత్రాన్నే నమ్ముకోకుండా, సంపద సృష్టించే మార్గాల వైపు అడుగులు వేయాలి. ఆదాయం లేని ఖర్చు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కుప్పకూలుస్తుందని.. అనుత్పాదక వ్యయాన్ని కఠినంగా తగ్గించుకుని, పెట్టుబడి వ్యయాన్ని పెంచినప్పుడే రాష్ట్రం గడ్డు పరిస్థితుల నుంచి గట్టెక్కుతుందని ఆర్థిక నిపుణులు అంటున్నారు.

# స్కూల్స్ దగ్గరకు స్వచ్ఛ రధాలు

విశాఖపట్టణం, ఏప్రిల్ 7, గ్రామాల్లో పరిశుభ్రతే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వచ్ఛ రథాలను ఏర్పాటు చేస్తోంది. వీటి ద్వారా పనికిరాని వస్తువులను సేకరిస్తూ.. వాటికి బదులుగా నగదు, నిత్యావసర వస్తువులు అందిస్తున్నారు. ఈ క్రమంలోనే అధికారులు మరో నిర్ణయం తీసుకున్నారు. ఈ స్వచ్ఛ రథాలను ఇళ్ల వద్దకే కాకుండా పాఠశాలల వద్దకు కూడా పంపిస్తున్నారు. విద్యార్థుల నుంచి పనికిరాని వస్తువులను సేకరించి.. అందుకు బదులుగా వారికి అవసరమైన అట్టలు, పుస్తకాలు, పెన్నులు అందిస్తున్నారు. అనకాపల్లి జిల్లాలో ప్రయోగాత్మకంగా ఈ విధానం అమలు చేస్తున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్ర వాతావరణం నెలకొల్పే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వచ్ఛ రథాలను తీసుకువచ్చింది. ఈ స్వచ్ఛ రథాలు ప్రతి వారం గ్రామాల్లోకి వెళ్తూ.. ఇంటింటి నుంచి చెత్త, పనికిరాని వస్తువులను సేకరిస్తూ ఉంటాయి. అందుకు బదులుగా ఉచితంగా నిత్యావసర సరుకులు అందిస్తుంటారు. ఈ స్వచ్ఛ రథం కాన్సెప్ట్‌ను కొన్నిచోట్ల ప్రయోగాత్మకంగా పరిశీలించగా.. మెరుగైన ఫలితాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఇప్పుడు చాలా చోట్ల స్వచ్ఛ రథాలను ఏర్పాటు చేస్తున్నారు. తాజాగా పాఠశాలల వద్దకు కూడా స్వచ్ఛ రథాలను తీసుకువస్తున్నారు.అనకాపల్లి జిల్లాలో ఇప్పటికే ఈ ప్రక్రియ ప్రారంభమైంది. వారంలో ప్రతి గురువారం పాఠశాలలను సందర్శిస్తున్న స్వచ్ఛ రథాల సిబ్బంది.. విద్యార్థులు తెచ్చిన పనికిరాని వస్తువులను సేకరించి, వాటి విలువను లెక్క గట్టి.. అందుకు బదులుగా పెన్నులు, పుస్తకాలు, అట్టలు అందిస్తున్నారు. ఇళ్లలోని పనికి రాని వస్తువులను తీసుకుంటున్న స్వచ్ఛ రథం సిబ్బంది.. వాటికి బదులుగా గ్రామస్థులకు నిత్యావసర సరుకులు అందిస్తున్నారు. అలాగే ఇప్పుడు గురువారం రోజున పాఠశాలల వద్దకు వెళ్లి.. స్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థుల వద్ద నుంచి ప్లాస్టిక్ వస్తువులు, లోహపు వస్తువులను స్వీకరించి.. మార్కెట్ ధరకు అనుగుణంగా నగదు లేదా అవసరమైన సరుకులు అందిస్తున్నారు. అలాగే విద్యార్థులకు అవసరమైన అట్టలు, పెన్నులు, పుస్తకాలు అందిస్తున్నారు.మరోవైపు స్వచ్ఛ రథం సిబ్బంది కేజీ ఇనుముకు రూ.20, పాత పేపర్లకు రూ.15, పుస్తకాలు, అట్టపెట్టెలకు రూ.10, కేజీ ప్లాస్టిక్ సీసాలు రూ.20, అల్యూమినియం వస్తువులు అయితే రూ.120 చొప్పున చెల్లిస్తున్నారు. వీటికి బదులుగా కొబ్బరి నూనె, సబ్బులు, ఉల్లిపాయలు, గోధుమ పిండి, కందిపప్పు వంటి నిత్యావసర సరకులు అందిస్తున్నారు. సరకులు అవసరం లేని వారికి నగదు అందిస్తున్నారు.

మరో వైపు పాఠశాలల్లో ఎక్కువగా పొడి చెత్త ఉత్పన్నం అవుతోంది. దీని వలన పర్యావరణానికి ఇబ్బంది కలుగుతుందనే ఉద్దేశంతో స్కూళ్ల వద్దకు కూడా స్వచ్ఛ రథాలను తీసుకువస్తున్నారు. అనకాపల్లి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ విధానాన్ని అమలు చేస్తున్నారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగానూ ఈ విధానాన్ని అమలు చేసే ఆలోచనలో అధికారులు ఉన్నారు.

# ఏపీ మీదుగా మూడు హైస్పీడ్ రైలు కారిడార్లు

కర్నూలు ఏప్రిల్ 7, ఈ ఏడాది కేంద్ర బడ్జెట్ సందర్భంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఏపీ మీదుగా మూడు హైస్పీడ్ రైల్వే కారిడార్లను ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా బెంగళూరు చెన్నై హైస్పీడ్ రైలు కారిడార్ తిరుపతి, నాయుడుపేట మీదుగా వెళ్లేందుకు కేంద్రం ఓకే చెప్పింది. ఈ కనెక్టవిటీతో అమరావతికి రెండో హైస్పీడ్ కారిడార్ లింక్ కానుంది. సీఎం చంద్రబాబు రిక్వెస్ట్ మేరకు కేంద్రం ఈ ఎలైన్‌మెంట్‌కు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి రెండు హైస్పీడ్ రైల్ కారిడార్లకు కనెక్ట్ కానుంది. వాస్తవానికి ఏపీ మీదుగా మూడు కారిడార్లు వెళుతుండగా.. రెండు కారిడార్లు అమరావతితో లింక్ కాబోతున్నాయి. హైదరాబాద్-చెన్నై కారిడార్‌ను ఇప్పటికే అమరావతితో కనెక్ట్ చేయాలని కేంద్రం నిర్ణయించగా.. తాజాగా మైసూరు-చెన్నై కారిడార్ విషయంలోనూ కీలక నిర్ణయం తీసుకున్నారు. తాజాగా బెంగళూరు-చెన్నై హైస్పీడ్ రైల్ కారిడార్‌ను చిత్తూరు నుంచి తిరుపతి మీదుగా నాయుడుపేటకు లింకు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు తెరపైకి వచ్చాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు వినతతితో ఈ ప్రతిపాదనకు కేంద్రం ఓకే చెప్పినట్లు తెలుస్తోంది.ఇప్పటికే హైదరాబాద్ టు చెన్నై కారిడార్ అమరావతి మీదుగా గుంటూరు, చీరాల, ఒంగోలు, నెల్లూరు, నాయుడుపేట, శ్రీసిటీ మీదుగా చెన్నైకి ఏర్పాటు కానుంది. తాజా ప్రతిపాదనల ప్రకారం నాయుడుపేట, తిరుపతి, చిత్తూరు, బంగారుపాళ్యం, బెంగళూరు, మాండ్య మీదుగా మైసూరుకు రెండో కారిడార్ అందుబాటులోకి వస్తుందని చెబుతున్నారు. తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రతో పాటుగా తమిళనాడు, కర్ణాటకలకు ఉపయోగపడేలా హైస్పీడ్ కారిడార్లను కేంద్రం ప్లాన్ చేసింది. వీటిలో హైదరాబాద్ టు చెన్నై, హైదరాబాద్ టు బెంగళూరు, బెంగళూరు-చెన్నై కారిడార్లు ఉన్నాయి. అయితే ఈ కారిడార్లలో తిరుపతిని చేర్చలేదు.బెంగళూరు-చెన్నై కారిడార్‌ను చిత్తూరు, తిరుపతి మీదుగా నాయుడుపేటకు కనెక్ట్ చేయలని చంద్రబాబు నాయుడు కేంద్రానికి ప్రతిపాదించారు. హైదరాబాద్-చెన్నై కారిడార్ ఎలైన్‌మెంట్‌లో ఇప్పటికే అమరావతిని కనెక్ట్ చేయగా.. తాజా ప్రతిపాదనలతో అమరావతికి, చెన్నై, బెంగళూరుతోపాటు మైసూరుతోనూ హైస్పీడ్ రైలు కనెక్టివిటీ ఏర్పడుతుంది. దీనికి సంబంధించి, వచ్చే ఏడాది నాటికి డీపీఆర్ రూపొందించాలని భావిస్తున్నారు. హైదరాబాద్-చెన్నై ఎలైన్‌మెంట్‌ను రైల్వేశాఖ ఏపీలో అమరావతి మీదుగా ప్రతిపాదించింది. హైదరాబాద్-బెంగళూరు మార్గం రాయలసీమ ప్రాంతం మీదుగా వెళుతోంది. మరో హైస్పీడ్ కారిడార్ బెంగళూరు-చెన్నై మధ్య ప్లాన్ చేసింది. అయితే ఈ అంశాలపై క్లారిటీ రావాల్సి ఉంది.హైదరాబాద్-బెంగళూరు కారిడార్ ఏపీలోని కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల మీదుగా వెళుతుంది.

చెన్నై-బెంగళూరు మధ్య కారిడార్ ఏపీలోని చిత్తూరు జిల్లా మీదుగా వెళ్లేలా గతంలో ప్లాన్ చేశారు. ఇప్పుడు ఏపీ ప్రభుత్వం రిక్వెస్ట్‌తో తిరుపతి, నాయుడపేటను కూడా ఈ అలైన్‌మెం? చేర్చారు. హైదరాబాద్-అమరావతి-చెన్నై హైస్పీడ్ రైల్ కారిడార్ పల్నాడు, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల మీదుగా వెళుతుంది.

# రాజమండ్రిలో భారీ ఈవెంట్

రాజమండ్రి, ఏప్రిల్ 7, ఆంధ్రుల సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరం ప్రపంచ స్థాయి భారీ ఈవెంట్ కు వెల్కమ్ చెబుతోంది. ఈ బోట్ రేసింగ్ లాంచ్ ఈవెంట్ రాజమండ్రి లో జరుగుతుంది. మే నెలలో మూడు రోజుల పాటు గోదావరి లో ఈ బోట్ రేసింగ్ జరగబోతోంది. డ్రాగన్ బోట్ లీగ్ పేరుతో జరిగే బోట్ రేసింగ్ ఈవెంట్ ఇండియా లో జరగడం ఇదే తొలిసారి. ఏకంగా 25 దేశాల నుండి 1200మందికి పైగా క్రీడాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు.డ్రాగన్ బోట్ రేసింగ్ అనేది చైనా ప్రాచీన పడవ పోటీల క్రీడ. లయ బద్దంగా మూగే డప్పు శబ్దాల కనుగుణంగా వేగంగా వెళ్లే పడవ పోటీలు ఇవి. మనదేశం లోనూ కేరళ, ఆత్రేయపురం ప్రాంతాల్లో ఇలాంటి పోటీలే జరుగుతూ ఉన్నా ఇంత భారీ స్థాయిలో మనదేశం లో జరగడం మాత్రం ఇదే తొలిసారి.రాజమండ్రిని సాంస్కృతికపరంగా ఇప్పటికే ఆంధ్రులు రాజధానిగా భావిస్తారు. దానిని టూరిజం ఈవెంట్ల పరంగా కూడా పూర్తిస్థాయిలో డెవలప్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్ షిప్ లో చాలా ఈవెంట్లు ప్లాన్ చేస్తున్నారు. వచ్చే ఏడాది జరిగే పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని వేగంగా అభివృద్ధి పనులు కూడా చేస్తున్నారు. వాటికి డ్రాగన్ బోట్ రేసింగ్ లాంటి ఈవెంట్లు మరింత సహాయం చేస్తాయని నిర్వాహకులు చెప్పున్నారు.డ్రాగన్ బోట్ రేసింగ్ 2026 " లోగో, షెడ్యూల్, డ్రెస్ కోడ్ రాజమండ్రి ఓ౦ం ఆదిరెడ్డి శ్రీనివాస్ సమక్షంలో రిలీజ్ చెయ్యబోతున్నారుఈ ఇంటర్నేషనల్ డ్రాగన్ బోట్ రేసింగ్ -2026) లో 25 దేశాలకు చెందిన క్రీడాకారులు పాల్గొనబోతుండగా ఇప్పటికే 12కు పైగా దేశాలు కన్ఫర్మ్ అయ్యాయి. మెన్, విమెన్, మిక్సడ్ కేటగిరీల్లో ఈ పోటీలు జరుగుతాయి. ప్రస్తుతం ఉన్న సమాచారం మేరకు మే 30 నుండి మూడు రోజులపాటు పోటీలు జరుగుతాయని తెలుస్తోంది. పూర్తి వివరాలు మంగళవారం ఉదయం తెలియజేస్తామని నిర్వాహకులు చెబుతున్నారు.

# రాయలసీమలో ఫ్యాన్ కు ఉక్కపోత

కర్నూలు, ఏప్రిల్ 7, వైసీపీ అధికారంలో లేదు. అందరూ కలసి కట్టుగా పార్టీని బలోపేతం చేయాల్సిన సమయం. అయితే రాయలసీమ నేతలు మాత్రం ఒకరినొకరు తిట్టుకుంటూ పార్టీ పరువును నడి బజారున పడేస్తున్నారు. పార్టీ హైకమాండ్ కూడా పెద్దగా పట్టించుకోకపోవడంతో మరింత సీమ వైసీపీ నేతలు రెచ్చిపోతున్నారు. రాయలసీమ వైసీపీలో నేతల మధ్య అంతర్గత విభేదాలు రచ్చకెక్కుతున్నాయి. ముఖ్యంగా కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో గ్రూపు రాజకీయాలు, టికెట్ల పంచాయితీలు పార్టీని ఇబ్బందుల్లోకి నెడుతున్నాయి. పార్టీ అధినేత వైఎస్ జగన్ మాత్రం సీమ నేతల చిందులను చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు.ఎమ్మిగనూరులో చెన్నకేశవరెడ్డి, బుట్టా రేణుక వర్గాల మధ్య విభేదాలు తీవ్ర స్థాయిలో ఉన్నాయి. ఇరు వర్గాలు వేర్వేరుగా పార్టీ కార్యక్రమాలను నిర్వహించుకుంటున్నాయి. ఎమ్మిగనూరులో సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి కుటుంబానికి, మాజీ ఎంపీ బుట్టా రేణుక వర్గానికి మధ్య తీవ్ర ఘర్షణ నడుస్తోంది. కేడర్ రెండు వర్గాలుగా చీలిపోయింది. సింగనమలలో వర్గపోరు, కదిరిలో నేతల ఘర్షణలు తరచుగా రోడ్డెక్కుతున్నాయి. సింగనమల నియోజకవర్గంలో వైసీపీ నేతల అంతర్గత పోరుబహిరంగంగా బయటపడుతోంది. కదిరి నియోజకవర్గంలో వైసీపీ నేతలు చెప్పులతో కొట్టుకునే స్థాయికి విభేదాలు తీవ్రమయ్యాయి.ఇక అనంతపురం జిల్లాలోని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదర్తి ప్రకాశ్ రెడ్డి, ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డిల మధ్య విభేదాలు తారా స్థాయికి చేరుకున్నాయి. పార్టీ నుంచి సస్పెండ్ చేసిన వాళ్లను వెంటేసుకుని తిరుగుతున్నారంటూ తోపుదర్తి ప్రకాశ్ రెడ్డి ఫైర్ అయ్యారు. ఒకసారి పార్టీ మారిన వారిని పార్టీలోకి తీసుకుంటే చెప్పుతో కొడతానంటూ కేతిరెడ్డి మండిపడ్డారు. ఇలా నేతల మధ్య ర్గ విభేదాలు రాబోయే కాలంలో పార్టీ బలాన్ని తగ్గిస్తాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. నేతల మధ్య సమన్వయం లేకపోవడం, ఆధిపత్య పోరు స్థానిక సంస్థల ఎన్నికలు, ఇతర రాజకీయ కార్యకలాపాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశముందన్న ఆందోళన వ్యక్తమవుతుంది.

# ప్రియుడి ఇంటిముందు యువతి మౌన పోరాటం



మహబూబాబాద్ పెళ్లికి ఒప్పుకోలేదని ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలు మౌన పోరాటానికి దిగింది. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని గుండె శివారు వాగ్య తండాలో ఘటన జరిగింది. వాగ్య తండాకు చెందిన తేజావత్ రఘురాం, కేసముద్రం మండలం రేకుల తండాకు చెందిన గూగులోత్ స్పందన గత కొన్ని సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు.

అయితే, గత కొన్ని రోజులుగా రఘురాం పెళ్లికి నిరాకరిస్తుండగా.. ఈ విషయమై గతంలో గ్రామ పెద్దల సమక్షంలో పంచాయతీ నిర్వహించినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని యువతి తెలిపింది. దీంతో తనకు న్యాయం చేయాలని కోరుతూ రఘురాం ఇంటి ఎదుట మౌన పోరాటానికి దిగింది.

# సా మిల్లు లో అగ్ని ప్రమాదం



ఏలూరు నగరంలోని పెద్ద రైల్వే స్టేషన్ వద్ద ఉన్న వెంకటరమణ సా మిల్లులో మంగళవారం ఉదయం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది పెద్ద మొత్తంలో చెక్కలు కలప అగ్నికి ఆహుతి అయ్యాయి సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపుదల చేశారు పెద్ద మొత్తంలో నిన్న వచ్చిన కలప కూడా అగ్నికి ఆహుతి అయిందని యజమాని చెప్తున్నారు ఆస్తి నష్టం పై పూర్తి అంచనాకు రాలేదు వారి సిబ్బంది ప్రస్తుతానికి మంటలు అదుపు చేశారు

# మాజీ మంత్రి హరీశ్ రావు హౌస్ అరెస్ట్
## పరిగి పర్యటనకు వెళ్లకుండా అడ్డగింత

హైదరాబాద్ మాజీ మంత్రి హరీష్ రావును పోలీసులు హౌస్ అరెస్టు చేసారు. ఇండస్ట్రియల్ పార్క్ బాధిత రైతులను కలిసేందుకు వెళ్లకుండా బీఆర్ఎస్ నేతలపై ఆంక్షలు విధించారు. హరీశ్ రావు నివాసం వద్ద పోలీస్ బలగాలు భారీగా మోహరించాయి. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, పలువురు ఉమ్మడి రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల నేతలను కుడా గృహ నిర్బంధం చేసారు.

# రీ ఎంట్రీకి విజయసాయిరెడ్డి...



నెల్లూరు, ఏప్రిల్ 7, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఒక గందరగోళ పరిస్థితి కనిపిస్తోంది. ముఖ్యంగా రాజధాని ప్రతిపాదన విషయంలో జగన్ చుట్టూ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటివరకు ఆ పార్టీకి టిడిపి, జనసేన బలమైన ప్రత్యర్థులుగా ఉన్నారు. కానీ ఆ జాబితాలో ఇప్పుడు చాలా పార్టీలు వచ్చి చేరుతున్నాయి. చివరకు ఇప్పటివరకు స్నేహంగా వ్యవహరించిన గులాబీ పార్టీ సైతం రూటు మార్చుకున్నట్టు కనిపిస్తోంది. అమరావతి రాజధాని విషయంలో పక్కన ఉన్న తెలంగాణలో సైతం జగన్మోహన్ రెడ్డి పట్ల ప్రతికూలత వస్తోంది. రాజ్యసభలో అమరావతి చట్టబద్ధత బిల్లు పై చర్చ జరిగిన సమయంలో కాంగ్రెస్ సభ్యురాలు రేణుకా చౌదరి మాటలు చూస్తే మాత్రం జగన్ పై వ్యతిరేకత ఎలా ఉందో అర్థమవుతుంది. మరోవైపు అది చాలదన్నట్టు జగన్మోహన్ రెడ్డి మావిగన్ రాజధాని ప్రతిపాదనను సొంత పార్టీ శ్రేణులు వ్యతిరేకిస్తున్నాయి. ఎప్పుడు సోషల్ మీడియాలో జగన్మోహన్ రెడ్డికి మద్దతుగా ప్రచారం చేసేవారు సైతం దిక్కుమాలిన సలహా అంటూ విరుచుకుపడుతున్నారు. మావిగన్ ప్రతిపాదన అనేది జగన్మోహన్ రెడ్డి సొంత నిర్ణయం అని సజ్జల లాంటి వారు మీడియా ముందుకు వచ్చి చెప్తున్నారు.అయితే ఇప్పటివరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో జగన్మోహన్ రెడ్డి  నిర్ణయం ఫైనల్ అన్నట్టు ఉండేది. జగన్ పై ఈగ వాలితే అంతా పడిపోయేవారు. కానీ అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చించే క్రమంలో జగన్మోహన్ రెడ్డిని టార్గెట్ చేసుకున్నాయి వివిధ పార్టీలు. కానీ కనీసం కౌంటర్ ఇవ్వలేకపోయారు ఆ పార్టీ నేతలు. నిండు రాజ్యసభలో జగన్మోహన్ రెడ్డి పై కాంగ్రెస్ ఎంపీలు విరుచుకుపడితే ఏం చేస్తున్నట్టు అని ఆ పార్టీకి గుడ్ బై చెప్పిన ఎంపి విజయసాయిరెడ్డి ప్రశ్నించారు. ఇదేనా మీ సమర్థత అంటూ ప్రశ్నించడం ప్రారంభించారు. ఇక్కడ విజయసాయిరెడ్డి రెండు రకాల లక్ష్యాలను నెరవేర్చుకున్నారు. ఒకటి తనలాంటి వాడు జగన్ వెంట లేకపోవడం లోటు అని సంకేతాలు పంపాడు. కేంద్ర రాజకీయాల్లో వైసీపీకి అత్యవసరంగా ఒక నేత అవసరం అని గుర్తు చేశారు.మరోవైపు కూటమికి వ్యతిరేకంగా ట్వీట్ చేశారు విజయసాయిరెడ్డి. అమరావతి రాజధాని కి చట్టబద్ధత కల్పించడం ఎంత ముఖ్యమో.. రాజధానికి భూములు ఇచ్చిన రైతులకు న్యాయం చేయడం అంతే ముఖ్యం అని హెచ్చరిస్తూ స్పష్టమైన సంకేతాలు పంపగలిగారు. కొత్త రాజధాని ప్రతిపాదన కంటే రైతుల సమస్యలపై వైసీపీ పోరాడితే బాగుంటుందని సూచనలు ఇచ్చారు. అయితే ఇప్పటికీ తాను కూటమికి వ్యతిరేకమని.. అవసరం అనుకుంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చేందుకు సిద్ధమని సంకేతాలు పంపగలరు. ఏడాది కిందట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి, ఆ పార్టీ ద్వారా వచ్చిన రాజ్యసభ పదవికి రాజీనామా చేశారు విజయసాయిరెడ్డి. వ్యవసాయం చేసుకుంటానని చెప్పిన ఆయన తరువాతే ఎందుకో రాజకీయాలు మాట్లాడుతూ వచ్చారు. రాజకీయాలు చేయాలని ఉందని చెప్పుకొచ్చారు. బిజెపిలోకి వెళ్తారని కూడా ప్రచారం జరిగింది. కానీ కూటమి నుంచి అభ్యంతరాలు రావడంతో ఆయన డిఫెన్స్ లో పడిపోయారు. అందుకే జగన్ ఒప్పుకుంటే తిరిగి వైసీపీలో చేరుతానని సంకేతాలు పంపుతున్నారు. కానీ జగన్ అందుకు ఒప్పుకుంటారో? లేదో? చూడాలి.

# సర్వేలతో టెన్షన్.. టెన్షన్...

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7, (న్యూస్ పల్స్) ఏప్రిల్, మే నెలలో నాలుగు రాష్ట్రాల్లో జరిగే ఎన్నికలపై దేశమంతా ఆసక్తిగా ఫోకస్ చేసింది. ఎవరు అధికారంలోకి వస్తున్నారు, ఎవరి ప్రభావం ఎంత అనే డిస్కషన్ జోరుగా సాగుతోంది. ఈ క్రమంలోనే ఆయా రాష్ట్రాల్లో ప్రజల అభిప్రాయాలు క్రమంగా వెలువడుతున్నాయి. పశ్చిమబెంగాల్‌లో టీఎంసీ మరోసారి అధికారంలోకి తీసుకురావాలని మమతా బెనర్జీ కాళ్లకు చక్రాలు కట్టుకొని తిరుగుతున్నారు. ఆమెను ఎలాగైనా అధికారంలో నుంచి దించి కాషాయపు జెండా ఎగరేయాలని బీజేపీ ప్రతి వ్యూహాలతో ప్రయత్నాలు చేస్తోంది. కేరళలో యూడీఎఫ్, ఎల్‌డీఎఫ్ హోరాహోరీగా పోటీపడుతున్నాయి. అస్సాంలో కాంగ్రెస్ బీజేపీ ఢీ కొంటున్నాయి. అన్నింటి కంటే ఎక్కువ ఆసక్తిని కలిగించే ఎన్నికల తమిళనాడు అసెంబ్లీ పోరు. 292 సీట్లు ఉన్న పశ్చిమబెంగాల్‌లో మాట్రిజ్ ఓ సర్వే నిర్వహించింది. ఇందులో ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇక్కడ పోటీ అంచనాలు అందనంతగా ఉంది. తాజా సర్వేలో పార్టీలే షేక్ అయ్యే అభిప్రాయాలు ప్రజలు చెప్పారు. ఈ ఎన్నికల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ 43 శాతం ఓట్లతో 140 నుంచి 160 సీట్లను గెలుచుకోగలదు. ప్రతిపక్ష భారతీయ జనతాపార్టీ 41 శాతం ఓట్లతో 130 నుంచి 150 సీట్లు గెలుచుకుంటుంది. రాష్ట్రంలోని ఇతర పార్టీలు 16 శాతం ఓట్లతో 8 నుంచి 16 సీట్లు గెలుచుకోగలవు. పశ్చిమ బెంగాల్‌లో 148 సీట్లు గెలుచుకున్న పార్టీ అధికారంలోకి వస్తుంది. ఈ అభిప్రాయ సేకరణలో టీఎంసీకి 2 శాతం స్వల్ప ఆధిక్యం ఉన్నప్పటికీ ఈ తేడా చాలా తక్కువగా ఉండటంతో ఎన్నికల చిత్రం ఏ క్షణంలోనైనా మారిపోవచ్చు. మాట్రిజ్, చాణక్య నిర్వహించి ఒక సర్వే ప్రకారం అసోంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి పటిష్టమైన స్థితిలో ఉంటుంది. తిరిగి అధికారంలోకి రావడానికి ఎక్కువ అవకాశాలు కనిపిస్తున్నాయి. మ్యాట్రిక్స్ ప్రకారం బీజేపీ కూటమి 46 శాతం ఓట్లు వస్తే, కాంగ్రెస్ కూటమికి 36 శాతం ఓట్లు వస్తాయి. ఇతరులు 18 శాతం ఓట్లు వస్తాయి. 126 అసెంబ్లీ సీట్లు ఉన్న అస్సాంలో బీజేపీ కూటమికి 92 నుంచి 102 సీట్లు, కాంగ్రెస్ కూటమికి 22 నుంచి 32 సీట్లు, ఇతరులకు 4 నుంచి 7 సీట్లు వస్తాయని అంచనా వేస్తున్నారు. చాణక్య సర్వే ప్రకారం అస్సాంలో బీజేపీ 83 నుంచి 90 సీట్లు, కాంగ్రెస్ కూటమికి 30 నుంచి 36 సీట్లు, ఇతరులు నాలుగు నుంచి ఏడు సీట్లలో గెలుచుకోగలరని చెబుతోంది.

ఇండియా టీవీ ప్రసారమైన మ్యాట్రిజ్ అభిప్రాయం ప్రకారం, ఈసారి తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలల్లో అన్నా డీఎంకే నేతృత్వంలోని ఎన్డీఏ భారీ విజయం సాధించే అవకాశం ఉంది. ఈ అభిప్రాయ సేకరణ ప్రకారం, స్టాలిన్ పార్టీ అయిన డీఎంకే ఎన్నికల్లో 102 నుంచి 115 సీట్లు గెలుచుకోగలదు. బీజేపీ, ఏఐడీఎంకే కలిసి ఉన్న ఎన్డీఏ కూటమి 107 నుంచి 120 సీట్లు గెలుచుకుంటుందని అంచనా. విజయ్ అధ్యక్షత వహించిన టీవీకే ఐదు నుంచి 12 సీట్లు మాత్రమే గెలుచుకోగలదు. ఇతరులు 1 నుంచి ఆరు సీట్లు గెలుచుకుంటారని అంచనాలు చెబుతున్నాయి. ఇండియా టీవీలో ప్రసారమైన మ్యాట్రిజ్ అభిప్రాయ సేకరణ ప్రకారం, కేరళలో అధికారంలో ఉన్న వామపక్ష కూటమి 62 నుంచి 68 సీట్లు గెలుచుకుంటుందని అంచనా వేయగా, కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమి 67 నుంచి 73 సీట్లు గెలుచుకుంటుందని సర్వే చెబుతోంది. 15 శాతం ఓట్లతో ఉన్న బీజేపీ 5 నుంచి 8 సీట్లు గెలుచుకుంటుందని అంచనా వేస్తున్నారు.

ఇతరులు మూడు సీట్లలో విజయం సాధిస్తారని భావిస్తున్నారు.

# మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అరెస్టు

పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డిని  పోలీసులు అరెస్ట్ చేసి, కొడంగల్ నియోజకవర్గం బొంరాస్ పేట్ పోలీస్ స్టేషన్కు తరలించారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటులో 1200 ఎకరాల భూములు కోల్పోతున్న బాధితులకు అండగా నిలిచేందుకు వస్తున్న హరీష్ రావును అడ్డుకునే ప్రయత్నంలో భాగంగానే అరెస్టులు చేస్తున్నారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు.

# పోలీసు స్టేషన్ ముందు రైతుల అందోళన

పరిగి నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పార్క్ పేరిట 1200 ఎకరాల రైతుల భూమిని గుంజుకుంటున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతులు చేస్తున్న ఈ కార్యక్రమానికి పోలీసులు అనుమతి నిరాకరించారు.

తమకు మద్దతుగా హరీష్ రావు వస్తున్నాడని అనుమతి ఇవ్వకుండా రైతులను పరిగి పోలీస్ స్టేషన్లో పెట్టినట్లు రైతులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో పోలీస్ స్టేషన్ ముందు కాళ్లాపూర్ రైతులు, గ్రామస్తుల ఆందోళన కు దిగారు. తమ 1200 ఎకరాలు పోతున్నాయని రైతులు చేస్తున్న రైతుల రిలే నిరవధిక దీక్షకు మద్దతుగా మంగళవారం హరీష్ రావు రానున్న నేపథ్యంలో పర్మిషన్ కోసం పోలీస్టేషన్కు  గ్రామ రైతులు వచ్చారు. వారికి పోలీసులు పర్మిషన్ ను నిరాకరించించారు. శాంతియుతంగా నిరసన తెలిపితే పర్మిషన్ ఎందుకు ఇవ్వరు అంటూ రైతులు నిలదీసారు.

పోలీస్టేషన్ ముందు కాళ్లపూర్ గ్రామస్తులు, రైతులు బైఠాయించారు. కొంతమంది రైతులను గ్రామస్తులను పోలీస్టేషన్ లోనే ఉంచివేసారు. ఈ ఆందోళనలో పోలీస్టేషన్ గేట్ ను పోలీసులు మూసివేయడంతో రైతులు గేటు పైకి ఎక్కి ఆందోళన చేపట్టారు.

# రక్తదాన శిబిరానికి విశేష స్పందన

హైదరాబాద్  రక్తదానం ప్రాణదానంతో సమానమని దిశా లా ఫార్మ్ వ్యవస్థాపకుడు నాగేశ్వర్రావు పూజారి అన్నారు. నిమ్స్ ఆస్పత్రి బ్లడ్ బ్యాంక్ సహకారంతో పంజాగుట్ట ద్వారకాపురి కాలనీలో రక్తదాన శిబిరం నిర్వహించారు. సుమారు 30 మంది రక్తదానం చేశారు. సేకరించిన రక్తాని నిమ్స్ బ్లడ్ బ్యాంక్ కు అందజేశారు. రక్తదానం చేయడానికి స్వచ్ఛందంగా వచ్చిన వారిని నాగేశ్వర రావు  పూజారి అభినందించారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ మూడు నెలకొకసారి రక్తదానం చేయొచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీని యర్ రెసిడెంట్ డా. పుష్పజ, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది. పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# "మేడే"కార్యక్రమం విజయవంతం చేయండి

## ప్రపంచ కార్మిక దినోత్సవం"మే డే"స్ఫూర్తితో కార్మిక వర్గ హక్కుల సాధన కోసం ఉద్యమించాలి.

## సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గురి జాల శ్రీధర్ పిలుపు.

బోయిన్పల్లి : ఈరోజు బోయిన్పల్లి మండలం మాన్వాడ గ్రామంలో హ మాలి కార్మికుల ఆధ్వర్యంలో మే 1న జరిగే ప్రపంచ కార్మిక దినోత్సవం 140,వ, "మే డే"కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయాలని ఈరోజు కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గురిజాల శ్రీధర్ మాట్లాడుతూ 140 సంవత్సరాల క్రితం కార్మిక వర్గం వెట్టి చాకిరి విముక్తి కోసం, కార్మికులకు కనీస హక్కులు ఉండాలని సాగించిన వీరోచిత పోరాటం ద్వారా కార్మిక వర్గానికి కొన్ని హక్కులు వచ్చాయని ఆ పోరాటంలో ఎంతో మంది రక్తం చిందించి ప్రాణాలర్పించడం జరిగిందని ఆ పోరాటంలో అమరులైనటువంటి వారి త్యాగాల గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా ఉన్నటువంటి కార్మిక వర్గం, కష్టజీవులు అందరూ మే 1వ తేదీన కార్మికుల హక్కుల పోరాట దినోత్సవం "మే డే"కార్యక్రమానికి మండలంలో ఉన్న కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరుగుతుంది. కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను పెట్టుబడిదారులకు, వ్యాపారవేత్తలకు అనుకూలంగా కార్మిక వర్గాన్ని మళ్లీ బానిసత్వంలోకి నెట్టే విధంగా కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్



లను తీసుకొచ్చి కార్మిక హక్కులను హరిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చినటువంటి వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత మరియు ఇతర హామీలను అమలు చేయకుండా కార్మిక వర్గానికి నష్టం చేసే విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తుంది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ"మే డే"స్ఫూర్తితో కార్మిక వర్గం తమ హక్కుల సాధన కోసం రాబోయే రోజుల్లో ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునివ్వడం జరుగుతుంది. మే 1వ, తేదీన జరిగే మేడే దినోత్సవం బోయిన్పల్లి మండల కేంద్రంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుంది కాబట్టి, మరి ఇక్కడ ఉన్న ఈ ప్రాంతం వ్యాపారస్తులు, ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరూ తమ వంతు ఆర్థిక, సహాయ సహకారాలు అందించి"మే డే"కార్యక్రమాల విజయవంతంలో భాగస్వాములు కావాలని కార్మిక వర్గానికి బాసటగా నిలవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గురిజాల శ్రీధర్ మరియు హ మాలీ సంఘం అధ్యక్షులు,ఎలాగాంధుల తిరుపతి, రామ్ రెడ్డి, బత్తిని కనకయ్య, కొంపల్లి పవన్, కొంపల్లి వెంకట్, బంధేలా వినోద్, ముత్తైయా, రామిడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాల్పుల విరమణ అడుగులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7, (న్యూస్ పల్స్) అమెరికా మరియు ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలను తగ్గించి, యుద్ధాన్ని నిలిపివేసేందుకు అంతర్జాతీయ స్థాయిలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. గత ఫిబ్రవరి 28 నుండి కొనసాగుతున్న అమెరికా-ఇజ్రాయెల్ మరియు ఇరాన్ యుద్ధానికి తాత్కాలికంగా ముగింపు పలికేందుకు ఒక ముసాయిదా ప్లాన్ సిద్ధమైంది.

దీని ప్రకారం 45 రోజుల పాటు కాల్పుల విరమణ పాటించాలని మధ్యవర్తులు ప్రతిపాదించారు. ఈ గడువులోగా రెండు దేశాలు చర్చలు జరిపి, యుద్ధానికి శాశ్వత ముగింపు పలికేలా ఒక సమగ్ర ఒప్పందానికి రావాలనేది ఈ ప్లాన్ ముఖ్య ఉద్దేశ్యం.ప్రపంచ చమురు రవాణాలో అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిని తక్షణమే తెరవాలని ఈ ప్రతిపాదనలో సూచించారు. ఇరాన్ ఈ జలసంధిని మూసివేయడంతో గ్లోబల్ మార్కెట్‌లో చమురు ధరలు ఆకాశాన్ని తాకాయి. అయితే, దీనిని తెరవాలంటే అమెరికా తన ఆంక్షలను సడలించాలని, కేవలం తాత్కాలిక కాల్పుల విరమణ కోసం జలసంధిని తెరవలేమని ఇరాన్ స్పష్టం చేస్తోంది. ఈ సంక్షోభాన్ని పరిష్కరించేందుకు పాకిస్థాన్, ఈజిప్ట్ , తుర్కియే దేశాలు చురుగ్గా వ్యవహరిస్తున్నాయి. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ ఆసిమ్ మునీర్ నేతృత్వంలో ఈ చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. అమెరికా ప్రతినిధి స్టీవ్ విట్‌కాఫ్ , ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ మధ్య ఈ మూడు దేశాలు రాయబారం నడుపుతున్నాయి. ఇస్లామాబాద్ అకార్డ్ పేరుతో ఈ ఒప్పందాన్ని ఖరారు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. హర్మూజ్ జలసంధిని తెరవకపోతే ఇరాన్‌లోని కీలక మౌలిక సదుపాయాలు, విద్యుత్ కేంద్రాలు, వంతెనలపై భారీ దాడులు చేస్తామని హెచ్చరించారు.

అయితే, చర్చలు సఫలమయ్యే అవకాశాలు ఉన్నాయని, సోమవారం నాటికి ఒక నిర్ణయం వచ్చే అవకాశం ఉందని ట్రంప్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఒప్పందం గనుక కుదిరితే, గత ఆరు వారాలుగా ప్రపంచాన్ని వణికిస్తున్న యుద్ధం ఆగిపోయి, చమురు సరఫరా యథాతథ స్థితికి చేరే అవకాశం ఉంది. ప్రస్తుతానికి ఇరాన్ ఈ జలసంధి గుండా కేవలం కొన్ని ఎంపిక చేసిన దేశాల నౌకలను మాత్రమే అనుమతిస్తోంది. దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా చమురు సరఫరాకు ఆటంకం కలుగుతోంది. అయితే, మధ్యవర్తుల ప్రతిపాదన ప్రకారం, యుద్ధం ముగిసేలోపు ఇరాన్ ఈ జలసంధిని పూర్తిగా తెరవాల్సి ఉంటుంది. దీనికి ప్రతిగా అమెరికా తన దాడులను నిలిపివేసి, శాంతి చర్చలకు మొగ్గ చూపాలని సూచించారు.ఈ చర్చల్లో పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్ అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆయన ఆదివారం రాత్రంతా అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్, చర్చల ప్రతినిధి స్టీవ్ విట్‌కాఫ్, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీలతో ఫోన్లో సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. అమెరికా పంపిన 15 అంశాల శాంతి ప్రణాళికను కూడా పాకిస్థాన్ ఇరాన్‌కు చేరవేసింది. అయితే, అమెరికా డిమాండ్లు చాలా కఠినంగా ఉన్నాయని ఇరాన్ ప్రాథమికంగా పెదవి విరిచింది.ట్రంప్ హెచ్చరికలపై ఇరాన్ విదేశాంగ శాఖ స్పందిస్తూ.. అల్టిమేటంలు, యుద్ధ నేరాలకు పాల్పడతామనే బెదిరింపుల మధ్య చర్చలు జరపడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. గత కొద్ది రోజులుగా ఇజ్రాయెల్, అమెరికా జరిపిన దాడుల్లో ఇరాన్‌లోని యూనివర్సిటీలు, ఆసుపత్రులు, చమురు కేంద్రాలు దెబ్బతిన్నాయని, దీనికి పరిహారం చెల్లిస్తేనే జలసంధిని తెరుస్తామని కొందరు ఇరాన్ అధికారులు వాదిస్తున్నారు. అలాగే, గాజా లేదా లెబనాన్ తరహాలో పేరుకు కాల్పుల విరమణ ఉండి, అమెరికా ఎప్పుడు పడితే అప్పుడు దాడులు చేస్తుందనే భయం కూడా ఇరాన్‌లో నెలకొంది.ఇప్పటివరకు జరిగిన అమెరికా-ఇజ్రాయెల్ , ఇరాన్ యుద్ధంలో ఇరాన్‌లో 2,000 మందికి పైగా మరణించారు. లెబనాన్‌లో 1,500 మంది, ఇరాక్ , గల్ఫ్ దేశాల్లో వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. అమెరికా కూడా 13 మంది సైనికులను కోల్పోయింది. ట్రంప్ విధించిన గడువు లోపు మధ్యవర్తుల ప్రయత్నాలు సఫలమైతేనే ప్రపంచం మరో పెను విపత్తు నుంచి తప్పుకునే అవకాశం ఉంటుంది.

# డీజీపీ కాన్వాయ్ ట్రయల్ రన్

## రెండు పోలీసు వాహానాల ఢీ..తప్పిన ప్రమాదం

ములుగు ఏజెన్సీలో డీజీపీ కాన్వాయ్ ట్రయల్ రన్ లో  పోలీసులకు  ప్రమాదం తప్పింది. ములుగు జిల్లా వెంకటాపురం మండలం శివారులో 10 మంది పోలీసులకు  ప్రమాదం తప్పింది. ట్రయల్ రన్ లో భాగంగా ముందు వెళ్తున్న వాహనాన్ని వెనక నుండి అతివేగంగా వచ్చిన పోలీసు వాహనం ఢీ కొట్టడంతో ప్రమాదం జరిగింది.  ఘటనలో ట్రయల్ రన్ వాహనాలు. దెబ్బతిన్నాయి. . ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

## ఆపరేషన్ సింధూర్ 2.0

శ్రీనగర్, ఏప్రిల్ 7, (న్యూస్ పల్స్) ఒకవైపు పశ్చిమాసియా యుద్ధం.. ఇంకోవైపు పాకిస్తాన్లో ఆర్థిక సంక్షోభం.. ఇంకోవైపు ఆఫ్ఘనిస్తాన్‌తో యుద్ధం.. మరోవైపు సౌదీ అరేబియా, చైనా బకాయిల ఒత్తిడి.. చివరకు అంతర్గతంగా ఖైబర్ ఫఖ్తూఖ్వా, బలూచిస్తాన్‌లో తిరుగుబాట్లతో మన దాయాది దేశం పాకిస్తాన్ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. సౌదీ అరేబియా 6.3 బిలియన్ డాలర్ల రుణం తిరిగి చెల్లించాలని డిమాండ్ చేయడం, చైనా 220 మిలియన్ డాలర్ల బకాయిలు డిమాండ్ చేయడంతో ఒత్తిడి పెరిగింది. విదేశీ మారకాల రిజర్వులు 9 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. ద్రవ్యోల్బణం రికార్డు స్థాయిలో 38 శాతానికి చేరింది. మొత్తంగా పాకిస్తాన్ దివాళా తీసే పరిస్థితిలో ఉంది. దీనిని తమక అవకాశంగా మలుచుకోవాలని భారత్ భావిస్తోంది. ఉగ్రవాదాన్ని పోషిస్తూ భారత్ కంట్లో నలుసులా మారిన పాకిస్తాన్‌ను మరోసారి దెబ్బకొట్టేందుకు ఇదే అనువైన సమయమని భావిస్తోంది.రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ త్రివిధ దళాధిపతులతో వరుస భేటీలు నిర్వహించడం, పాకిస్తాన్‌కు గట్టి వార్నింగ్ ఇవ్వడం ఈ ఊహాగానాలకు బలం చేకూరుస్తున్నాయి. 2025లో జరిగిన ఆపరేషన్ సింధూర్ తర్వాత, మరోసారి సైనిక చర్యకు సిద్ధమవుతోందా అనే చర్చ సాగుతోంది. పాకిస్తాన్ సైనిక సలహాదారులను బహిష్కరించడం, దౌత్య సంబంధాలు తెంచుకోవడం వంటి చర్యలు ఇందుకు నిదర్శనం.భారత్ అనేక రాష్ట్రాల్లో మాక్ డ్రిల్స్ నిర్వహిస్తోంది. పంజాబ్, రాజస్థాన్, గుజరాత్ సరిహద్దు ప్రాంతాల్లో ఈ అభ్యాసాలు జరుగుతున్నాయి. ప్రజలకు 3 నెలల రేషన్ సరఫరా చేయడం, యుద్ధం వస్తే ఇబ్బంది పడకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవడం గమనార్హం. ఇది యుద్ధ సిద్ధతలో భాగమేనా అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది.2025 మే 7న భారత్ ఆపరేషన్ సిందూర్ పేరిట పాకిస్తాన్‌పై క్షిపణి దాడులు చేసింది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతికారంగా 26 మంది పౌరుల హత్యకు బాధ్యులైన ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఇప్పుడు ఆపరేషన్ సింధూర్ 2.0తో మరింత విస్తృత దాడులు చేయడానికి సిద్ధమవుతోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.పాకిస్తాన్ సైన్యాధ్యక్షుడు అసీఫ్ మునీర్, "భారత్ ప్రతీకార చర్యలకు దిగితే దీటుగా బదులిస్తామని" మేకపోతు గాంభీర్యం ప్రదర్శించారు. కానీ వాస్తవ పరిస్థితి వేరు. ఆర్థిక సంక్షోభం, అంతర్గత కలహాలు (బలూచిస్తాన్, ఖైబర్ పఖ్తూన్ఖ్వా), దౌత్య ఏకాంతం (విదేశీ ఎంబసీలు మూతపడటం)తో పాక్ సైనిక చర్యకు సిద్ధంగా లేదుభారత్ పాకిస్తాన్‌పై మరోసారి దాడి చేసే అవకాశం ఉంది. కానీ ఇది పూర్తిస్థాయి యుద్ధంగా మారదు. ఆపరేషన్ సిందూర్ 2.0 పేరిట ఉగ్రవాద స్థావరాలపై క్షిపణి దాడులు, ఎయిర్ స్ట్రైక్స్ జరిగే అవకాశం ఎక్కువ. పాక్ ఆర్థిక సంక్షోభం, అంతర్జాతీయ ఒత్తిళ్లను అవకాశంగా మలుచుకుని, భారత్ తన సైనిక సామర్థ్యాన్ని చాటుకోవాలని భావిస్తోంది.

# ట్రెండింగ్ లో మావిగన్...

విజయవాడ, ఏప్రిల్ 7, సోషల్ మీడియాలో ప్రతీ రోజూ చాలా ట్రెండ్ అవుతుంటాయి. అలా ఫేమస్ అయిన పదాలు, క్రైమ్ స్టోరీస్, రియల్ సంఘటనలను మూవీస్‌గా తెరకెక్కించడం మనం చూశాం. కొన్నింటిని సాంగ్ లిరిక్స్‌లోనూ వాడుతుంటారు. గతంలో చాలా వరకూ అలాంటి ట్రెండింగ్ వర్డ్స్ సినిమాలుగా వచ్చాయి. తాజాగా అలాంటి రీసెంట్ వర్డ్‌ను మూవీ టైటిల్‌గా రిజిస్టర్ చే?యించినట్లు ప్రచారం సాగుతోంది. రెండు రోజులుగా ఏ నోట విన్నా, సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా మావిగన్ పేరే వినిపిస్తోంది. ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ తాజా ప్రెస్ మీట్‌లో ఈ కొత్త పదాన్ని ఇంట్రడ్యూస్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో అమరావతిని శాశ్వత రాజధానిగా చట్టబద్ధత కల్పించిన సందర్భంగా... ఆయన ప్రెస్ మీట్ పెట్టారు. ఈ బిల్లును వైసీపీ ఎంపీలు వ్యతిరేకించారు. ఈ క్రమంలో జగన్ ప్రెస్ మీట్‌లో మచిలీపట్నం - విజయవాడ - గుంటూరు ప్రాంతాలను కలుపుతూ రాజధాని ఏర్పాటు చేయాలంటూ కొత్త ప్రతిపాదన తెరపైకి తెచ్చారు. మచిలీపట్నంలో ఓం, విజయవాడలో ఎఎ, గుంటూరులో ఉజఔను తీసుకుని ఓంఎఎఉజఔ అని పేరు పెట్టాలని సూచించారు. ఈ పేరు నచ్చకపోతే అమరావతి పేరుతోనే ఆ ప్రాంతాన్ని కాపిటల్‌గా చేయాలని అన్నారు. దీంతో ఆ పేరు మార్మోగుతోంది. మావిగన్ ప్రతిపాదనపై జగన్ సపోర్టర్స్ ఆయనకు మద్దతుగా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతుంటే... కొందరు వైసీపీ అధినేతపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఆ పార్టీ నేతలు సైతం భవిష్యత్తులో మావిగన్ రాజధాని అవుతుందంటూ కామెంట్స్ చేస్తున్నారు. అలా ఈ పదం వైరల్ అయ్యింది. ఈ క్రమంలో పేరుతో టాలీవుడ్ ప్రొడ్యూసర్ ఫిలిం ఛాంబర్‌లో టైటిల్ రిజిస్టర్ చేయించినట్లు తెలుస్తోంది. భవిష్యత్తులో ఈ పేరుతో మూవీ తీయబోతున్నారంటూ ప్రచారం సాగుతోంది. ఇందులో నిజా నిజాలు తెలియాల్సి ఉంది. మరి పేరుతో ఎలాంటి జానర్ మూవీ తీస్తారో అంటూ కొందరు ప్రశ్నిస్తున్నారు. పొలిటికల్ జానర్ అయితే బెటర్ అంటూ సలహాలు ఇస్తున్నారు.

సజ్జలకు తగ్గుతున్న ప్రాధాన్యం..

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మావిగన్ రాజధాని ప్రతిపాదన కుదిపేస్తోంది. ముఖ్యంగా ఈ ప్రతిపాదన వెనుక సలహాదారులు ఉన్నారు అన్నది అనుమానం. అయితే అది ఎవరన్నది మాత్రం తెలియడం లేదు. కానీ సజ్జల రామకృష్ణారెడ్డి లాంటివారు అది పూర్తిగా జగన్మోహన్ రెడ్డి ఐడియా అని మీడియా ముందుకు వచ్చి చెప్పారు. అయితే సజ్జల ప్రత్యేకంగా చెప్పడం వెనుక వ్యూహం ఉన్నట్లు తెలుస్తోంది. గత కొద్దిరోజులుగా తాడేపల్లి కార్యాలయంలో జరిగిన పరిణామాల క్రమంలోనే ఆయన మీడియా ముందుకు వచ్చి మాట్లాడాల్సి వచ్చింది. సజ్జల వర్సెస్ చెవిరెడ్డి యుద్ధం ఈ వ్యవహారంతో పతాక స్థాయికి చేరినట్లు వైసీపీలోనే ప్రచారం నడుస్తోంది. ఈ వింతైన పేరు, ప్రతిపాదన వెనుక చెవిరెడ్డి వ్యూహం ఉందనే ప్రచారం జరగడంతో.. మావిగన్ నెపం తన పైకి రాకుండా సజ్జల రామకృష్ణారెడ్డి జాగ్రత్త పడినట్లు కనిపిస్తున్నారు. ప్రతిపాదన అనేది ఇప్పుడు చేసేది కాదు. చంద్రబాబు అమరావతి ప్రతిపాదన చేసినప్పుడే జగన్మోహన్ రెడ్డి ఈ సూచన చేసి ఉంటే చాలా బాగుండేది. ఒకవైపు అమరావతి నిర్మాణం కొనసాగుతోంది. దానిని నిలిపివేసి జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానులు తెచ్చారు. అమరావతి పనులను అడ్డుకొని దానిని ఒక స్మశానంతో పోల్చారు.

కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి పనులు పునః ప్రారంభం అయ్యాయి. ఇటువంటి సమయంలో జగన్ మావిగన్ ప్రతిపాదన ఫెయిల్యూర్ గా కనిపిస్తోంది. సోషల్ మీడియాలో విపరీతమైన ట్రోల్స్, ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకత చూసి వైసిపి లోని ముఖ్య నేతలు అంతా ఒక్కసారిగా సైలెంట్ అయ్యారు. ప్రెస్ మీట్ లు పెట్టి ఈ వింత పేరును సమర్థిస్తే ప్రజల నుంచి వ్యతిరేకత తప్పదు అని భయపడ్డారు. అందుకే అంబటి రాంబాబు, కాసు మహేష్ రెడ్డి లాంటి ఒకరిద్దరు మాత్రమే దీనిపై మాట్లాడారు. మరోవైపు సజ్జల చుట్టూ ఆరోపణలు రావడం, ఆయన ఇటువంటి చచ్చు సలహాలు ఇస్తారని సొంతవారే అనుమానించడంతో మీడియా ముందుకు వచ్చారు. మావిగన్ అనేది ఎవరి సలహా కాదు అని.. అది జగన్మోహన్ రెడ్డి స్వయం నిర్ణయం అని సత్తి చెప్పే ప్రయత్నం చేశారు. మరోవైపు ఈ మావిగన్ సలహా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిది అని వైసిపి వర్గాలు భావిస్తున్నాయి. గత కొంతకాలంగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తాడేపల్లి ప్యాలెస్ లో కీలకం అవుతూ వస్తున్నారు. ఆయనే ఈ రాజధాని ప్రతిపాదనను నూరిపోసారని తెలుస్తోంది. అయితే ఇప్పుడు పార్టీకి డ్యామేజ్ జరుగుతుండడం.. స్వయంగా పార్టీ శ్రేణులే వ్యతిరేకిస్తుండడంతో సజ్జల దానిని రెట్టింపు చేయాలనుకున్నారు. అందుకే ఈ క్రెడిట్ మొత్తం జగన్మోహన్ రెడ్డి ఖాతాలో వేశారు. పరోక్షంగా తన ప్రమేయం లేదని సంకేతాలు ఇచ్చి.. ఇదంతా చేసింది చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అని అనుమానం రేగేలా మాట్లాడారు. ఇటీవల సజ్జల రామకృష్ణారెడ్డి ప్రాధాన్యతను తగ్గించాలని కొన్ని రకాల ప్రయత్నాలు జరుగుతున్నట్లు తాడేపల్లిలో టాక్ వినిపిస్తోంది. సజ్జలను పార్టీ నుంచి సాగనంపేందుకు వైసిపి లోని ఒక బలమైన వర్గం ప్రయత్నిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. వచ్చే రెండు మూడు నెలల్లో పార్టీలో సంచలనాత్మక మార్పులు ఉంటాయన్న ప్రచారం జరుగుతోంది. కొందరు నేతలను జగన్మోహన్ రెడ్డి దూరం పెడతారని కూడా టాక్ నడుస్తోంది. చుట్టూ కోటరితో పార్టీకి డ్యామేజ్ జరుగుతోందని.. ఇలా అయితే పార్టీలో కొనసాగడం కష్టమని సీనియర్లు కొందరు అల్టిమేట్ ఇచ్చినట్లు సమాచారం. అయితే ఇప్పటివరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో జగన్మోహన్ రెడ్డి సలహాదారులే పవర్ఫుల్. రాజశేఖర్ రెడ్డి సమకాలీకులు సైతం ఆ జిల్లాల వరకే ఉండేవారు. సలహాదారులు మాత్రం జగన్ తర్వాత అన్నట్టు పరిస్థితి ఉండేది. అయితే ఇప్పుడు ఆ సలహాదారుల మధ్య విభేదాలు తలెత్తాయి. ఇదే అదునుగా సీనియర్లు జగన్మోహన్ రెడ్డికి తేల్చి చెబుతున్నారు. వారు పార్టీలో ఉంటే కొనసాగలేమని తేల్చి చెప్పినట్లు బయట ప్రచారం నడుస్తోంది.

మొత్తానికి అయితే ఒకటి రెండు నెలల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో సంచలనాలు నమోదయ్యే అవకాశం ఉంది.

# 10 నుంచి భానుడి అసలైన భగభగలు



హైదరాబాద్, ఏప్రిల్ 7, రాష్ట్రంలో రానున్న రోజుల్లో ఎండలు దంచనున్నట్లు వాతావరణ నిపుణులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఈనెల 10 నుంచి భానుడి అసలైన భగభగలు ఉంటాయని అంచనా వేస్తున్నారు. కొన్ని జిల్లాల్లో గరిష్ఠంగా 43 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని పేర్కొంటున్నారు. మరీ ముఖ్యంగా ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాలపై భానుడు ఉగ్రరూపం చూపనున్నాడని.. ఆయా జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ఎండాకాలం మొదలైన తర్వాత ఆకస్మిక వర్షాలు కురుస్తుండటం చూస్తూనే ఉన్నాం. అదే సమయంలో భానుడి భగభగలు కూడా నమోదు అవుతున్నాయి. వడగండ్ల వానలతోపాటు.. ఎండలు కూడా భారీగానే ఉంటున్నాయి. ఈ క్రమంలోనే పూర్తి స్థాయి వేసవి కాలం.. ఏప్రిల్ 10వ తేదీ నుంచి ప్రారంభం అవుతుందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. గత కొన్ని రోజులుగా అక్కడక్కడా వర్షాలు కురిసి వాతావరణం కాస్త ప్రశాంతంగా ఉన్నప్పటికీ.. ఏప్రిల్ 10వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఎండలు మండిపోనున్నాయని హెచ్చరిస్తున్నారు. రానున్న 10 రోజుల్లో తెలంగాణలో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 డిగ్రీల నుంచి 4 డిగ్రీలు అధికంగా నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని పేర్కొంటున్నారు. ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాలపై భానుడి ప్రతాపం మరింత ఎక్కువగా ఉండనున్నట్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఉమ్మడి కరీంనగర్, వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల్లోని ప్రజలు ఎండల పట్ల అలర్ట్‌గా ఉండాలని వాతావరణ నిపుణులు సూచిస్తున్నారు. మరీ ముఖ్యంగా సింగరేణి ప్రాంతాల్లో ఎండలు భీకరంగా ఉండనున్నాయని పేర్కొంటున్నారు. ఉష్ణోగ్రతలు కూడా 41 డిగ్రీల సెల్సియస్ నుంచి 43 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఇక హైదరాబాద్‌లో కూడా భానుడి ప్రభావం అధికంగానే ఉండనున్నట్లు తెలిపారు. హీట్ ఐలాండ్ ప్రభావంతో హైదరాబాద్‌లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల మార్కును చేరుకోనున్నట్లు అంచనా వేస్తున్నారు. తీవ్రమైన వేడి కారణంగా స్థానికంగా ఏర్పడే అల్పపీడన ద్రోణుల కారణంగా.. అక్కడక్కడా ఉరుములతో కూడిన వడగళ్ల వానలు కూడా కురిసే అవకాశం ఉందని చెబుతున్నారు. అయితే ఆ వర్షాలు కాస్త ఉపశమనాన్ని కలిగిస్తాయని.. భూమిలో వేడి పెరగడం వల్ల వర్షం పడిన తర్వాత మరింత ఉక్కపోత ఎక్కువయ్యే ప్రమాదం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. మరోవైపు.. ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉరుములు, మెరుపులతో గాలివాన బీభత్సం సృష్టించింది. కామారెడ్డి, ఆసిఫాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో వర్షాలకు రైతులకు చేతికొచ్చిన తీవ్ర నష్టం వాటిల్లింది. మంగళవారం రోజున ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలలో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అంచనా వేసింది.

# తెలంగాణలో హెల్త్ ఏటీఎంలు

హైదరాబాద్, ఏప్రిల్ 7, తెలంగాణ ప్రజలకు రేవంత్ సర్కార్ శుభవార్త తెలిపింది. ఆరోగ్య సేవలను మెరుగపర్చేందుకు ప్రభుత్వ ఆస్పత్రుల్లో అత్యాధునిక సదుపాయాలు తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తోంది. అందులో భాగంగా టెక్నాలజీతో కూడుకున్న హెల్త్ ఏటీఎంలను తీసుకురావాలని యోచిస్తోంది. ఇప్పటికే పైలట్ ప్రాజెక్టుగా కొన్ని ఆస్పత్రుల్లో తీసుకురాగా.. ఇవి విజయవంతమయ్యాయి. దీంతో మరిన్ని ఆస్పత్రుల్లో వీటిని ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతోంది. ఔట్ పేషెంట్లు ఎక్కువగా ఉండే హాస్పిటల్స్‌లో వీటిని నెలకొల్పనుంది. హెల్త్ ఏటీఎంలుగా పిలుస్తున్న ర్యాపిడ్ డయాగ్నస్టిక్ టెస్టింగ్ మెషీన్లను త్వరలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుతం కింగ్ కోఠి జిల్లా హాస్పిటల్, మలక్ పేట్ ఏరియా ఆస్పత్రుల్లో హెల్త్ ఏటీఎంలను ఏర్పాటు చేశారు. ప్రయోగాత్మకంగా వీటిని ఏర్పాటు చేసి పరీక్షించారు. ఇవి పూర్తిగా విజయవంతం అయ్యాయి. రోగ నిర్ధారణలో ఇవి ఖచ్చితత్వాన్ని చూపిస్తున్నాయి. ఈ హెల్త్ ఏటీఎంలలో పరీక్షలు చేయించుకున్న రోగుల నమూనాలను టీ డయాగ్నోస్టిక్ కేంద్రాలకు పంపారు. ఇక ప్రైవేట్ డయాగ్నోస్టిక్ సెంటర్లలో కూడా పరీక్షలు నిర్వహించారు. హెల్త్ ఏటీఎంలలో వచ్చిన రిజల్ట్స్.. వీటిల్లోనే అలాగే వచ్చాయి. ఫలితాలు సరిపోవడంతో హెల్త్ ఏటీఎంల పనితీరు బాగుందనే అంచనా అధికారులు వచ్చారు. దీంతో మరిన్ని ప్రభుత్వ దవాఖానాల్లో వీటిని ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు. ఇప్పటికే వీటిపై ప్రభుత్వానికి ఒక నివేదికను అధికారులు సమర్పించారు. రోగుల రద్దీ ఎక్కువగా ఉంటే హాస్పిటల్స్‌లో వీటిని ఏర్పాటు చేయడం వల్ల ఆరోగ్య సేవలు వేగంగా అందించవచ్చుఈ హెల్త్ ఏటీఎంలు కొన్ని నిమిషాల వ్యవధిలోనే 132 రకాల టెస్టులు ఆటోమేటిక్‌గా చేస్తాయి. డాక్టర్‌తో సంబంధం లేకుండా ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు అన్నీ పూర్తి చేస్తాయి. అత్యాధునిక ఇంటిగ్రేటెడ్ వైద్య పరికాలతో పనిచేసే ఈ ఏటీఎంలు.. రోగి బాడీని స్కాన్ చేసి బీపీ, రక్తంలో ఆక్సిజన్ స్థాయి. బరువు, ఎత్తు, బాడీ టెంపరేచర్ వంటి వాటిని వేగంగా కొలుస్తాయి. ఇక డెంగ్యూ, మలేరియా. యూరిన్, కొలెస్ట్రాల్, ఈసీజీ, షుగర్, హెచ్ఐడీ వంటి ర్యాపిడ్ టెస్టులు వేగంగా చేస్తాయి. ఇక రోగి డిజిటల్ హెల్త్ రికార్డ్ తయారుచేసి భద్రపరుస్తుంది. ఇక టెస్టులు పూర్తయిన తర్వాత దీని ద్వారానే డాక్టర్‌తో మాట్లాడుకోవచ్చు. ఓ ప్రైవేట్ సంస్థ ఈ యంత్రాలను అభివృద్ధి చేయగా.. రెండు నెలల పాటు పరీక్షించారు. వీటి వల్ల ప్రభుత్వ ఆస్పత్రుల్లో వేగంగా రోగులకు సేవలు అందుతున్నాయి. డాక్టర్ల కోసం వెయిట్ చేసే పని తప్పుతుంది. ఇలా వీటి వల్ల అనేక లాభాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

# గడ్డివాము దగ్ధం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

మహబూబాబాద్ గూడూరు మండలం వాగ్య తండాలో మంగళవారం తెల్లవారుజామున ఉద్రిక్తత నెలకొంది. ఏడేళ్లు ప్రేమించి మోసం చేశాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రియుడు తేజావత్ రఘురాం ఇంటి తాళం పగలగొట్టి, ఇంట్లోని బట్టలను రోడ్డుపై విసిరేసి, గడ్డివామును దగ్ధం చేశారు. అయితే, ఈ విధ్వంసం చేసింది ఎవరు, న్యాయం కోసం పోరాడుతున్న ప్రియురాలేనా లేక మరెవరైనా ఉన్నారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# కార్పొరేట్ స్కూల్స్ కు దీటుగా సర్కారీ స్కూల్

## అడ్మిషన్ల కోసం ఎగబడిన పేరెంట్స్

నల్గొండ, ఏప్రిల్ 7, ల్గొండ జిల్లా కేంద్రంలోని బొట్టుగూడ కోమటిరెడ్డి ప్రతీక్ ఉన్నత పాఠశాలలో అడ్మిషన్ల కోసం తల్లిదండ్రులు ఎగబడుతున్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సొంత నిధులతో కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేసిన ఈ పాఠశాలలో స్మార్ట్ క్లాసులు, ఏఐ బోధన, డిజిటల్ ల్యాబ్స్ వంటి అత్యాధునిక వసతులు ఉండటంతో ప్రైవేట్ స్కూళ్లను వదిలి ఇక్కడ చేర్పించేందుకు పిల్లల తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారు. సీట్లు పరిమితంగా ఉండటంతో అడ్మిషన్ల కోసం భారీగా రద్దీ నెలకొంది. ఉదయం నుంచే స్కూల్ గేటు మందు క్యూలైన్లలో వేచి ఉంటున్నారు. గవర్నమెంట్ స్కూల్స్ అంటే శిథిలావస్థలో ఉన్న భవనాలు, అరకొర వసతులు అనే ముద్ర ఇప్పటికీ ఉంది. ప్రస్తుత కాలంలో చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ స్కూళ్లలో చదివించేందుకు ఇష్టపడటం లేదు. అప్పు చేసైనా సరే.. ప్రైవేటు స్కూళ్లకు పంపించాలనే ఆలోచనలో తల్లిదండ్రులు ఉంటున్నారు. కానీ నల్గొండలోని ఓ గవర్నమెంట్ స్కూల్ మాత్రం అందుకు భిన్నం. బొట్టుగూడ కోమటిరెడ్డి ప్రతీక్ మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పేరెంట్స్ అభిప్రాయాన్ని పూర్తిగా చెరిపివేసింది. ఈ స్కూల్‌లో అడ్మిషన్ కోసం విపరీతమైన పోటీ ఉంటుంది. ప్రస్తుతం ఈ పాఠశాలలో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం కాగా.. ఒక సీటు సంపాదించడం కోసం తల్లిదండ్రులు పడుతున్న తాపత్రయం చూస్తుంటే కార్పొరేట్ స్కూళ్లు కూడా దిగదుడుపే అనిపిస్తోంది. ఇవాళ తెల్లవారుజాము నుంచే స్కూల్ గేటు ముందు తల్లిదండ్రులు, విద్యార్థులు భారీ క్యూ లైన్లలో వేచి చూడటం ఇక్కడి విద్యా ప్రమాణాలకు నిదర్శనంగా నిలుస్తోంది. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన కుమారుడి జ్ఞాపకార్థం ఈ పాఠశాలను సొంత నిధులతో అత్యంత ఆధునికంగా తీర్చిదిద్దారు. కేవలం భవన నిర్మాణమే కాకుండా, విద్యాబోధనలో కూడా విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. ఇక్కడ విద్యార్థులకు స్మార్ట్ క్లాస్ రూమ్‌లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత బోధన, అత్యాధునిక డిజిటల్ ల్యాబ్స్ అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వ ఉపాధ్యాయుల అనుభవజ్ఞులైన బోధనతో పాటు, అధునాతన సాంకేతికత తోడవడంతో విద్యార్థుల భవిష్యత్తుకు ఇక్కడ బలమైన పునాది పడుతోందని తల్లిదండ్రులు భావిస్తున్నారు. చదువుతో పాటు విద్యార్థుల శారీరక దృఢత్వం కోసం విశాలమైన క్రీడా మైదానాన్ని కూడా ఏర్పాటు చేశారు. అలాగే, పోషకాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం నాణ్యంగా ఉండటంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ఇక్కడ చేర్పించేందుకు పోటీ పడుతున్నారు. నల్గొండ జిల్లా నుంచే కాకుండా చుట్టుపక్కల జిల్లాల నుంచి కూడా దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. ఇది కేవలం ప్రభుత్వ పాఠశాల కాదని.... కార్పొరేట్ స్థాయికి దీటైన ఒక విశ్వవిద్యాలయంలా ఉందని క్యూలో నిలబడిన ఒక తండ్రి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సీట్లు పరిమితంగా ఉండటం, డిమాండ్ విపరీతంగా పెరగడంతో పాఠశాల యాజమాన్యానికి అడ్మిషన్ల నిర్వహణ పెద్ద సవాలుగా మారింది. మంత్రి విజన్, అధికారుల పర్యవేక్షణ, ఉపాధ్యాయులకృషి వెరసి ఈ పాఠశాల నేడు ఒక కార్పొరేట్ స్కూల్‌గా నిలిచింది. ప్రభుత్వ విద్యపై ప్రజల్లో నమ్మకం పెంచడమే కాకుండా.. విద్యా విప్లవానికి నల్గొండలోని కోమటిరెడ్డి ప్రతీక్ మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల సాక్షిగా నిలుస్తోందని విద్యావేత్తలు ప్రశంసిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలను తలుచుకుంటే భయపడే రోజులు పోయి.. గర్వంగా చేర్పించే రోజులు వచ్చాయని అంటున్నారు.

# మేలో విస్తరణ పక్కా

హైదరాబాద్, ఏప్రిల్ 7, తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం అందరి దృష్టి కేబినెట్ విస్తరణ అంశంపైనే కేంద్రీకృతమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మంత్రివర్గంలో ఖాళీలను ఎప్పుడు భర్తీ చేస్తారు, ఎవరికి ఉద్వాసన పలుకుతారు అనే అంశంపై రాష్ట్రవ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుతం కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల ఎన్నికల ప్రక్రియ కొనసాగుతుండటంతో ఈ కసరత్తు మే నెల వరకు వాయిదా పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ అధిష్టానం మొత్తం ఈ ఎన్నికలపైనే దృష్టి సారించడంతో తెలంగాణలో మార్పులకు ముహూర్తం ప్రస్తుతానికి దూరమైంది.

అధిష్టానం ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్రానికి చెందిన పలువురు మంత్రులు ప్రస్తుతం కేరళ సహా ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో నిమగ్నమయ్యారు. ఈ కీలక సమయంలో కేబినెట్ విస్తరణ చేపడితే పార్టీలో అంతర్గత విభేదాలు తలెత్తి ఎన్నికల వ్యూహాలపై ప్రభావం పడుతుందని హైకమాండ్ భావిస్తోంది. ఎన్నికల ప్రక్రియ ముగిసి ఫలితాలు వెలువడిన తర్వాతే తెలంగాణలో పూర్తిస్థాయి మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ ఉంటుందని ముఖ్యమంత్రి స్వయంగా స్పష్టం చేయడంతో ఆశావహులు తమ ప్రయత్నాలను తాత్కాలికంగా నెమ్మదించారు. ఈసారి విస్తరణ కేవలం ఖాళీగా ఉన్న ఆరు స్థానాల భర్తీకే పరిమితం కాకుండా ఒక భారీ ప్రక్షాళన దిశగా సాగనుంది. మంత్రుల గత ఏడాది కాలం పనితీరుపై ముఖ్యమంత్రి ఇప్పటికే ఒక ప్రోగ్రెస్ రిపోర్ట్ సిద్ధం చేసినట్లు సమాచారం. శాఖల వారీగా సాధించిన పురోగతి, ప్రజల్లో ఉన్న వ్యతిరేకత, మంత్రులపై వస్తున్న ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని ఇద్దరు లేదా ముగ్గురు పాత వారిని తప్పించే అవకాశం ఉంది. పనితీరు సరిగ్గా లేని వారి స్థానంలో కొత్త రక్తానికి అవకాశం ఇచ్చి పాలనలో వేగం పెంచాలని రేవంత్ రెడ్డి పట్టుదలతో ఉన్నారు. సామాజిక సమీకరణాల పరంగా ఈ విడత విస్తరణలో భారీ మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఇప్పటివరకు మంత్రివర్గంలో తగిన ప్రాతినిధ్యం లేని బీసీ సామాజిక వర్గానికి అలాగే లంబాడా వర్గానికి కచ్చితంగా చోటు కల్పించనున్నారు.

ఉమ్మడి ఆదిలాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచి ప్రాతినిధ్యాన్ని పెంచేలా ముఖ్యమంత్రి తన బృందాన్ని తీర్చిదిద్దుతున్నారు. మైనారిటీ కోటాలో మాజీ క్రికెటర్ మహ్మద్ అజారుద్దీన్ పేరు పరిశీలనలో ఉన్నప్పటికీ ఆయనకు మంత్రి పదవి దక్కుతుందా లేదా కీలక నామినేటెడ్ పదవితో సరిపెడతారా అనేది ఐదు రాష్ట్రాల ఫలితాల అనంతరం తేలనుంది. విస్తరణ వార్తలతో ఆశావహ ఎమ్మెల్యేల్లో టెన్షన్ పెరిగింది. సీనియర్ నేతలు రాజగోపాల్ రెడ్డి, శ్రీధర్ బాబు వంటి వారు తమ ప్రాధాన్యతలను కాపాడుకునే ప్రయత్నం చేస్తుండగా మరికొందరు కొత్తగా చోటు దక్కించుకోవడానికి ఢిల్లీ స్థాయిలో పైరవీలు ముమ్మరం చేశారు. తమ పదవులు ఊడుతాయన్న భయంతో కొందరు మంత్రులు అధిష్టానం పెద్దలను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. ఇదే సమయంలో కీలక నామినేటెడ్ పదవుల భర్తీ కూడా ఉండటంతో పార్టీలో పదవుల వేట తీవ్రతరమైంది.

తెలంగాణ కేబినెట్ మార్పులు జాతీయ రాజకీయాల ఫలితాలతో ముడిపడి ఉన్నాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించే సీట్ల ఆధారంగా అధిష్టానం ముఖ్యమంత్రికి ఇచ్చే స్వేచ్ఛ ఆధారపడి ఉంటుంది.

మే నెలలో ఫలితాలు వచ్చిన వెంటనే రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కావాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. అందుకే పాలనలో తనదైన ముద్ర వేసేలా సమర్థులైన వారితో కూడిన సరికొత్త రేవంత్ మార్క్ కేబినెట్ మే నెలలో రూపుదిద్దుకోవడం ఖాయంగా కనిపిస్తోంది.

# రాజేంద్రనగర్ లో భారీ అగ్ని ప్రమాదం.

## బండ్లగూడలో తగలబడ్డ బట్టల షాప్

రంగారెడ్డి రాజేంద్రనగర్ బండ్లగూడలోని ఒక బట్టల దుకాణంలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. రెండు ఫ్లోర్ లో ఉన్న సిద్ధి వినాయక టెక్స్ టైల్ షాప్ లో ఘటన చోటు చేసుకుంది. ఒక్కసారిగా చెలరేగిన మంటలు మంటలకు తోడు దట్టమైన పొగ అలుముకుంది. స్థానికులు 100కు, అగ్నిమాపక సిబ్బందికి ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. చివరకు మంటలను అదుపు చేసారు. ప్రమాదంలో భారీగా ఆస్థి నష్టం వాటిల్లిందని అంచనా వేస్తున్నారు.

# ఏజెన్సీ ప్రాంతంలో డీజీపీ పర్యటన

ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో డీజీపీ శివధర్ రెడ్డి పర్యటించారు. ఛత్తీస్గఢ్ సరిహద్దు ప్రాంతం కర్రెగుట్టలో భద్రతా సమీక్ష నిర్వహించారు. మావోయిస్టుల ప్రాబల్యం ఉన్న ప్రాంతంపై ప్రత్యేక దృష్టి సారించారు. తరువాత కొత్త భద్రతా బేస్ క్యాంపు సందర్శించారు. కేంద్ర, రాష్ట్ర భద్రతా బలగాల ఆపరేషన్లపై సమీక్ష నిర్వహించారు. క్షేత్రస్థాయి పరిస్థితులపై అధికారులతో చర్చించారు. మరింత కట్టుదిట్టమైన భద్రతపై దిశానిర్దేశం చేసారు. పాామునూరు రోడ్డు పనులను పరిశీలించారు.

# ఏళ్ల తరబడి ఒకేచోట...

నల్గోండ, ఏప్రిల్ 7, నల్లగొండ జిల్లా పోలీస్ శాఖలో కొందరు అధికారులు ఏళ్ల తరబడి పాగా వేశారు. ఇల్లరికం వచ్చిన అల్లుడి తరహాలో తిష్ట వేసి అధికారులతో అంటకాగుతూ అక్రమ దందాలకు తెరలేపారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒంటిమీద డ్రెస్ వేయకుండా విధులు నిర్వహించే ఉద్యోగులైన ఇంటిలిజెన్స్, స్పెషల్ బ్రాంచ్, విజిలెన్స్‌లో ఏళ్ల తరబడి కొందరు పాతుకపోయారు.ప్రతి అంశాన్ని ప్రభుత్వానికి, జిల్లా స్థాయి లో ఉన్నత అధికారులకు నివేదిక అందిస్తారు. క్షేత్రస్థాయి నుంచి జిల్లా స్థాయి అధికా రుల పనితీరుపైన ప్రభుత్వానికి రిపోర్ట్ చే యాల్సి ఉంటుంది. కానీ కొందరు అధికారులు తప్పు చేస్తే వారితో అంటకాగి నివేదిక లు పం పించకుండా ఏమీ తెలియనట్టుగా ఉంటున్నారనే ఆరోపణలు లేకపోలేదు. ఒంటి మీద ఖాకి డ్రెస్ లేకుండా ప్రత్యేక విభాగాల్లో విధులు నిర్వహిస్తూ ఏళ్ల తరబడి ఉన్న పరిచయాలను నెలవారీ వసూళ్లకు నిదర్శనంగా నిలుస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఖాకీ డ్రెస్ లేకుండా పనిచేసే కీలక విభాగాల్లో ఐదేళ్ల వరకు మాత్రమే విధులు నిర్వహించవచ్చు. ఐదేళ్లకు మించి తిష్ట వేయడం అనేక అనుమానాలు రేకెత్తిస్తున్నాయి.అధికారుల్ని ప్రసన్నం చేసుకుంటూ రాజకీయ నాయకులు పైరవీలతో ఇక్కడే తిష్ట వేసినట్లు తెలుస్తుంది. కానిస్టేబుల్ నుంచి సీఐ స్థాయి అధికారుల వరకు ఉన్నారని ఆ శాఖలోనే చర్చించుకుంటున్నారు. పిడిఎస్ బియ్యం, ఇసుక దందా అధిక వడ్డీ ఆశ చూపడం, పశువుల అక్రమ రవాణా, పేకాటలపై ప్రభుత్వానికి, జిల్లా అధికారులకు నివేదిక ఇవ్వాల్సి ఉంది.అక్రమార్కులతో ఈ శాఖలో తిష్టవేసిన అధికారులు సన్నిహిత సంబంధాలు కొనసాగి స్తూ ఆర్థిక బంధాన్ని బలపరుచుకుంటున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అవినీతి ఆరోపణలు వచ్చిన కానిస్టే బుళ్లను నిఘా విభాగాల్లో తీసుకోకూడదనే నిబంధనలు ఉన్నప్పటికీ అవి కేవలం చెప్పుకుందుకే అనే విధంగా ఉన్నతాధికారుల తీరు ఉన్నట్లు తెలుస్తుంది. దేవరకొండ డివిజన్‌కు చెందిన ఒక కానిస్టేబుల్ గతంలో సస్పెండ్ అయినప్పటికీ అతడిని నిఘా విభాగంలో కొనసాగించడం గమనార్హం. అదే డివిజన్‌లో పనిచేస్తున్న మరో నిఘా విభాగానికి చెందిన అధికారి మద్యం తాగి బైక్ ఢీకొట్టడంతో ఓ వ్యక్తి మరణించాడు. సస్పెన్షన్ ఉత్తర్వులు ఇచ్చిన అధికారులు.. సంబంధిత అధికారికి ఆర్డర్ కాపీ ఇవ్వకుండానే మధ్యలోనే నిలిపివేయ డం అంతర్గతంగా పెద్ద చర్చకు దారి తీసింది.అదే డివిజన్‌లో పనిచేస్తున్న ఓ పోలీసు అధికారి పశువుల అక్రమ రవాణాల్లో పట్టుబ డిన వారి నుంచి సదరు పోలీసు అధికారి ఫోన్ పే ద్వారా డబ్బులు తీసుకోగా ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తానని చెప్పడంతో డబ్బులు తీసుకున్న అధికారి నిఘా విభాగం అధికారికి నగదు ఇచ్చినట్లు తెలిసింది. నల్లగొండ డివిజన్‌లో జాతీయ రహదారి సమీపంలోని ఒక పోలీస్ స్టేషన్ వద్ద ఏపీ నుంచి హైదరాబాద్‌కి వెళ్తున్న పశువుల అక్రమ రవాణాపై పోలీస్ తరహాలో కేసులు పెట్టి పట్టుకున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. అయితే అందులోని కొన్ని పశువులను మాత్రమే గోశాలకు తరలించగా పట్టుకున్న పశువులకి, గోశాలకు తరలించిన వాటికి మధ్యన లెక్క పొంతనలేదని పెద్ద ఎత్తున చర్చ జరిగింది.

అలాగే రెండు ఇసుక లారీలను పట్టుకొని ఒక లారీ ఓనర్ వద్ద డబ్బులు తీసుకొని వదిలేసినట్లు తెలుస్తుం ది.ఇలాంటి నివేదికలు ఇవ్వకుండా డివిజన్ స్థాయిలో ఉన్నతాధికారి నిఘా విభాగం అధికారులను ప్రభావితం చేస్తున్నారని ఆ శాఖ నుండే వినిపిస్తుంది. ఒక పోలీస్ అధికారి వేధింపులతో ఓ వ్యక్తి ఆత్మహత్య ప్రయ త్నం చేయగా దేవరకొండ డివిజన్‌లో ప్రభు త్వ ఆసుపత్రిలో చికిత్స పొందగా ఈ సంఘటనకు సంబంధించిన విషయం బయటకు తెలియకుండా సంబంధిత అధికారి డబ్బులిచ్చి రాజీ చేసుకున్న విషయం బహిరంగ రహస్యమే.పోలీస్ స్టేషన్‌లో రైటర్లుగా కొనసాగుతూ వచ్చిన ప్రతి అధికారిని ప్రస న్నం చేసుకుంటూ ఆర్థిక ప్రయోజనాలను చక్కదిద్దుతూ ఏళ్ల తరబడి డిప్యూటేషన్ పేరిట కొనసాగడం చర్చనీయాంశంగా మారుతుంది. వీళ్లు లేకపోతే స్టేషన్ నిర్వహణ కష్టమని స్టేషన్ అధికారులతో ఉన్నత అధికారులకు చెప్పించడం, రాజకీయ పలుకుబడి ఉపయోగించడంతో గత 15 నుంచి- 20 ఏళ్ల వరకు ఇక్కడే తిష్ట వేశారు. వారే కుటుం బ సభ్యులతో రియల్ ఎస్టేట్, వడ్డీ వ్యాపారాలను నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది.జిల్లా కేంద్రంలో ఒంటిమీద ఖాకీ డ్రెస్ లేకుండా పనిచేసే ఒక అధికారిపై అతని ఇంటి వద్దనే ఓ మహిళ భర్త బంధువులు దేహశుద్ధి చేయ గా జిల్లా కేంద్రంలోని ఆసుపత్రిలో చికిత్స పొం దిన విషయం హాట్ టాపిక్‌గా మారిం ది. అతని వ్యవహార శైలి తెలిసిన ఉన్నత అధికారులు కూడా ఏమీ తెలియనట్టుగా ఉండి అక్క డే కొనసాగించడంలో ఆర్థిక బంధం బలంగా ఉందని గుసగుసలు స్థానికంగా ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలో ఎస్సైగా పనిచేసిన అధికారి సర్కిల్, డివిజన్ స్థాయి అధికారిగా ఇదే జిల్లాలో పనిచేస్తూ అనేక అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపణలున్నాయి. తన సామాజిక వర్గానికి చెందిన అధికారులను వెనుకేసుకురావడం, అక్రమాలకు సహకరించని కిందిస్థాయి అధికారులపై రాజకీయ నాయకుల వద్ద ఇతనితో ప్రయోజనం లేదుంటూ చెప్పి అతని పోస్టింగ్ మార్పించడంలో దిట్ట అని ఆ శాఖలో చర్చించుకుంటు న్నారు. తనకు రాష్ట్ర స్థాయిలో సంబంధాలు ఉన్నాయంటూ ఆ శాఖలో కీలక అధికారిని సైతం ఖాతర్ చేయడం లేదని తెలుస్తోంది.

# టికెట్టు తీసుకోవాలని చెప్పినందుకు కండక్టర్ చంప పగలగొట్టిన మహిళ

విజయవాడ నుంచి విసన్నపేట వెళ్లే బస్సు లో ఇద్దరు మహిళలు ఎక్కారు. సింగ్ నగర్ ఫ్లైఓవర్ సమీపంలోకి రాగానే టికెట్టు తీసుకోవాలని వారిని కండక్టర్ కోరారు. మూడు ఆధార్ కార్డులు చూపించి రెండు టికెట్లు ఇవ్వాలని కోరడంతో వివాదం చేలరేగింది. ఇద్దరి మధ్య మాటామాట పెరగడంతో మహిళ కండక్టర్ చెంప పగలకొట్టింది. బస్సుతో సహా నున్న పోలీస్ స్టేషన్కు పంచాయతీ చేరింది. తనను అసభ్యకరంగా దూషించారని.. అందుకే కొట్టానని మహిళ చెబుతోంది. టికెట్టు తీసుకోవాలని మాత్రమే తాను చెప్పానని, దూషించలేదని కండక్టర్ అంటున్నాడు.

# ఎండోమెంట్స్ అసిస్టెంట్ కమిషనర్ కలిగిరి శాంతి ఇంటిలో ఏసీబీ సోదాలు



విజయవాడ, గుంటూరు జిల్లాలో అవినీతి నిరోధక శాఖ అధికారుల దాడులు కలకలం రేపుతున్నాయి. తాడేపల్లిలో నివాసం ఉంటున్న ఎండోమెంట్స్ అసిస్టెంట్ కమిషనర్ కలిగిరి శాంతి ఇంటిపై ఏసీబీ అధికారులు అకస్మాత్తుగా సోదాలు నిర్వహిస్తున్నారు. మంగళవారం ఉదయం నుంచి తాడేపల్లి లోని ఆమె నివాసానికి చేరుకున్న ఏసీబీ బృందాలు పలు కీలక పత్రాలు, ఆస్తుల వివరాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఆదాయానికి మించిన ఆస్తులపై అనుమానాల నేపథ్యంలో ఈ సోదాలు జరుగుతున్నాయని తెలుస్తోంది.ఇంట్లోని డాక్యుమెంట్లు, బ్యాంక్ లాకర్లు, ఆస్తుల వివరాలను అధికారులు సవివరంగా తనిఖీ చేస్తున్నారు. అలాగే కుటుంబ సభ్యులను కూడా అధికారులు ప్రశ్నిస్తున్నట్లు సమాచారం.

# హెచ్చార్సీ ఎదుట మహిళ ఆత్మహత్యాయత్నం

హైదరాబాద్ గాంధీనగర్ పోలీసులు వేధిస్తున్నారంటూ మానవ హక్కుల కమిషన్ కార్యాలయం ఎదుట మహిళ ఆత్మహత్యాయత్నం చేసింది. నాంపల్లి వద్ద ఉన్న మానవ హక్కుల కమిషన్ కార్యాయలం ఎదుట కవాడిగూడకు చెందిన శ్రావణి అనే మహిళ పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. అక్కడే విధుల్లో ఉన్న పోలీసులు గమనించి ఆమెను అడ్డుకున్నారు.

# నా లవర్ తో మాట్లాడించండి.. లేదంటే దూకేస్తా



జయశంకర్ భూపాలపల్లి తన ప్రేయసితో మాట్లాడించాలంటూ ఏకంగా 11ఎల హైటెన్షన్ విద్యుత్ టవర్ ఎక్కిని యువకుడు మూడు గంటల పాటు హల్చల్ చేసాడు. గణపురం మండలంలో ఘటన జరిగింది. ధర్మరావుపేట గ్రామానికి చెందిన సూర రాజు అనే యువకుడు ఒక యువతిని ప్రేమించగా.. ఇటీవల సదరు యువతి రాజు ఫోన్ నంబర్ను బ్లాక్ చేసింది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన రాజు , మోరంచ సమీపంలోని విద్యుత్ ట్రాన్స్మిషన్ టవర్ ఎక్కి హంగామా చేసాడు. టవర్ పై యువకుడిని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. నువ్వు కిందకు వస్తే మీ ప్రియురాలి ఇంటికి తీసుకెళ్లి మాట్లాడిస్తామని నమ్మబలికి, ఎట్టకేలకు పోలీసులు అతడిని క్షేమంగా కిందకు దించారు.

# మచిలీపట్నంలో ఆదర్శ ప్రేమ వివాహం ప్రేమకు కొత్త నిర్వచనం




మచిలీపట్నంలో ఒక యువతి తన ప్రేమను నిలబెట్టుకుంటూ సమాజానికి ఆదర్శంగా నిలిచింది. ప్రేమకు రూపం, ఎత్తు, అందం వంటి భేదాలు లేవని, కులం?మతం కూడా అడ్డుకావని ఈ జంట మరోసారి నిరూపించింది.రాజుపేటకు చెందిన యువతి, మరుగుజ్జు వ్యక్తిని ప్రేమించి వివాహం చేసుకోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. అదే ప్రాంతానికి చెందిన వేముల శశి మరియు ఓ ముస్లిం యువతి మధ్య 9వ తరగతిలో ప్రారంభమైన స్నేహం క్రమంగా ప్రేమగా మారి, ఇప్పుడు వివాహ బంధంగా మారింది.యువకుడు జిల్లా కోర్టులో కాంట్రాక్ట్ ఉద్యోగిగా పనిచేస్తుండగా, యువతి మెడికల్ షాప్‌లో పనిచేస్తోంది. ప్రేమలో ఎలాంటి అడ్డంకులు లేవని నమ్మిన ఈ జంట తమ నిర్ణయంపై నిలబడింది.అయితే ఈ ప్రేమ వివాహానికి పెద్దల అంగీకారం లభించలేదు. యువతి తల్లిదండ్రులు, బంధువులు ఈ వివాహానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దీనితో యువజంటకు కుటుంబ సభ్యుల నుండి ఒత్తిడి పెరిగింది.తమ ప్రేమను కాపాడుకోవాలనే ఉద్దేశంతో యువజంట ఇనుకుదురుపేట పోలీసులను ఆశ్రయించింది. తమకు భద్రత కల్పించాలని పోలీసులను కోరింది.ప్రేమకు హద్దులు లేవని, నిజమైన అనుబంధం ఉంటే ఎలాంటి అడ్డంకులు ఎదురైనా దాటవచ్చని ఈ ఘటన మరోసారి చాటిచెప్పింది

# కృష్ణా జిల్లాలోని వైన్ షాపులో కల్తీ బీర్లు కలకలం

## బీర్ బ్రాండ్ బాటిల్ ఓ కంపెనీ.. మూత మరొక కంపెనీ

పామర్రు నియోజకవర్గం కాజా గ్రామంలోని వైన్ షాపులో కల్తీ బీర్లు కలకలం రేపాయి. బీర్ బాటిల్లో ఏదో చచ్చి తెలుతుందని మందుబాబులు ప్రశ్నించారు. వైన్ షాప్ సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానం చెప్పి తప్పించుకునే ప్రయత్నంచే సారు. సిబ్బంది సమాధానంతో నివ్వెర పోయిన మందుబాబులు, అందోళనకు దిగారు. బీరు బ్రాండ్ బాటిల్ ఒక కంపెనేది అయితే మూత మాత్రం వేరే కంపెనీది ప్రత్యక్షమయింది.

# అసాంఘిక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు..

## సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్ర చారి వార్నింగ్

సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 7: అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ నాగేంద్ర చారి హెచ్చరించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం సిరిసిల్ల పట్టణంలోని సిక్కులవాడలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని 23 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న బోయిని శ్రీనివాస్, బల్వీర్ సింగ్, చందర్ సింగ్‌లపై కేసులు నమోదు చేశారు. వారినుంచి 14 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. ప్రజల రక్షణతో పాటు వారికి భద్రతాభావం కల్పించడం, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లోకి కొత్తగా వచ్చే వ్యక్తులు లేదా నేరస్తులు షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయాలు కూడా గుర్తించే అవకాశం ఉంటుందన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుపై దృష్టి పెట్టేలా ప్రోత్సహించాలని సూచించారు.గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరా వంటి అంశాలపై ఎవరికైనా సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని డీఎస్పీ కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. అలాగే స్వీయ రక్షణ కోసం కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఈ విషయంలో పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. భద్రతా పరమైన అంశాల్లో, నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఎవరైనా ప్రజా జీవనానికి భంగం కలిగించినా, చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# రుషికొండ భవనాల వినియోగం మంత్రివర్గ ఉపసంఘం భేటి

అమరావతి సచివాలయంలో రుషికొండ భవనాల (ప్యాలెస్) వినియోగంపై కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ 5వ భేటీ మంగళవారం జరిగింది. గత 4 భేటీల్లో తీసుకున్న నిర్ణయాలపై చర్చ కొనసాగింది

సచివాలయంలోని 2వ బ్లాక్ మంత్రి కందుల దుర్గేష్ పేషీలో జరిగిన ఈ భేటీకి మంత్రి కందుల దుర్గేష్, వర్చువల్ గా హాజరైన మంత్రి పయ్యావుల కేశవ్, డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తదితరులు హాజరయ్యారు.

విశాఖపట్నంలోని రుషికొండ ప్యాలెస్ను ప్రజల సందర్శనకు అనుమతించడంతో పాటు, ప్రభుత్వానికి ఆదాయ వనరుగా మార్చే దిశగా చర్చలు జరిగాయని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.

సీఆర్ జెడ్ నిబంధనల ప్రకారం హిల్ టాప్ పైన 2400 చదరపు మీటర్లు, కొండ కింద మరో 2400 చదరపు మీటర్లు.. మొత్తంగా 4800 చదరపు మీటర్ల భూమి అందుబాటులో ఉన్నట్లు కమిటీ గుర్తించింది. అందుబాటులో ఉన్న భూమి ఆధారంగా ఏ రకంగా ముందుకు వెళ్లాలన్న దానిపై కమిటీ ఆలోచన చేసింది.

ప్రజలకు ఉపయోగపడేలా, ప్రాపర్ యుటిలైజేషన్ చేసే దిశగా కమిటీ ఆలోచిస్తోంది. ఈ భవనాల నిర్వహణకు తాజ్, ఎట్మాస్ఫియర్ కోర్, లీలా, ఫెమా వంటి అంతర్జాతీయ హోటల్ గ్రూపులు ఆసక్తి చూపుతున్నాయి. ముందుకు వచ్చే సంస్థలకు కూడా అవకాశం కల్పించే అంశంపై కమిటీ చర్చించింది.

గత ప్రభుత్వ నిర్ణయాల వల్ల ప్రస్తుతం ఈ భవనాల నిర్వహణ మరియు విద్యుత్ ఖర్చుల కోసమే నెలకు రూ. 25 లక్షల ప్రజా ధనం వృధా అవుతోందని మంత్రి దుర్గేష్ ఆవేదన వ్యక్తం చేసారు.

# గడువులోగా వినతులు పరిష్కరించాలి.



విశాఖపట్నంప్రజా దర్బార్ కి వచ్చిన వినతుల పరిష్కారంలో సిబ్బంది జవాబుదారీగా ఉండాలని, నిర్దేశించిన గడువులోగా బాధితులకు సరైన సమాచారం ఇవ్వాలని, వారి సమస్యకి తగిన పరిష్కారం చూపాలని వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ఆదేశించారు. సోమవారం ఉదయం వి ఎం ఆర్ డి ఎ కార్యాలయం 3 వ అంతస్తు సమావేశమందిరంలో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ బాధితుల నుంచి వినతులు స్వీకరించారు. వారి సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారులతో ఆయా సమస్య పై చర్చించారు. వాటి పరిష్కారానికి చొరవ చూపాలని, పదే,పదే కార్యాలయానికి తిప్పవద్దని సూచించారు. గడువులోగా బాధితులకు వాటి వినతుల విషయమై మన విభాగం ద్వారా తీసుకున్న చర్యల గురించి వివరించాలని కోరారు. ప్రజా దర్బార్ కి మొత్తం 5 వినతులు రాగా, వాటిలో ప్లానింగ్ కి 2, ఎస్టేట్ కి 1, పరిపాలన విభాగానికి మిగిలిన వినతులు వచ్చాయి. కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ కే రమేష్, ఇతర విభాగ అధికారులు పాల్గొన్నారు.

# జల సంరక్షణకు కట్టుబడి పని చేద్దాం

**జల్ జీవన్ మిషన్ 2.0లో జల సంరక్షణకు ప్రాధాన్యం**

**ప్రజల్లోనూ చైతన్యం కలిగించాలి**

**100 రోజుల స్పెషల్ డ్రైవ్ కు శ్రీకారం**

**భవిష్యత్తు తరాల కోసం నీటిని కాపాడుకోవడం తప్పనిసరి**

**'గ్రామీణ తాగునీటి సరఫరా వ్యవస్థలో జలవనరుల స్థిరత్వం' వర్క్ షాపు ప్రారంభించి, ప్రసంగించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**







'జలమే జీవం... జీవమే జల సంరక్షణకు మూలం అనే చైతన్యం ప్రతి ఒక్కరిలో రావాలి. సాధారణ ప్రజలు ఇళ్లలో వాడే నీటిని తిరిగి భూమిలోకి పంపే చర్యలు నుంచి వాగులు, వంకలు, నదుల ద్వారా వృథాగా సముద్రంలో కలుస్తున్న నీటిని కాపాడుకునే వరకు ఈ చైతన్యం అందరిలో వెల్లివిరియాల'ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆకాంక్షించారు. భూమి మీద మనిషికి అవసరం అయ్యే నీటి శాతం చాలా తక్కువగా ఉంది.. దాన్ని జాగ్రత్తగా కాపాడుకోకపోతే భవిష్యత్తు తరాలకు తీరని అన్యాయం చేసినట్లేనని ఆవేదన వ్యక్తం చేశారు.

పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల పరిధిలో గ్రామీణ తాగునీటి సరఫరా వ్యవస్థలో జలవనరుల స్థిరత్వంపై ఒక రోజు వర్క్ షాపు కానూరులోని ఏపీఎస్ఐఆర్డీ భవన్ లో గురువారం ఉదయం మొదలైంది. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రారంభించారు. అనంతరం పవన్ కళ్యాణ్ రు ప్రసంగిస్తూ "నీరు ఎక్కడుంటే అక్కడ అభివృద్ధి బాగుంటుంది.

ప్రజల జీవన స్థితిగతులు మెరుగుపడతాయి. ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవన విధానం మెరుగవడానికి గోదావరి, కృష్ణా, పెన్నా, వంశధార వంటి నదులే జీవనాధారం. వ్యవసాయ ఆధారిత రాష్ట్రంగా దేశంలో ముందు వరుసలో ఉండటానికి మనకు సమృద్ధిగా ఉన్న నీటి వనరులే కారణం.

అలాంటి నీటిని సంరక్షించుకునే పెద్ద సవాల్ ఇప్పుడు మన ముందుంది. ఉపరితల జలాలను జాగ్రత్తగా కాపాడుకోవడం, రానురాను తగ్గుతున్న భూగర్భ జలాలను కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. దీనిపై ప్రతి ఒక్కరిలో చైతన్యం రావాలి. భవిష్యత్తును సుందరంగా నిర్మించుకోవాలంటే ప్రతి నీటి చుక్క ఎంత విలువైందో తెలుసుకోవాలి. గ్రామీణ ప్రాంతాల్లో లభ్యమయ్యే నీటి సంరక్షణ చర్యలు, వృథా అయ్యే నీటిని కాపాడుకునే చర్యలను వేగవంతం చేయడం ద్వారా భవిష్యత్తు తరాలకు మనం భరోసానిచ్చినట్లు అవుతుంది. గ్రామీణ నీటి సరఫరా వ్యవస్థకు ఎన్నో అవరోధాలుప్రతి కుటుంబానికీ తగినంత తాగు నీరు అందించాలనే ఆశయానికి క్షేత్రస్థాయిలో ఎన్నో అవరోధాలు ఉన్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో తగినంతగా – ఉపరితలంలో లభించే నీరు లభ్యత లేకపోవడం, భూగర్భ జలాలు అడుగంటిపోవడం కీలకమైన సమస్యలుగా ఉన్నాయి. లభ్యతగా ఉన్న నీరు కూడా ఎక్కువగా కాలుష్యం బారిన పడుతోంది.

ఏజెన్సీ ప్రాంతాల్లో గిరి శిఖర గ్రామాల్లో వేసవిలో నీటి సమస్యను తీర్చేందుకు వాటర్ షెడ్ల పునరుద్ధరణకు ప్రణాళికలు వేస్తున్నాం. మారుతున్న సాంకేతికను ఎప్పటికప్పుడు వినియోగించుకొని నీటి కొరత తీర్చేందుకు, నీటి సంరక్షణ చర్యలు చేపట్టేందుకు యంత్రాంగాన్ని సిద్ధం చేస్తున్నాం. ముఖ్యంగా నీటి సంరక్షణ చర్యల్లో ప్రజల భాగస్వామ్యం అవసరం అని అన్నారు.

నీటి సంరక్షణకు ప్రాధాన్యంప్రతి కుటుంబానికి తగినంత తాగునీరు అందించాలనే బృహత్ సంకల్పంతో జల్ జీవన్ మిషన్ కార్యక్రమాన్ని మొదలుపెట్టిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశయానికి అనుగుణంగా ముందుకు వెళ్తాం. కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మార్గదర్శకంలో నీటి పొదుపు చర్యలు తీసుకుంటాం. జల్ జీవన్ మిషన్ 2.0 కార్యక్రమంలో భాగంగా నీటి సంరక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తాం. నీటిని జాగ్రత్తగా వినియోగించుకునేలా, వృథా నీటిని పునర్వినియోగించుకునేలా ప్రజల్లో అవగాహన తీసుకురావడం ప్రధానం. అని అన్నారు.

100 రోజుల ప్రణాళికకు శ్రీకారంరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా "100 రోజుల నీటి వినియోగ డ్రైవ్" అనే కార్యక్రమాన్ని ఈ ఏప్రిల్ 6వ తేదీ నుంచి జూలై 14వ తేదీ వరకు చేపట్టింది. దీనిలో ప్రజల్లో చైతన్యం కలిగించి భూగర్భ జలాల పెంపుదల, నీటి వృథాను అడ్డుకోవడం, నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవడం, వర్షపు నీటిని ఒడిసి పట్టడం వంటి చర్యలను తీసుకుంది. ప్రకృతిలో మన జీవనం.. జీవితం ముడిపడి ఉందనేది భారతీయ సంస్కృతికి మూలం. ప్రకృతిని కాపాడుకుంటే, ప్రకృతి మనకు మంచి చేస్తుంది. జీవితాన్ని, ప్రకృతిని సమతుల్యం చేసుకుంటేనే భవిష్యత్తు అనేది ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. ప్రకృతి ఇచ్చిన నీటి వనరులను ఉపయోగించుకోవడంలో జాగ్రత్త వహించాలి" అన్నారు. ఈ వర్క్ షాపులో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కాలుష్య నియంత్రణమండలి ఛైర్మన్ డా.పి కృష్ణయ్య , ఏపీ ఎస్ఐఆర్డీ కమిషనర్ ముత్యాల రాజు, , అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొడుకు కనిపించట్లేదని బావిలో దూకి తండ్రి బలవన్మరణం

### తండ్రి శవం కోసం గాలించగా, అదే బావిలో శవమై దొరికిన బాలుడు





రంగారెడ్డి కేశంపేట మండలం సంతాపూర్ గ్రామంలో విషాదం నెలకొంది. శనివారం ఉదయం కన్నయ్య (11) ఇంట్లో నుండి బయటకు వెళ్లి, కనిపించకుండా పోయాడు. బాలుడి అదృశ్యంపై పోలీసులకు ఫిర్యాదు చేసి తల్లిదండ్రులు యాదయ్య, సరిత, శనివారం రాత్రి బంధువుల ఇంటికి వెళ్లారు. రెండు రోజులుగా తన కుమారుడు కనిపించడం లేదని బంధువుల దగ్గర బాధ పడి తీవ్ర మనస్తాపానికి గురై పొలంలో ఉన్న బావిలో యాదయ్య దూకాడు. తండ్రి శవం కోసం గాలించారు. ఆదే బావిలో బాలుడు కన్నయ్య మృతదేహం కుడా లభించింది.

## అడ్డగుట్టలో సిపిఐ విరాళాల సేకరణ

సికింద్రాబాద్ కష్టాల్లో ఉన్న కార్మికులకు, కర్షకులకు, కూలీలకు అండగా నిలిచే పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా నేతలు స్పష్టం చేశారు. సీపీఐ పార్టీ నిధుల కోసం నేడు ఆ పార్టీ నేతలు ఇంటింటికి సీపీఐ పేరిట సికింద్రాబాద్ అడ్డగుట్టలో విరాళాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. తుకారాంగేట్ సుభాష్ చంద్రబోస్ విగ్రహం నుండి ప్రధాన రోడ్డులోని దుకాణాలు, చిరు వ్యాపారుల నుండి విరాళాలను అబ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ టి నర్సిహ్మా మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తున్న పరిస్థితులు దేశంలో ఉన్నాయని, ఈ రోజే వచ్చిన వార్తలు ప్రకారం ఆదాని, అంబానీ ఆస్థులు 400శాతం పెరిగాయని, పేదలు మరింత పేదరికంలోకి నెట్టివేయపడ్డారాన్ని తెలిపారు. ఈ పేదల పక్షాన పోరాడే ఏకైక పార్టీ సీపీఐ అని ఆ పోరాట స్ఫూర్తిని ఇక ముందు కూడా కొనసాగించడం జరుగుతుందని పేర్కొన్నారు. అందుకు అవసరమైన నిధుల కోసం ఇంటింటికి తిరిగి విరాళాలు సేకరిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## బ్రోకరిజం తో బ్రతుకుతున్న రాధాకృష్ణ

తిరుపతి జర్నలిజానికి విలువ ఇవ్వని బ్రోకరిజం తో బ్రతుకుతున్న రాధాకృష్ణ కు రాష్ట్రంలో మహిళలు అందరూ ఎదురుతిరుగుతున్నారని మాజీ మంత్రి ఆర్కే రోజా అన్నారు.డొక్కు సైకిల్ పై వచ్చి వేల కోట్లు కు ఎదిగినావు అంటే ఏవిధంగా చంద్రబాబుకు బ్రోకర్ గా పనిచేశాడు..పనులు చేశావు. చంద్రబాబు భార్య భువనేశ్వరి, లోకేష్ భార్య, పవన్ కళ్యాణ్ భార్య ,మీ మంత్రులు కు హెచ్చరిస్తున్నాం. మీరు తిట్టిస్తే.. మాకు తిట్టడం చేత కాక కాదు..మాకు సంస్కారం అడ్డు వస్తోంది. మేము తిడితే రోడ్లపై తిరగలేక సిగ్గుతో తల దించుకుంటారూ, సిగ్గుతో చచ్చి పోతారు. మహిళలు గురించి తప్పుగా రాస్తే ఆంధ్రజ్యోతి ఆఫీస్ ఆఫీస్ తగలబెట్టేస్తాం అని హెచ్చరిస్తున్నామని అన్నారు.

## రవాణా శాఖపై రాష్ట్రస్థాయి సమీక్ష

### తొలి రహవీర్ అవార్డు గ్రహీత కు కి 25 వేల రూపాయల చెక్కు అందజేత



హైదరాబాద్ సచివాలయంలో రవాణా శాఖ పైరాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్గా కె. ఇలాంబర్తి , జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ లు చంద్రశేఖర్ గౌడ్, శివ లింగయ్య, రమేష్, డీటీసీ లు , డీటీవో లు , ఆర్టీవో లు , ఎంవీఐ లు , ఏఎంవీఐ లు పాల్గోన్నారు.

మంత్రి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో రవాణా శాఖ లో అమలు చేస్తున్న విప్లవాత్మక సంస్కరణలకు సంబంధించిన బుక్ లెట్ ఆవిష్కరించడం జరిగిందని అన్నారు.

రహవీర్ పథకం అమలులోకి వచ్చిన తర్వాత తొలి రహవీర్ అవార్డు గ్రహీత నల్గొండ జిల్లాకి చెందిన గణపతి వెంకన్న కి 25 వేల రూపాయల చెక్కు అందించాం. రవాణా శాఖ 2024-25,2025-26 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన ఆదాయం, టార్గెట్ రీచ్ అయిన జిల్లాలు తదితర అంశాలపై చర్చ జరిగింది. రవాణా శాఖ లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఎన్ఫోర్స్మెంట్ పెంచుతూ ఆదాయ మార్గాలు పెంచుకునేలా సూచించామని అన్నారు.

## నిర్మల్ లో ఫైర్ మాక్ డ్రిల్



నిర్మల్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 డేస్ ప్రోగ్రాం లో భాగంగా వేద ఆగ్రో జిన్నింగ్ ఫ్యాక్టరీ నిర్మల్ లో ఫైర్ మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది. ఈ మ్యాక్ డ్రిల్ల్ నందు ఆర్డిఓ రత్న కళ్యాణి నిర్మల్, లక్ష్మి కుమారి డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నిజామాబాద్ , జీవీ నరసింహారెడ్డి జనరల్ మేనేజర్ జిల్లా పరిశ్రమల కేంద్రం నిర్మల్, ప్రభాకర్ జిల్లా ఫైర్ ఆఫీసర్ నిర్మల్ ,రంజిత్ కుమార్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారి మరియు వెంకటరమణ డిప్యూటీ తహసిల్దార్ మరియు కేదారినాథ్ వేదాగ్రో డైరెక్టర్ మరియు కృష్ణ సంతోష్ వేదాగ్రో డైరెక్టర్ మరియు ఫ్యాక్టరీ సిబ్బంది పాల్గొన్నారు డిస్ట్రిక్ట్ ఆఫీసర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

## ఫలించిన 29వ డివిజన్ కార్పొరేటర్ సాగర్ కృషి

**ఎంపీ రవిచంద్ర చొరవతో రెండు బోర్లు మంజూరు**

**3 లక్షల వ్యయంతో వేసిన రెండు బోర్లు**

కొత్తగూడెం వేసవికాలంలో కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 29వ డివిజన్లోని ప్రజలకు మంచినీటి ఎద్దడి రాకుండా చూసేందుకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చొరవు తో రెండు బోర్లు మంజూరు చేసినట్లు ఆ డివిజన్ కార్పొరేటర్ సాగర్ వెల్లడించారు. డివిజన్ లోని ప్రగతి నగర్ ఏరియా లోగల మానస వికాస్ పాఠశాల ముందు లైన్ లో ఒకటి, గొల్లగూడెం ప్రాంతంలో మరొకటి బోర్లు వేయడం జరిగింది. గొల్లగూడెం ప్రాంతంలోని ప్రజలకు మంచినీటి ఎద్దడి లేకుండా చేసేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. బిఆర్ఎస్ పార్టీ ఎంపీ వద్దీరాజు రవిచంద్ర చొరవతో సుమారు రు. 3 లక్షల నిధులు మంజూరు అయ్యాయి. కాగా 29వ డివిజన్ కార్పొరేటర్ "మల్హోత్రా సాగర్ డివిజన్ పరిధిలో 200 అడుగుల రెండవ బోర్ వేయించడం



జరిగినట్లు తెలుస్తోంది.ఈ సందర్భంగా గౌ"కార్పొరేటర్ మల్హోత్రా సాగర్ మాట్లాడుతూ, తాను ఇచ్చిన మాట, హామీలను అమలు చేయడం లో బిఆర్ఎస్ ఎంపీ వద్దీరాజు రవిచంద్ర సహాయం, తోడ్పాటు చాలా గొప్పది అని కొనియాడారు. అధిక సంఖ్యలో పాల్గొన్న డివిజన్ ప్రగతి నగర్ మహిళలు గత 5 సంవత్సరాలుగా నీటి కొరత ,ఇబ్బందులను తీర్చడం తో మల్హోత్ సాగర్ పాత్ర అభినందనీయమని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ పెద్దలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కరాటే శ్రీనివాస్ యాదవ్ , పార్టీ కార్యకర్తలు కన్నా ,శ్రీకాంత్, మల్హోత్రా కుమార్,సాగంటి రవి, కల్లుగడ్డ సురేష్,వేముల పవన్, చింతల రాము, బండి శివ,బండి అశోక్, రియాజ్ (అబ్బూ) మహమ్మద్ షాను,ముతంగి యాదగిరి,సందరబోయిన శ్రీను,జి.శరత్,జి.నాగరాజు, బంటి, లేతాకుల నాగరాజు, లగిశెట్టి ప్రసాద్, గుడిసె శ్రావణ్, షేక్ అల్తాఫ్ డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## ఆరబెట్టిన ధాన్యం దొంగతనం

కుంటాల మండలం వెంకూర్ గ్రామంలో రైతుల ధాన్యం దొంగిలించబడటం కలకలం రేపుతోంది. ఇంటికి తెచ్చే వరకు ఎన్నో కష్టాలు పడి పండించిన ధాన్యాన్ని విక్రయించే సమయంలో కోల్పోవడం తీవ్ర బాధ కలిగిస్తోందని రైతులు వాపోతున్నారు. ఇలాంటి ఘటనలు ఇతర గ్రామాల్లో జరగకుండా, రహదారులపై ఆరబెట్టిన ధాన్యం విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఈ సంఘటనతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.

# రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి
## ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్
## 20 కోట్లతో భైంసా నిగ్వ రోడ్డుకు శంకుస్థాపన




కుబీర్ ముధోల్ నియోజకవర్గాన్ని రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. నిర్మల్ జిల్లా కుబీర్ మండలం మాలేగాం గ్రామంలో భైంసా?మిర్జాపూర్, లింగా, కుంబి మార్గంగా నిగ్వ మహారాష్ట్ర సరిహద్దు వరకు నిర్మించనున్న రహదారికి రూ.20 కోట్లతో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీ మేరకు ఏళ్ల తరబడి సమస్యగా ఉన్న రహదారిని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. గ్రామీణ రహదారులను దశలవారీగా మెరుగుపరుస్తామని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి, మంత్రులను పలుమార్లు కలిసి నిధులు సాధిస్తున్నామని పేర్కొన్నారు. బాసర సరస్వతి ఆలయ అభివృద్ధి కోసం శాసనసభలో పలు మార్లు ప్రస్తావించామని, సీఎం రేవంత్ రెడ్డి స్పందించి రూ.225 కోట్ల నిధులు మంజూరు చేయడం ఆనందదాయకమన్నారు. ముధోల్ ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు రూ.200 కోట్లు కేటాయించడం అభివృద్ధికి దోహదమని తెలిపారు.ప్రోటోకాల్‌కు విరుద్ధంగా ఓడిపోయిన మాజీ ఎమ్మెల్యేల వద్ద కొందరు సర్పంచ్‌లు ప్రొసీడింగ్స్ తీసుకోవడాన్ని ఆయన ప్రశ్నించారు. ప్రజాస్వామ్య విధానాలను పాటించాలని సూచిస్తూ, తప్పులు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.నియోజకవర్గంలో ఎటువంటి భేదాభిప్రాయాలు లేకుండా అందరి సమస్యలను పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. తన హయాంలో వేలాది మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లబ్ధి చేకూర్చినట్లు తెలిపారు.కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతాల్లో ఉత్తమ వైద్య సేవలకు రాష్ట్ర స్థాయి గుర్తింపు
## భద్రాద్రి కొత్తగూడెం టీవీవీపీ ఆసుపత్రులకు అత్యధిక అవార్డులు



భద్రాద్రి 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రకటించిన అవార్డుల్లో గిరిజన జిల్లా భద్రాద్రి కొత్తగూడెం విశిష్ట స్థానం సంపాదించింది. జిల్లా డీసీహెచ్ఎస్ డా. రవి బాబు పరిధిలోని వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ) ఆసుపత్రులు అత్యధిక అవార్డులు సాధించడం విశేషం. గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన, సమయోచిత వైద్య సేవలు అందించడంలో చూపిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డులు లభించాయి. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా ఈ రోజు అవార్డుల ప్రదానం హైదరాబాద్ లోని రవీంద్రభారతి లో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యదర్శి శ్రీమతి క్రిస్టినా, కమిషనర్ ఫ్యామిలీ ఉ హెల్త్ సంగీత, టీవీవీపీ కమిషనర్ అజయ్ కుమార్ , హైదరాబాద్ జిల్లా కలెక్టర్ మరియు ఆరోగ్య శాఖకు సంబంధించిన పలు విభాగాధిపతులు పాల్గొన్నారు. ఈ అవార్డులు అందుకున్న వారిలో సిహెచ్సి పాల్వంచకు చెందిన డా. శైలేష్ కుమార్ (సిఎఎస్ –ఆర్థో), డా. పి. రామ్ ప్రసాద్ (డిప్యూటీ వైస్ అనస్తీషియా), ఏరియా హాస్పిటల్ భద్రాచలం నుంచి డా. క్రపా విజయ్ (డిప్యూటీ వైస్ –పెడియాట్రిక్స్), నర్సింగ్ ఆఫీసర్ కృష్ణవేణి, అబస్ సేవలలో ఎ. వెంకట రావు (98), అలాగే ల్యాబ్ సేవల విభాగంలో భద్రాచలం మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ కృష్ణ ఉన్నారు. ఏరియా హాస్పిటల్ మనుగూరు నుంచి నర్సింగ్ ఆఫీసర్ మానస , సీఎంఎస్ ఇంచార్జ్ ఫార్మాసిస్ట్ గ్రేడ్?ఎ ఏ. శారధ అవార్డులు అందుకున్నారు. అదనంగా భద్రాచలం, మనుగూరు, చర్ల వంటి గిరిజన ప్రాంతాల్లో ఉత్తమ సేవలు అందించినందుకు "బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇన్ ట్రైబల్ ఏరియా" విభాగంలో డీ సి హెచ్ ఎస్ డాక్టర్ జి రవి బాబు మూడు అవార్డులు ఆయా సూపరింటెండెంట్లు అయిన రామ కృష్ణ,గౌరీప్రసాద్, సాయి వర్ధన్ లతో కలిసి అందుకున్నారు..జిల్లా టీవీవీపీ ఆసుపత్రులు ఇప్పటికే పలు సందర్భాల్లో రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు పొందగా, ఈ అవార్డులు గిరిజన ప్రజలకు అందిస్తున్న ఉత్తమ వైద్య సేవలకు మరో గొప్ప గుర్తింపుగా నిలిచాయి

# కుక్కల దాడిలో చిరుత పిల్ల మృతి



కడప చిరుత పిల్లను కుక్కలు చంపిన ఘటన మంగళవారం దువ్వూరులో చోటుచేసుకుంది. దువ్వూరు మండలం చిన్నబాకరపురం గ్రామ పరిధిలోని వ్యవసాయ పొలాల్లో ఈ ఘటన జరిగింది. ఎక్కడి నుంచి దారితప్పి వచ్చిందో మరి ఒక చిరుత పిల్ల గ్రామ సమీపంలోని పొలాల్లోకి వచ్చింది. ఈ క్రమంలో పొలాల్లో సంచరిస్తున్న చిరుత కుక్కల గుంపు కంట పడింది. దీంతో కుక్కలు ఒక్కసారిగా చిరుతపై దాడి చేశాయి. తీవ్రంగా గాయపడిన చిరుత కూన కొద్ది సేపటి తర్వాత మృతి చెందింది. × కుక్కలుగుంపుగా దాడి చేయడంతో అది తీవ్రంగా గాయపడి మృతి చెందింది. స్థానికులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు.

# ఆరోగ్యమే - మహాభాగ్యం...
## డాక్టర్ శ్రీలక్ష్మి



మద్దికేర: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మంగళవారం మద్దికేర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు డాక్టర్ శ్రీ లక్ష్మి,డాక్టర్ రాగిణులు ఆరోగ్య విద్య అవగాహన కార్యక్రమం మరియు ఆశాడే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు మాట్లాడుతూ ఆరోగ్యమే మహా భాగ్యమని,మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని,ఆరోగ్యవంతమైన సమాజంతోనే దేశాభివృద్ధి సాధ్యమని, ప్రజారోగ్యంపై వైద్య ఆరోగ్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో అవగాహన కలిగించాలని మంచి ఆహారపు అలవాట్లు పరిశుభ్రత పాటించేలా క్షేత్రస్థాయిలో అవగాహన కలిగించాలని,ఆరోగ్యం కోసం కలిసికట్టుగా విజ్ఞానానికి అండగా నిలబడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ అక్బర్ బాషా, ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణమ్మ, సూర్యనారాయణ,ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో క్రికెట్ బుకీలు అరెస్టు




పల్నాడు ఐలా బజార్లో క్రికెట్ బెట్టింగ్ జరుగుతోందని పోలీసులకు సమాచారం అందడంతో . క్రికెట్ బెట్టింగ్కు పాల్పడుతున్న ఆరుగురిని అరెస్టు చేసారు. బెట్టింగ్ ముఠా సభ్యులు షేక్ ఖాసీం, షేక్ మస్తాన్ వలీ, షేక్ రఫీ జాన్, పసుపులేటి నాగరాజు, శిఖా చక్రవర్తి, పతేలా వెంకటేశ్వరరావు అరెస్టుఅయ్యారు. నిందితుల నుంచి రూ.4.58 లక్షల నగదు, ల్యాప్టాప్, సెల్ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. బెట్టింగ్ ముఠాను చాకచక్యంగా పట్టుకున్న పోలీసులకు డీఎస్పీ బహుమతులు అందించార.

# స్టాక్ మార్కెట్ పేరుతో భారీ మోసం

### ఇద్దరు నిందితులు అరెస్ట్, రిమాండ్
### అధిక లాభాలు ఇస్తామని నమ్మబలికి అమాయక ప్రజల నుంచి ఒక కోటి 19 లక్షలు మోసం
### మొబైల్ ఫోన్లు, బ్యాంక్ పాస్‌బుక్లు,ఆస్తి స్థల పత్రాలు స్వాధీనం
### దాదాపుగా 25 మందిని మోసం చేసిన నేరగాళ్లు.
### ఉట్నూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు
### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

నిందితుల వివరాలు ౦1) సయ్యద్ జావీద్ (39) ౹ా/సీ సయ్యద్ జహంగీర్, నవోదయ నగర్ లక్కారం, ఖీ/సీ నవోదయ నగర్ లక్కారం గ్రామం, ఉట్నూర్ మండలం.౦2) కొత్తపెల్లి గంగాధర్ (35) ౹ా/సీ కొత్తపెల్లి మల్లయ్య, ఖీఓఖ డాక్టర్, ఘన్‌పూర్ గ్రామం, ఉట్నూర్.ఆన్లైన్ స్టాక్ మార్కెట్లో అధిక లాభాలు వస్తాయంటూ అమాయకులను మోసం చేసి దాదాపు ఒక కోటి 19 లక్షల వరకు వసూలు చేసిన ఇద్దరు ఘరానా మోసగాళ్లను ఉట్నూర్ పోలీసులు అరెస్ట్ చేయడం జరిగిందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వివరాలను వెల్లడించారు. వివరాలలో



ఉట్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అతీ.ఔనీ.35/2026 జ/బవఞ 316(2), 318(4) ఖీ/లి 3(5) ఃఔా కింద కేసు నమోదు చేసి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు, ఈ కేసు నందు ఇద్దరు నిందితులునిందితులు ఆన్లైన్ స్టాక్ మార్కెట్‌లో అధిక లాభాలు వస్తాయని నమ్మబలికి ఉట్నూర్ మరియు పరిసర గ్రామాల 25 మంది అమాయక ప్రజలను పెట్టుబడులు పెట్టేలా ప్రలోభపెట్టి, మొత్తం రూ.1,19,04,000/- వసూలు చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. అధిక లాభాలు వస్తాయంటూ అప్లికేషన్ ద్వారా లాభాలను చూపిస్తూ వారి వద్ద అధిక మొత్తంలో డబ్బులను వసూలు చేసి మోసం చేయడం జరిగిందని తెలిపారు. మోసం చేసి వసూలు చేసిన డబ్బులతో జల్సాలకు పాల్పడుతూ మరియు ఇల్లు, ఓపెన్ ప్లాట్స్ కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు.ఈ మేరకు ఆదివారం ఫిర్యాదుదారుడు ఆనంద్వార్ మనోజ్ కుమార్ (21), షాంపూర్ గ్రామానికి చెందిన విద్యార్థి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుల వద్ద నుంచి ఐఫోన్ 16 ప్రో, వివో ఎ29ఇ, ఎతిలనీ జ2 మొబైల్ ఫోన్లు, బ్యాంక్ పాస్‌బుక్లు, ఓపెన్ ప్లాట్ పత్రాలు మరియు ఇళ్లకు సంబంధించిన పత్రాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. సోమవారం ఇద్దరూ నిందితులను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.అధిక లాభాల పేరుతో మోసాలకు గురి కాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంకా ఎవరైనా బాధితులు ఉంటే నిర్భయంగా జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించవలసిన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎస్సై గుంపుల విజయ్, సిబ్బంది నరేష్, తానాజీ, బాబ్జి, ఉష సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈతకు వెళ్లి కుంటలో మునిగి విద్యార్థి మృతి



బెల్లంపల్లి: ఈతకు వెళ్లి కుంటలో మునిగి విద్యార్థి మృతిబెల్లంపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ బ్రాంచి ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న 15 ఏళ్ల కొల్లూరి రాజేష్, తాళ్లగురిజాల గ్రామ శివారులోని కుంటలో స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లి నీట మునిగి మృతి చెందాడు. ఈత రాకపోవడంతో అతను మునిగిపోయాడు. స్థానికులు గమనించి వెంటనే 108కు సమాచారం అందించగా, ఈఏంటి దుర్గం కిష్టయ్య, పైలెట్ ఒద్దిరాజేశంలు మృతదేహాన్ని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
## ఓ౨ం మేఘారెడ్డి.



వనపర్తి.. ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తోందని వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి పేర్కొన్నారు.ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు.కల్యాణ లక్ష్మి చెక్కులు.షాది ముబారక్ చెక్కులను ఎప్పటికప్పుడు అర్హులైన లబ్ధిదారులకు అందిస్తూ వారికి ఎంతో తోడ్పాటును అందిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.మంగళవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్, చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో నిరుపేదల అభ్యున్నతి కోసం ఎంతగానో పాటుపడుతుందన్నారు.ఒక్కో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారునికి 5 లక్షల రూపాయలు చెల్లించి వారి సొంతింటి కల నెరవేరుస్తుందని.దాంతో ఎన్నో ఏళ్లుగా సొంత ఇల్లు లేక నానా ఇబ్బందులు పడిన నిరుపేదలు నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సొంత గూడు ఏర్పాటు చేసుకున్నామని ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు.అలాగే రేషన్ కార్డు లేని ప్రతి నిరుపేదకు రేషన్ కార్డు ఇచ్చి వారికి సన్న బియ్యం పంపిణీ చేస్తూ నిరుపేదల ఆకలి తీరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని ఎమ్మెల్యే చెప్పారు.ఈ సందర్భంగా వనపర్తి నియోజకవర్గం పరిధిలోని 8 మండలాలు, రెండు మున్సిపాలిటీలకు సంబంధించి 178 మంది కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లబ్ధిదారులకు ఆయన ఒక లక్ష 16 రూపాయల విలువగల చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా చెక్కులు పొందిన లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, అధికారు లు ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు. వనపర్తి పట్టిన కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సమ్మేళన పోస్టర్ విడుదల

**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 7 ఏప్రియల్ 2026** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శత జయంతి ఉత్సవాల సందర్భముగా భారత దేశం మొత్తంగా హిందూ సమాజాన్ని ఏకం చేయడానికి, సనాతన ధర్మ పరిరక్షణకు, ఆధ్యాత్మిక విలువలను పెంపొందించడమే లక్ష్యంగా - భక్తి, సంస్కృతిక సామాజిక ఐక్యతపై చర్చలు, ఉపన్యాసాలు నిర్వహించడానికి గాను హిందూ సమ్మేళనంలు ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగముగా మణికొండ శ్రీరామ్ నగర్, సెక్రటేరియట్ కాలనీ, గోల్డెన్ టెంపుల్ వెనుక వైపు రోడ్డు నంబర్ 10 లో ఏప్రియల్ 19 ఆదివారం రోజున సాయంత్రం 5 గంటలకు తలపెట్టిన కార్యక్రమానికి కుల మతాలకు అతీతముగా హిందువులంతా బంధువులం అనే భావనతో ప్రతి హిందూవు ఇట్టి సమ్మేళన ఉత్సవాలలో భాగస్వాములు









కావాలనే సదుద్దేశముతో మంగళవారం రోజున ఉదయం అందుకు సంబంధించిన గోడ పత్రిక చిత్రపఠంను గోల్డెన్ టెంపుల్ లో పూజాదికాలు చేసి విడుదల చేయడం జరిగినది, ఇట్టి శుభకర కార్యక్రమములో శ్రీరామ్ నగర్ కాలనీ హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ఉపాధ్యక్షులు అందె లక్ష్మణ్ రావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఫణీంద్ర గొల్లపల్లి, సహ కార్యదర్శులు మెహర్ జ్యోతి, దిలిప్ కక్కడ్, సమితి సభ్యులు బాల భారతి, బండి శంకర్, జనార్దన్ రావు, రవీందర్, శ్రీకాంత్ తది తరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఎఫ్ ఎల్ ఎన్ శాంపుల్ సర్వే సర్టిఫికెట్ల అందజేత.



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 7** మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరు నాగారం నందు ఈరోజు కళాశాల ఎన్ఎస్-ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో “ ఎఫ్ ఎల్ ఎన్ షాంపిల్ సర్వే సర్టిఫికెట్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది

. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి రేణుక ప్రారంభించి మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ వారు ఈ సర్వేకు మా విద్యార్థులను ఎంచుకున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

గత ఫిబ్రవరి 25, 26, 27వ తేదీలలో 53 మంది డిగ్రీ కళాశాల విద్యార్థులు ములుగు జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ పాఠశాలలకు ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లుగా వెళ్లి ఎస్సీ ఈ ఆర్టీ మరియు జిల్లా విద్యాశాఖ వారు చేపట్టిన సర్వేను అనుసరించి ప్రాథమిక స్థాయిలోని విద్యార్థులలో ఆంగ్లభాష ఉచ్చారణ మరియు రాత నైపుణ్యాలను పరిశీలించి రిపోర్టు విద్యాశాఖ వారికి అందజేయడం జరిగింది.

దానికిగాను విద్యార్థులందరినీ ప్రశంసిస్తూ ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్ ( విద్యార్థులు )కు ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. సిద్ధార్థ రెడ్డి మరియు జిల్లా విద్యాశాఖ అకాడమిక్ క్వాలిటీ కోఆర్డినేటర్ శ్యామ్ సుందర్ రెడ్డి గారి చేతులమీదుగా ప్రశంస పత్రాలను ను అందజేసి ప్రశంసించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీఈఆర్టీ వారు చేపట్టిన ఈ సర్వేలో పాల్గొని ప్రాథమిక స్థాయిలోని విద్యార్థుల విద్యా వ్యవస్థ పురోభివృద్ధికి పాటుపడినందుకు విద్యార్థులందరినీ ప్రత్యేకంగా ప్రశంసించడం జరిగింది.

అలాగే సహకరించిన కళాశాల ప్రిన్సిపల్ మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ను అభినందించారు

ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సిహెచ్ వెంకటయ్య, అధ్యాపకులు నవీన్,జ్యోతి,ఫాతిమా, రమేష్, భాస్కర్, సంపత్,రాజశేఖర్, జీవవేణి,శ్రీధర్ తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వేసవి సెలవుల్లో విద్యార్థులు, పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా విజ్ఞప్తి.



అనకాపల్లి, ఏప్రిల్ 07: పరీక్షలు ముగిసి వేసవి సెలవులు ప్రారంభం కానున్న నేపథ్యంలో, విద్యార్థులు మరియు చిన్న పిల్లల భద్రతపై తల్లిదండ్రులు ప్రత్యేక నిఘా ఉంచాలని అనకాపల్లి జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపీఎస్ గారు కోరారు. సెలవుల్లో సరదా కోసం పిల్లలు ప్రమాదకరమైన జలాశయాల వద్దకు వెళ్లకుండా చూడటం అత్యంత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు పలు కీలక సూచనలు జారీ చేశారు పిల్లలు సరదాగా ఈత కొట్టడానికి లేదా స్నానాల కోసం సమీపంలోని చెరువులు, బావులు, కాలువలు, సముద్ర తీరం మరియు నీటి కుంటల వద్దకు వెళ్లే అవకాశం ఉంటుంది. నీటి లోతు తెలియక, ప్రవాహ వేగానికి లోనై ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయే ముప్పు ఉంది. కాబట్టి తల్లిదండ్రులు పిల్లలను ఒంటరిగా అటువైపు వెళ్లనివ్వకూడదు.పిల్లలు ఇంటి వద్ద ఉన్న సమయంలో వారు ఎక్కడికి వెళున్నారు, ఎవరితో ఉంటున్నారు అనే విషయాలను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి. ముఖ్యంగా మధ్యాహ్నం వేళల్లో పిల్లలు బయటకు వెళ్లకుండా ఇళ్లలోనే ఉండేలా జాగ్రత్త పడాలి.నీటి ప్రమాదాల వల్ల కలిగే నష్టాలను, గతంలో జరిగిన విషాద సంఘటనలను పిల్లలకు వివరించి వారిలో అవగాహన పెంపొందించాలి. సరదా ప్రాణాంతకం కాకూడదని వారికి తెలియజేయాలి.సెలవుల్లో పిల్లలను ఆటపాటలు, కథల పుస్తకాలు చదవడం లేదా వేసవి శిక్షణ శిబిరాల వైపు మళ్లించడం ద్వారా వారి సమయాన్ని సురక్షితంగా మరియు ఉపయోగకరంగా మార్చవచ్చు.జిల్లాలోని సముద్ర తీర ప్రాంతాలకు వెళ్లే పర్యాటకులు, స్థానికులు అలల ఉధృతిని గమనించాలి. హెచ్చరిక బోర్డులు ఉన్న చోట నీటిలోకి దిగడం ప్రాణాంతకమని గుర్తించాలి.”పిల్లల భవిష్యత్తు మరియు వారి భద్రత తల్లిదండ్రుల బాధ్యత. వేసవి సెలవుల్లో ఏ ఒక్క కుటుంబంలోనూ విషాదం చోటుచేసుకోకూడదన్నదే మా ఉద్దేశ్యం. జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉంటుంది, ప్రజలు కూడా సహకరించాలి” అని ఎస్పీ గారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# బిఆర్ఎస్ నాయకుల అబద్దాల ప్రచారాలు మానుకోండి

### మంత్రి సీతక్క గారిని విమర్శిస్తే మేడారం సమ్మక్క సారలమ్మ ఆ తల్లుల ఆగ్రహానికి గురిగాక తప్పదు... ఏటూరునాగారం కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు చిటమట రఘు.



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 7 మేడారం**ప్రజల సమస్యలను తీర్చే విధంగా,సమాజానికి ఉపయోగపడేలా విమర్శ ఉండాలని, వ్యక్తిగత ప్రయోజనాలు లేదా రాజకీయ స్వార్థాల కోసం కాకుండా ప్రజల మేలు కోసం ఉండాలని మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు.విమర్శ అనేది ప్రజలకు నిజాలను తెలియజేసే విధంగా ఉండాలని, అబద్ధాలను ప్రచారం చేసే సాధనంగా మారకూడదని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం BRS పార్టీ నాయకులు సోషల్ మీడియాను అబద్ధాల ప్రచారం కోసం ఉపయోగిస్తున్నారని, అది “తుపాకీ రాముడు” వేషం లాంటిదని తీవ్రంగా విమర్శించారు.ప్రజలు, వ్యాపారులు, మేధావులు, విద్యావంతులు ఈ ప్రచారాలను గమనిస్తున్నారని, చివరికి నిజం ఏదో ప్రజలు తెలుసుకుంటారని ఆయన పేర్కొన్నారు. విమర్శ అనేది వ్యక్తిలో మార్పు తీసుకురావాలని, చేసిన తప్పులను సరిదిద్దుకునేలా ఉండాలని అన్నారు.ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాల్సింది పోయి, కొంతమంది నాయకులు ప్రమాదాలు, మరణాలు, పండుగలు, ఆసుపత్రుల వద్ద కూడా రాజకీయాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు ప్రభుత్వం సుమారు 100 కోట్ల రూపాయలు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేపట్టిందని, అందులో 80% పనులు పూర్తయ్యాయని, మిగతా పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.ప్రతి వారం లక్షలాది భక్తులు వస్తుండగా, జాతర సమయంలో కోట్లాది మంది దర్శనం చేసుకున్నారని చెప్పారు.

ఇటీవల మేడారం పూజారి కుమారుడికి జరిగిన ప్రమాదంపై BRS నాయకులు రాజకీయాలు చేస్తున్నారని, కానీ ఘటన జరిగిన రోజు నుంచే మంత్రి సీతక్క మరియు వారి కుటుంబం బాధితులకు అండగా నిలిచిందని తెలిపారు. ఆమె కుమారుడు సూర్య, జిల్లా నాయకులు, ఇతర బాధ్యతలు నిర్వహిస్తున్నవారు కూడా ఆసుపత్రిలో సహాయం అందిస్తున్నారని వివరించారు.మాజీ రెడ్‌కో చైర్మన్ సతీష్ రెడ్డి చేసిన 250 కోట్ల అవినీతి ఆరోపణలు అసత్యమని, అవి వారి అజ్ఞానానికి నిదర్శనమని పేర్కొన్నారు. జాతర అభివృద్ధికి మంజూరైన నిధులతో సీసీ రోడ్లు, ఘాట్‌లు, గిరిజన సంస్కృతి ప్రతిబింబించే విధంగా అభివృద్ధి చేశామని చెప్పారు.

మంత్రి సీతక్క గారి కృషితో మేడారం జాతర అంతర్జాతీయ స్థాయికి చేరిందని, విదేశీ భక్తులు కూడా పాల్గొంటున్నారని తెలిపారు.బిఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో అబద్ధాలను ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రజలు నిజాన్ని గ్రహించి సరైన నిర్ణయం తీసుకుంటారని అన్నారు.మేడారం జాతరకు 100 కోట్ల రూపాయలు మంజూరు కాగా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని ఇప్పటికి 80% పనులు దేవాలయ ప్రాంగణంలో జరిగినాయని ఇంకా 20% పనులు మెల్లమెల్లగా నడుస్తున్నాయని, చేస్తున్నారని అన్నారు ప్రతి బుధవారం గురువారము ఆదివారము మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల దర్శనం కోసం 2 లక్షల మంది భక్తులు వస్తున్నారని అదే విధంగా మేడారం జాతర జరుగుతున్న సమయంలో 2 కోట్లకు పైగా భక్తులు దర్శనం చేసుకున్నారని మేడారంలో అప్పుడు జరగని ప్రమాదము ఇప్పుడు ఎందుకు జరిగిందని తెలుసుకోవాలని అన్నారు. మొన్న మేడారం పూజారి రానా రమేష్ కు కొడుకుకు ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు కాలుపై సిలబడి ప్రమాదం జరిగిన తీరుపై దీ=హా పార్టీ నాయకులు ఎంతో రాజకీయం చేశారని కానీ ప్రమాదం జరిగిన రోజు నుండే వారికి వారి కుటుంబానికి మంత్రి సీతక్క అండగా ఉన్నారని అదేవిధంగా సీతక్క గారి కుమారుడు సూర్య జిల్లా పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ అదేవిధంగా సీతక్క గారి ౹ా:హా లు, గ్రంథాలయ చైర్మన్, మార్కెట్ చైర్మన్, వారు అందరూ కూడా హాస్పటల్ దగ్గర ఉండి వారి కుటుంబానికి సపరియలు చేస్తున్నారని అన్నారు.దీ=హా నాయకులు చేసే తప్పుడు ప్రచారాన్ని ప్రజలు గ్రహిస్తున్నారని అన్నారు

మాజీ రెడ్ కో చైర్మన్ సతీష్ రెడ్డి మిడిమిడి జ్ఞానంతో 250 కోట్ల రూపాయలు మేడారం జాతర అభివృద్ధి పేరు చెప్పి తిన్నారని మంత్రులపై విమర్శలుచేయడం వారి అజ్ఞానానికి నిదర్శనమని అన్నారు జాతర పేరు మీద 100 కోట్ల రూపాయలు మంజూరు చేసినారని వాటితోనే దేవాలయ ప్రాంగణము సిసి రోడ్లు స్థాన ఘట్టాలు అదేవిధంగా గిరిజన సంస్కృతి సాంప్రదాయాన్ని తెలిపే విధంగా మేడారమును తీర్చిదిద్దారని అన్నారు.

మంత్రి సీతక్క ప్రపంచవ్యాప్తంగా మేడారం జాతర ఖ్యాతిని వ్యాపింపజేసిందని వివిధ దేశాల భక్తులు వచ్చి మేడారం జాతరలో న్యూజిలాండ్ దేశస్తులు నృత్యము చేశారనిఅన్నారు. BRS పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మీూా గా మంత్రి సీతక్క కొండాయి కొత్తూరు గుత్తికొయగూడెం వద్ద బోరువేయించారు స్థానిక ZPTC MPTC ఎలక్షన్లప్పుడు కుసుమ జగదీష్ అట్టి బోరుకు మోటార్ ఫీడ్ చేయించి 7 సంవత్సరాలవుతుందని,BRS జిల్లా అధ్యక్షులు నాయకులు లక్ష్మణ్ బాబు నూతనంగా బోరు మోటర్ బోరింగ్ వేయించినమని సోషల్ మీడియాలో 7 సంవత్సరాల తర్వాత పెట్టడం వాళ్ళ పనితనానికి నిదర్శమని అన్నారు.

# భూములు కోల్పోతున్న రైతులకు మద్దతు తెలిపిన బి.ఆర్.ఎస్



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 7 ఏప్రియల్ 2026**భూములు కోల్పోతున్న రైతులకు మద్దతుగా పరిగి ప్రాంతంనకు వెళ్లాలన్న సంకల్పంతో ఉన్న మాజీ మంత్రులు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డిలను పోలీసులు గృహ నిర్బంధం చేయడం జరిగినది. సదరు పరిణామాలు అన్ని తీవ్రంగా ఖండించ దగిన విషయాలు కాగా, ప్రస్తుత పరిణామాలను దృష్టిలో పెట్టుకొనీ మాజీ మంత్రులను స్వేచ్ఛగా వదులుగా వారు రైతుల బాగు కోసం, ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం కొనసాగిస్తున్న వారికి అండగా ఉండడానికి వెళుతున్న మాజీ మంత్రులను అప్పా జంక్షన్ దగ్గర అపి అరెస్ట్ చేయడం, రైతుల క్షేమ సమాచారాలు తెలుసు కోవడం కూడా నేరమని, వారు తలపెట్టిన కార్య క్రమాలకు మద్దతుగా వెళ్లే ప్రజా నాయకులను అడ్డుకోవడం, గృహ నిర్బంధాలు చేయడం ప్రజా స్వామ్యానికి గొడ్డలి పెట్టని, రైతుల బాధలను తెలుసు కోవడానికి వెళ్లడమే తప్పా ? ఇట్టి చర్యలను మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు సీతారాం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, ఉపెందర్నాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, రూప రెడ్డి, సుమనళిని, షేక్ ఆరిఫ్, రేఖ, వెంకట్, రవి సాగర్ లు ముక్త కంఠంతో తీవ్రముగా ఖండిస్తున్నారు.

## మ్యాట్రిజ్ సర్వే: తమిళనాడు, కేరళలో అధికారం మార్పు ఖాయం!

త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నాలుగు రాష్ట్రాల్లో రెండు చోట్ల ప్రభుత్వాలు మారే అవకాశం ఉందని మ్యాట్రిజ్ సర్వే సంస్థ అంచనా వేసింది. తమిళనాడు, కేరళలో అధికార మార్పిడి జరగవచ్చని, పశ్చిమ బెంగాల్‌లో హోరాహోరీ పోరు తప్పదని తన తాజా సర్వేలో వెల్లడించింది. అసోంలో మాత్రం బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని స్పష్టం చేసింది.సర్వే ప్రకారం తమిళనాడులో అధికార డీఎంకే కూటమికి గట్టి ఎదురుగాలి వీస్తోంది. విపక్ష అన్నాడీఎంకే సారథ్యంలోని ఎన్డీఏ కూటమి స్వల్ప ఆధిక్యంతో అధికారం దిశగా మొగ్గు చూపుతోంది. ఎన్డీఏకు 107-120, డీఎంకే కూటమికి 102-115 సీట్లు రావచ్చని అంచనా. నటుడు విజయ్ స్థాపించిన టీవీకే పార్టీ 16 శాతం ఓట్లతో ఫలితాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది. కేరళలో పదేళ్ల విరామం తర్వాత కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ అధికారంలోకి రానున్నట్లు సర్వే తెలిపింది. యూడీఎఫ్ కూటమికి 67-73 సీట్లు, అధికార ఎల్‌డీఎఫ్‌కు 62-68 సీట్లు దక్కవచ్చని పేర్కొంది.పశ్చిమ బెంగాల్‌లో సీఎం మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ, బీజేపీ మధ్య నువ్వా-నేనా అన్నట్లుగా పోరు సాగనుంది. టీఎంసీకి 140-160 సీట్లతో స్వల్ప ఆధిక్యం ఉన్నప్పటికీ, బీజేపీ 130-150 సీట్లతో గట్టిపోటీ ఇస్తోంది. రెండు పార్టీల మధ్య ఓట్ల తేడా కేవలం 2 శాతమే కావడంతో ఫలితం ఎలాగైనా ఉండొచ్చని సర్వే అభిప్రాయపడింది.

## ముఖ్యమంత్రి సహాయనిధి

## పివిఎఫ్ శస్త్ర చికిత్స కోసం చెక్ అందజేసిన మంత్రి సీతక్క



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 7** ములుగు జిల్లా, కన్నాయిగూడెం మండలం, బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన దుర్గం శివక్క ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న నేపథ్యంలో ఆమెకు అవసరమైన "రోబో వివియఫ్ రిపేర్" శస్త్రచికిత్స కోసం కావలసిన డబ్బుల కోసం ఎదురు చూస్తున్న తరుణంలో మంత్రి సీతక్క గారిని కలవగా

గౌరవ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్డబ్ల్యూఎస్ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా రూ. 1,40,000/- (రూపాయలు ఒక లక్ష నలభై వేల) చెక్కును మంజూరు చేసి శివక్క కు కావలసిన చికిత్సను హైదరాబాద్‌లోని నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎన్ ఐ ఎం ఎస్ ), పంజాగుట్టలో చికిత్స అందచేస్తున్నందుకు రాష్ట్ర గౌరవ పంచాయతీరాజ్ మినిస్టర్ గారికి వారి కుటుంబం నుంచి ధన్యవాదాలు తెలియ చేశారుకాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలపేదల ఆరోగ్య సంక్షేమం పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సీతక్క తెలిపారు.

# ప్రజల ఆరోగ్యమే ప్రథమ కర్తవ్యం.

### శాస్త్ర విజ్ఞానంతో మెరుగైన వైద్య సేవలు అందించాలి :: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 7** **ములుగు**ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే ప్రథమ కర్తవ్యం అని శాస్త్ర విజ్ఞానంతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.

మంగళవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆరోగ్య అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జెండా ఊపి ప్రారంభించారు.

ఈ ర్యాలీ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నుంచి డి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ వరకు ప్రజలకు







ఆరోగ్యంపై అవగాహన ఫ్లకార్డ్ నినాదాలతో కొనసాగింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2026 ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా "ఆరోగ్యం కోసం కలిసి, శాస్త్రానికి మద్దతుగా నిలబడండి అనే థీమ్ తో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు.

విజ్ఞాన శాస్త్రంతో కలిసి ఆరోగ్యం కోసం ఐక్యంగా ఉందాం అనే ఈ సంవత్సరం థీమ్ తో ఐక్యంగా అందరూ కలిసికట్టుగా పనిచేసే అందరిని ఆరోగ్యవంతులుగా తయారు చేయాలని తప్పనతో పని చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

ఆరోగ్యకరమైన జీవనశైలి, వ్యాయామం పోషకాహారము మానసిక ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని, చేతులు శుభ్రంగా ఉంచుకోవడం దురవాలాట్లకు దూరంగా ఉండడం మొదలగు ఆరోగ్య సూత్రాలను పాటించాలని ప్రజలను కోరారు.

అపోహలు, మూఢ నమ్మకాలకు దూరంగా ఉంటూ, శాస్త్రపరమైన అవగాహనతో ముందుకు సాగితేనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు.

ఆరోగ్య సిబ్బందితోపాటు ప్రజాప్రతినిధులు యువజన సంఘం నాయకులు మహిళా సంఘ ప్రతినిధులు వారి వారి బాధ్యతగా ప్రజలకు అవగాహన కల్పించి ఆరోగ్యం పట్ల ప్రజలు శ్రద్ధ వహించేటట్లు చూడాలని విజ్ఞాన శాస్త్రం రోజురోజుకి పెరిగిపోతుందని దానికనుగుణంగా ములుగు జిల్లాలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ మెడికల్ కాలేజ్ లాంటి సంస్థలలో ప్రావీణ్యులైన డాక్టర్లు పనిచేస్తున్నారని వారి సేవలను వారి సూచనలను ప్రజలు పాటించి ఆరోగ్యవంతులుగా తయారవుతారని విశ్వసించారు.

ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు ప్రతి గ్రామంలో ఆరోగ్యం గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సిబ్బందిని కోరారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ర్యాలీలో పోషకాహార ప్రాముఖ్యతను దురవాలవాట్ల కలిగే అనారోగ్యాన్ని ఆరోగ్య సూత్రాలు పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను ఆరోగ్య సిబ్బంది మెడికల్ కాలేజ్ విద్యార్థులు నర్సింగ్ కాలేజ్ విద్యార్థినీలు ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు నినాదాలతో గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ ములుగు నుండి డీ ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ ములుగు వరకు ర్యాలీని నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.


అటు తరువాత ములుగు జిల్లా సాంస్కృతిక కళాజాత బృందం ఆరోగ్య సూత్రాల మీద పాటలతో అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్ డాక్టర్ జగదీశ్వర్ ములుగు మెడికల్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ అసోసియేటెడ్ ప్రొఫెసర్స్ జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ నాగ అనేష్, మున్సిపాలిటీ కమిషనర్ రమేష్, మాస్ మీడియా అధికారి సంపత్ ప్రోగ్రాం మానిటరింగ్ సూపర్వైజర్స్ వెంకట్ రెడ్డి సురేష్ బాబు , ఫార్మసీ డిస్టిక్ స్టోర్ ఇన్చార్జ్ వినోదర్ హెచ్ ఇ తిరుపతయ్య , ప్రజా ప్రతినిధులు, మెడికల్ కాలేజ్ ట్యూటర్స్, టి. ఎస్.ఎస్. కళాకారుల బృందం, పోలీస్ అధికారులు ములుగు మెడికల్ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులు నర్సింగ్ కాలేజ్ విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 08,09 లలో జర్నలిస్టులకు ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహణ

### కడప జిల్లా పాత్రికేయులు సద్వినియోగం చేసుకోండి

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి




కడప వైఎస్ఆర్ కడప జిల్లా, ఏప్రిల్ 06: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో జిల్లాలోని పాత్రికేయులకు ఈ నెల 08,09 తేదీలలో కడప సర్వజన ఆసుపత్రి రిమ్స్ వారి సౌజన్యంతో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్ట్ ల ఆరోగ్య భద్రతకు పెద్ద పేట వేస్తున్నదని, ఇందులో భాగంగా సర్వజన ఆసుపత్రి ( రిమ్స్) నందు జర్నలిస్ట్ లు, తమ కుటుంబ సభ్యులకు మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మెడికల్ క్యాంప్ ఉ. 9.00 గం.లకు ప్రారంభం అవుతుందని, వైద్య పరీక్షలకు హాజరగు వారు వాట్స్ అప్ నందు షేర్ చేసిన రిజిస్ట్రేషన్ ఫారం లింక్ నందు పాత్రికేయులు తమ వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో అక్రెడిటేషన్ కలిగిన జర్నలిస్ట్ లు ఈ సౌకర్యంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రక్త పరీక్షలు, లిపిడ్ ప్రొఫైల్ పరీక్షల కోసం, ఖాళీ కడుపుతో రావాలని, అలాగే గతంలో చేయించుకున్న వైద్య పరీక్షల రిపోర్ట్ ఏవైనా ఉంటే వాటిని తీసుకురావాలని సూచించారు. తేదీలు: ఏప్రిల్ 08,09 (రెండు రోజులు)సమయం: ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2వరకువెన్యూ: కడప రిమ్స్,క్యాన్సర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్,న్యూక్లియర్ మెడిసిన్ విభాగం

# ఈ.వి.యం. గోదాం నెలవారి తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 7 ములుగు** మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎం గోదాము వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నెలవారి తనిఖీ నిర్వహించారు.

ఈ సందర్భంగా గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాం సీల్ ను తనిఖీ చేశారు. గోదాంలో అమర్చిన సీసీ కెమెరాల పనితీరును, అగ్నిప్రమాదాలు జరగకుండా ముందస్తుగా ఏర్పాటు చేసిన ఫైర్ ఎక్స్‌టింగిషర్ ను ఇతర అగ్నిమాపక పరికరాలను తనిఖీ చేశారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి తగిన సూచనలు జారీ చేశారు. గోదాం వద్ద ఉన్న పోలీస్ బందోబస్తును మరియు రిజిస్టర్లను కలెక్టర తనిఖీ చేశారు. భద్రత విషయంలో ఎటువంటి అలసత్వం వహించకూడదని సెక్యూరిటీ సిబ్బందికి సూచించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమైన ఈవీఎంల భద్రత విషయంలో అత్యంత పారదర్శకతను పాటిస్తున్నామని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోనే గోదాం తనిఖీ చేయడం జరిగిందని ఆయన వివరించారు.

ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సెల్ సూపరిండెంట్ ఎండి సలీం, డిప్యూటీ తాహసిల్దార్ నితీష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ మనోహర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆదేశాల మేరకు

**కూకట్పల్లి (ప్రజాబలం) ఏప్రిల్ 07** సూర్యాపేట జిల్లా, కోదాడ అనంతగిరి రోడ్డులో ఉన్న కిడ్స్ కాలేజ్‌ను ఎంఆర్‌పిఎస్ తెలంగాణ రాష్ట్ర నాయకులు సందర్శించి, అక్కడ జరిగిన ఘోర నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ నెల 3వ బీటెక్ విద్యార్థిని భవనం పై అంతస్తు నుంచి కిందపడిన ఘటన అత్యంత బాధాకరమైనదే కాకుండా,కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు.



ఘటనపై ప్రిన్సిపాల్‌ను నేరుగా నిలదీసి, పూర్తి వివరాలు కోరారు. అలాగే అక్కడ ఉన్న విద్యార్థులను ప్రశ్నించి వాస్తవ పరిస్థితులను బయటకు తీసుకొచ్చారు. ఈ ఘటనకు పూర్తి బాధ్యత కళాశాల యాజమాన్యమే వహించాల్సి ఉంటుందని ఎంఆర్‌పిఎస్ నాయకులు స్పష్టం చేశారు బాధిత కుటుంబానికి తక్షణమే రూ. 40 లక్షల ఆర్థిక సహాయం అందించకపోతే తీవ్ర స్థాయిలో ఆందోళనలు చేపడతామని గట్టి హెచ్చరిక జారీ చేశారు. కళాశాలలో ఆడ విద్యార్థుల భద్రత పూర్తిగా విఫలమైందని పేర్కొంటూ, వెంటనే కఠిన భద్రతా చర్యలు అమలు చేయాలని,గదుల వద్ద సేఫ్టీ గ్రిల్లులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బాధితురాలికి అత్యుత్తమ వైద్య చికిత్స అందించడానికి యాజమాన్యం పూర్తి బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఇప్పటికైనా యాజమాన్యం మేల్కొని తక్షణ చర్యలు తీసుకోకపోతే, రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలో ఉద్యమాలు, ఆందోళనలు, చేపట్టడం జరుగుతుంది ఎంఆర్‌పిఎస్ తీవ్రంగా హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్మిక శాఖ అధ్యక్షులు చింతాబాబు మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు రావూరి విజయభాస్కర్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి బాణాల అబ్రహం మాదిగ, రాష్ట్ర నాయకులు మేళ్లచెరువు కృష్ణ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి నాగేశ్వరరావు, ఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు పి. దమర్తి బాబురావు మాదిగ, టౌన్ అధ్యక్షులు ఏర్పుల చిన్ని మాదిగ, ఎలమర్తి బన్నీ, కందుల జగదీష్, బచ్చులకూరి విజయ్, జిల్లపల్లి త్రివేలు తదితర ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో డీజీపీ పర్యటన..



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 7** వెంకటాపురంపామునూరు అటవీ ప్రాంతంలో పోలీస్ ఔట్ పోస్ట్ ను శంకుస్థాపన చేసిన రాష్ట్ర డిజీపి శివధర్ రెడ్డి,అటవీ శాఖ పిసిసిఫ్ సువర్ణ...

ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని పామునూరు అటవీ ప్రాంతంలో తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి,అటవీశాఖ పిసిసిఫ్ సువర్ణ ప్రత్యేక హెలికాప్టర్ లో పామునూరు కు చేరుకున్నారు.పామునూరు అటవీ ప్రాంతంలో

పోలీస్ ఔట్ పోస్ట్ కు శంకుస్థాపన చేశారు.అనంతరం పామునూరు లో నివసిస్తున్న గుత్తి కోయ గిరిజనులకు నిత్య అవసర వస్తువుల తో పాటు వారి జీవన ఉపాధి కోసం ఆటో తో పాటు ద్విచక్ర వాహనాన్ని వారికి అందించారు.అనంతరం డిజిపి మాట్లాడుతూ ..నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయడం చాలా సంతోషం గా ఉందని,



ఈ ప్రాంత అభివృద్ధికి కేంద్ర ,తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుంది.రోడ్డు నిర్మాణాలు బాగుంటేనే అభివృద్ధి సాధ్యమౌతుంది.ప్రస్తుతం మట్టి రోడ్డు వేయడం జరిగిందని రానున్న రోజుల్లో బీటీ రోడ్డు నిర్మాణం కూడా చేస్తామని ఈ ప్రాంతం తీవ్రవాద ప్రాంతం కాబట్టి ఇక్కడ రోడ్డు వేయడ మనేది చాలా సంతోషకరమైన విషయమని డీజీపీ శశిధర్ రెడ్డి అన్నారు.రానున్న రోజుల్లో ములుగు జిల్లాలోని ఏజెన్సీ అటవీ ప్రాంతాలను మరింత అభివృద్ధి దిశగా చేస్తామని డీజీపీ అన్నారు.

## టేక్మాల్ మండలంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 07 (ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా :అందోల్ నియోజకవర్గం టేక్మాల్, మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ, ఆదేశాల మేరకు, మండలానికి చెందిన పలు గ్రామాల 42, మంది లబ్ధిదారులకు రూ, 1,687,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేయడం జరిగింది, అధ్యక్షత వహిస్తున్న టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,నిమ్మ రమేష్ టేక్మాల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ తిమ్మి గారి సుధాకర్, తాసిల్దార్ తులసీరామ్, ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు, జోగిపేట్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ , టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు సుబేదార్ మాన్ కిషన్,మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షుడు షేక్ మజహర్, మెదక్ జిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శి ఆశల సాగర్ ,జోగిపేట్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేష్ గౌడ్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్, సంగమేశ్వర్ , మాజీ వైస్ ఎంపీపీ విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆకులపల్లి పాపయ్య ,ఎన్ఎస్ఐ రాష్ట్ర కార్యదర్శి మహేష్ రెడ్డి, మాజీ డైరెక్టర్ పులి సత్యం వివిధ గ్రామాల నుంచి వచ్చిన సర్పంచ్లు , మరియు ,విట్టల్ గౌడ్ , మోహన్ సార్ తదితరులు పాల్గొన్నారు.....



## టేక్మాల్ మండల కేంద్రంలో ఘనంగా మహనీయుల పోస్టర్ ఆవిష్కరణ



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 07 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** టేక్మాల్ మండల కేంద్రంలో, మండల పరిషత్ లోని మహనీయుల ఆవరణలో, 13 నాడు జోగిపేట,పట్టణ కేంద్రంలో శ్రీరామ ఫంక్షన్ హాల్ లో జరిగే, మహనీయుల జయంతోత్సవాల సభకు, టేక్మాల్ మండలం నుండి, అధిక సంఖ్యలో బహుజనులు, దళిత సంఘాల నాయకులు, మరియు నూతన ఎస్సీ ఎస్టీ సర్పంచులు, ఉప సర్పంచులు, అధిక సంఖ్యలో పాల్గొని, ఈ సభను విజయవంతం చేయగలరని కోరుతూ, నేడు మంగళవారం ఈ పోస్టర్ ను ఆవిష్కరణ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో దళిత నాయకులు డాక్టర్ సాయి, కంది బాలయ్య, వీరి ఆధ్వర్యంలో మరియు నియోజకవర్గస్థాయి నాయకులు, మాజీ సర్పంచ్ శంకరయ్య మరియు నాయకులు ఇమ్మయ్య, మోహన్, మొగులయ్య, మండల నాయకులు, మాజీ సర్పంచి యాదయ్య, నాగరాజు,శివ, అనిల్ కుమార్, కంది బాగయ్య,, నాయకుడి శామయ్య, సంగమేష, తదితరులు పాల్గొన్నారు

## మర్పల్లి గ్రామ సర్పంచ్ మదుగు రామేశ్వర్ ఆధ్వర్యంలో సోషల్ ఆడిట్,



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 7(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:**మర్పల్లి గ్రామ స్నేహ సంఘం2 లో గత మూడు రోజులుగా శ్రీనిధి అప్పులపై సోషల్ ఆడిట్ నిర్వహించడం జరిగింది అందుకుగాను గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణములో సోషల్ ఆడిట్ గ్రామ సర్పంచ్ మధుగురామేశ్వర్ , గ్రామ సంఘం లీడర్స్, ఏ పి ఎం బి సమ్మయ్య , చిన్న సంఘాల లీడర్స్ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది సమావేశంలో ఎజెండాలని చర్చించి గ్రామ సంఘాలు జీవనోపాధికి ఆదర్శంగా ఉండాలని జీవితాన వెలుగు ఉందని పట్టుదల కలిగి చిన్న సంఘాల మమేకమై ఆదర్శ గ్రామ సంఘాలుగా ఉండాలని మర్పల్లి సర్పంచ్ మధు గు రామేశ్వర్ తెలిపారు

## కోట మర్పల్లి జిపి నర్సరీని సందర్శించిన ఏపీవో అంజిరెడ్డి



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 7 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం కోట మర్పల్లి జిపి నర్సరీని సందర్శించడం జరిగింది నర్సరీలో చక్కగా పెరిగిన మొక్కలు చూస్తుంటే ఎంతో అపురూపంగా కనిపిస్తున్నాయి ఇలాగే నాణ్యమైన మొక్కలు పెంచి తొలకరి వర్షాలు రాగానే మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని నాటిన ప్రతి మొక్కను బ్రతికించేందుకు అందరూ సహకరించాలని మర్పల్లి మండల ఏపీవో అంజిరెడ్డి తెలిపారు

## జవహర్ నగర్ పిల్లల భవిష్యత్తుకు సమగ్ర కార్యాచరణకు శ్రీకారం

### బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ చైర్మన్ సీత దయాకర్

**మేడ్చల్ -- మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం ఏప్రిల్ 07:**జవహర్ నగర్ లోని 0-18 వయస్సు గల పిల్లలకు మెరుగైన భవిష్యత్తు అందించేందుకు సంబంధిత శాఖల అధికారులు సామాజిక బాధ్యతగా గుర్తెరిగి సమన్వయంతో పటిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ చైర్మన్ సీత దయాకర్ అన్నారు.

మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా కలెక్టర్ మను చౌదరితో కలిసి చైర్మన్ సీత దయాకర్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యులు చందన, సరిత హాజరైనారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడతూ జవహర్ నగర్ లోని పిల్లలను కాపాడడమే కాకుండా వారికి అవసరమైన మౌళిక సదుపాయాలైన విద్యా వైద్యం అందించడమే కాకుండా వారి బంగారు భవిష్యత్తుకు ఇప్పుడు మనం అందించే తోడ్పాటు రేపటి పునాది కావాలన్నారు. దీని కోసం జిల్లాయంత్రాంగం మొత్తం కలిసి కట్టుగా పని చేయాలని అన్నారు. అక్కడ ఉన్న సమస్యలను ప్రాధాన్యతగా తీసుకోని ఒక ప్రణాళిక ప్రకారం ఒక్కొక్కటిగా చేసుకుంటూ ముందుకు వెళ్దామన్నారు. బాలల హక్కులరక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు వెళితే ఆ పిల్లలకు మంచి భవిష్యత్తును అందించగలుగుతామన్నరు. ఈ స్పెషల్ డ్రైవ్ అన్ని శాఖలు తమ తమ విధులను అంకితభావంతో పని చేయడమే కాకుండా, ఆ పిల్లలు మన పిల్లలే అనే ఆలోచనతో చేస్తే తప్పకుండా ఈ సమస్యను పరిష్కరించగలమన్నారు. అక్కడ ఉంటున్న పిల్లల వివరాలను సేకరించి అందులో స్కూలుకు వెళ్లని పిల్లల వివరాలను స్కూలు మానేసిన పిల్లల వివరాలను తనకు అందించాలని సూచించారు.




అదేవిధంగా అక్కడ హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆరోగ్యం పట్ల వారికి అవగాహన కల్పించాలన్నారు. అక్కడి పిల్లలకు కనీసం ఆధార్, బర్త్, కాస్ట్ సర్టిఫికేట్ లు లేని వారు చాలా మంది ఉన్నారని, వారికోసం అక్కడే ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేసి అందించాలని కీసర ఆర్డీఓను కోరారు. బాల కార్మికులు, బాల్య వివాహాలు, చైల్డ్ సెక్సువల్ అబ్యూస్, డ్రాపౌట్ వంటి అనేక సమస్యలు అక్కడ ఉన్నాయని జిల్లాయంత్రాంగం సంబంధిత శాఖలు ప్రత్యేక శ్రద్ధతో ఈ సమస్యలను పరిష్కరించాలన్నారు. అందుకుగాను ఏ విధంగా ముందుకువెళితే సమస్యలను పరిష్కరించగలమో అధికారులు వారి వారి అభిప్రాయాలను సలహాలను తెలియజేయాలన్నారు. చైల్డ్ లేబర్ చాలా మంది ఉన్నారని లేబర్ డిపార్ట్ మెంట్ వారిని గుర్తించి వివరాలు అందించాలని ఆదేశించారు. ఆపరేషన్ ముస్కాన్ తరహాలో ఇప్పుడు కూడా ఒక స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి చైల్డ్ లేబర్ ను గుర్తించాలన్నారు. అవసరమైతే సంబంధిత అధికారులకు, ఉన్నతాధికారుల దృష్టికి ఈసమస్యలను తీసుకువెళ్లి వారి సహాయ సహాకారాన్ని తీసుకొని సమస్యను పరిష్కరిద్దామన్నారు.

జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని ప్రణాళికబద్ధంగా ప్రాధాన్యతను బట్టి ఆయా ప్రాంతాలలోని పిల్లలకు కావలసిన సదుపాయాలను అందిస్తూ ఆ వాతావరణం నుండి బయటకు తీసుకురావడానికి కావలసిన చర్యలను అన్ని శాఖలు, ఎన్జీఓల సమన్వయ సహాకారంతో నిర్దిష్ట ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. ప్రతి సమస్యకు వేర్వేరు కారణాలు ఉంటాయి, కాబట్టి వాటి పరిష్కారాలు కూడా వేర్వేరుగా ఉంటాయి. ఈ ఏప్రిల్ నెలలో అంగన్వాడీల ద్వారా ఫ్యామిలీ సర్వే జరుగుతుంది కాబట్టి, ఆ డేటాను కూడా మనం క్రాస్ వెరిఫై చేసుకోవడానికి ఉపయోగపడడమే కాకుండా వారి సామాజిక-ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడానికి దోహదపడుతుందన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహణలో భాగంగా విద్యా, వైద్య, లేబర్, మహిళ శిశు సంక్షేమ, బిసి, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖలు, పోలీసు, ఎక్సైజ్, పరిశ్రమలు,రెవెన్యూ, డిఆర్డిఓ, డ్రగ్ కంట్రోల్ తదితర శాఖల కార్యాచరణ ప్రణాళికలను అడిగి తెలుసుకొని, కావలసిన సలహాలను సూచనలను అందించారు.

ఈ కార్య్రక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ఎన్జీఓలు తదితరులు పాల్గొన్నారు.

## బల్కంపేట్ అమీర్పేట్ లో త్రాగు నీరు కష్టాలు



**అమీర్పేట్ (ప్రజాబలం ప్రతినిధి ) ఏప్రిల్ 7** ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం మరిచిపోయిందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మండిపడ్డారు. అమీర్ పేట డివిజన్ లోని బిజేఆర్ నగర్, బి జె జె ఆర్ నగర్, బల్కంపేట, ఎస్సార్ నగర్ లలో నీటి సమస్య తో ఇబ్బంది పడుతున్నామని ఆయా ప్రాంతాల ప్రజలు ఇటీవల ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను కలిసి విన్నవించారు. దీంతో మంగళవారం ఆయన అధికారులతో కలిసి ఆయా ప్రాంతాలలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 10 సంవత్సరాల కేసీఆర్ ప్రభుత్వం లో ఏ ఒక్క రోజు ఎలాంటి ఇబ్బందులు రాలేదని చెప్పారు. కానీ గత 10 రోజుల నుండి త్రాగునీరు సరఫరా కావడం లేదని, నీటికోసం అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన ను వ్యక్తం చేశారు. కొన్ని ప్రాంతాలలో ఒక వేళ నీటి సరఫరా చేసినా నల్లాలు లో ప్రెషర్ తో వస్తున్నాయని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే తనతో ఉన్న వాటర్ వర్క్స్ జ+వీ ప్రభు ను సమస్య గురించి ప్రశ్నించగా, బుధవారం నుండి సక్రమంగా నీటి సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటామని బదులిచ్చారు. సమస్య పరిష్కారం కాకపోతే ప్రజలతో కలిసి తానే ప్రత్యక్ష ఆందోళన చేపడతానని హెచ్చరించారు. అదేవిధంగా బోర్ వెల్స్ పని చేయడం లేదని, స్పెషల్ డ్రైవ్ చేపట్టి అవసరమైన మరమ్మతులు చేసి వాటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. బల్కంపేట లో పర్యటించిన సమయంలో స్థానిక కమిటీ హాల్ కు విద్యుత్ సరఫరా లేదని, రోడ్డు నిర్మాణం చేపట్టాలని స్థానికులు ఎమ్మెల్యే ను కోరారు. వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజా సమస్యలను పట్టించుకునేవారు లేకుండాపోయారని, దీంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. మున్సిపల్ శాఖ ముఖ్యమంత్రి వద్దనే ఉన్నదని, ప్రత్యేకంగా మున్సిపల్ శాఖకు మంత్రి ఉంటే సమస్యలపై సమీక్షలు చేసేవారని పేర్కొన్నారు. సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలో త్రాగునీటి సమస్య ఏర్పడవద్దనే ముందు ఆలోచనతోనే రిజర్వాయర్ ను నిర్మించినట్లు వివరించారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తన బాధ్యతలను మరిచి ప్రజా సమస్యలను గాలికొదిలిందని విమర్శించారు. సరైన కార్యాచరణ లేకుండా +ఎవీజ ని మూడు కార్పొరేషన్ లుగా విభజించడంతో అధికారులు సైతం అయోమయానికి గురవుతున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, అమీర్ పేట సర్కిల్ ఱజ సుజాత, ఱజు మహేష్, వాటర్ వర్క్స్ +వీ సతీష్, శానిటేషన్ ఱజు వెంకటేష్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు హన్మంతరావు, ప్రవీణ్ రెడ్డి, కూతురు నర్సింహ, కట్టా బలరాం, కరుణాకర్ రెడ్డి, గుడిగే శ్రీనివాస్ యాదవ్, రాజేష్ ముదిరాజ్, వనం శ్రీనివాస్, నాయకులు పీయూష్ గుప్తా, గౌతమ్, లలితా చౌహన్, గోపీలాల్ చౌహన్, వినోద్, హరిసింగ్ తదితరులు ఉన్నారు.



Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com